# నినాదం

నిఖార్సైన జర్నలిజం

గురువారం 4 డిసెంబర్ 2025 | సంపుటి: 22 | సంచిక: 72 | వెల: రూ.7 | పేజీలు: 12+12

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam


## లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా
# ఎంపిల ఆందోళన

మోడీ ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా బుధవారం ప్రతిపక్ష ఎంపీలు పార్లమెంటు ఆవరణలో నిరసన చేపట్టారు. ఈ నిరసనలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీ, ఇండియా బ్లాక్ ఎంపీలు పాల్గొన్నారు.

**- న్యూఢిల్లీ, డిసెంబర్ 3 (నినాదం)**



2



## ఆర్టీసీలో దివ్యాంగులకు
# ఉచిత ప్రయాణం

**అన్ని కమిటీల్లో దివ్యాంగులకు ఒకరికి అవకాశం**

- దివ్యాంగుల పెన్షన్ 6వేలకు పెంచిన ఘనత మాదే
- రాష్ట్ర స్థాయిలో అమరావతిలో 'దివ్యాంగ్ భవన్' ఏర్పాటు
- ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడి

**విజయవాడ, డిసెంబర్ 3 (నినాదం):** ఏపీఎస్ ఆర్టీసీ బస్సుల్లో ఇకపై దివ్యాంగులకు ఉచిత ప్రయాణ సదుపాయం కల్పిస్తున్నట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడిరచారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా కూటమి ప్రభుత్వం తరపున సీఎం.. 7 వరాలు ప్రకటించారు. స్థానిక సంస్థలు, కార్పొరేషన్లు, పబ్లిక్ సెక్టార్ ఎంటర్ ప్రైజెస్‌లో కనీసం ఒక దివ్యాంగ ప్రతినిధిని నామినేట్ చేస్తామని తెలిపారు. ఆర్థిక సబ్సిడీ పథకాన్ని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు అందించినట్టుగానే దివ్యాంగులకు మళ్లీ ప్రారంభిస్తామని అన్నారు. శాప్ ద్వారా అన్ని క్రీడా కార్యక్రమాలు, టాలెంట్ డెవలప్‌మెంట్ స్కీములు దివ్యాంగులకు అందుబాటులో ఉండేలా చర్యలు చేపడతామన్నారు. దేశంలో ఎక్కడా కూడా ...మిగతా 2లో

## రైతు సమస్యలపైనే
# ప్రధాన దృష్టి

**రైతన్నకు అండగా ఉండడమే మా విధానం**

- నీటి వనరులు పెంచేందుకు అనేక ప్రయత్నాలు
- గోదావరి జలాలను కృష్ణా నదికి కలిపి చూపాం
- విద్యుత్ ఛార్జీలు పెంచే ఆలోచన లేదు
- వైసిపి హయాంలో వ్యవసాయ రంగాన్ని భ్రష్టు పట్టించారు
- నల్లజర్లలో రైతన్నా మీకోసంలో సీఎం చంద్రబాబు

**కాకినాడ, డిసెంబర్ 3 (నినాదం):** ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ ఆధారిత రాష్ట్రం కనుక రైతుల సమస్యలపై ప్రధానంగా దృష్టి సారిస్తున్నాం అని సిఎం చంద్రబాబు అన్నారు. రైతన్నకు అండగా ఉంటామనేది మా మొదటి నినాదం అన్నారు.. నీటి వనరులు పెంచేందుకు అనేక ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. తూర్పు గోదావరి జిల్లా నల్లజర్లలో సీఎం చంద్రబాబు బుధరం పర్యటించారు. 'రైతన్నా మీకోసం' కార్యక్రమంలో భాగంగా రైతులు, రైతు కుటుంబాలతో ఆయన ముఖాముఖి నిర్వహించారు. ప్రభుత్వ పంచ సూత్రాలపై అవగాహన కల్పించారు. వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలించి.. అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన స్టాళ్లను సీఎం పరిశీలించారు. అనంతరం చంద్రబాబు మాట్లాడారు. అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చాం.. అమలు చేస్తున్నాం. ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నాం. సూపర్ సిక్స్.. సూపర్ హిట్ అయ్యింది. గోదావరి జలాలను కృష్ణా నదికి కలిపాం. రాబోయే రోజుల్లో గోదావరిని వంశధారకు కలుపుతాం. పెన్నా వరకూ తీసుకెళ్తాం. విద్యుత్ ఛార్జీలను పెంచేది లేదని మరోసారి స్పష్టం చేస్తున్నా. ఛార్జీలను పెంచకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తాం అని అన్నారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఈ సదర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ హయాంలో వ్యవసాయం అస్తవ్యస్తం అయ్యిందని విమర్శలు చేశారు. వైసీపీ హయాంలో భూ రికార్డులు తారుమారు చేశారని ఆరోపించారు. ఇష్టం ఉంటే భూరికార్డులు అలాగే ఉంచారని.. భూములు కబ్జా చేయాలనుకుంటే 22ఏ విధానం అనుసరించారని ఆరోపించారు. వైసీపీ నేతలు ప్రభుత్వ భూములను ఆక్రమించారని విమర్శించారు. గత జగన్ ప్రభుత్వం పశువులకు దాణా కూడా ఇవ్వలేదు. వైసీపీ అక్రమాలను అరికట్టేందుకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ, పవన్ కల్యాణ్‌లతో కూటమి కట్టి ఎన్నికలకు వెళ్లామని గుర్తుచేశారు. చరిత్రలో ఎప్పుడు ...మిగతా 2లో



## అభివృద్ధిలో అందరూ
# భాగస్వాములు కావాలి

**మౌలిక సదుపాయాల కల్పనలో క్రియాశీలకంగా ఉండాలి**

- గ్రామస్థాయి నుంచి అభివృద్ధి కమిటీల ఏర్పాటు
- జనసేన ముఖ్యనేతల సమావేశంలో పవన్ దిశానిర్దేశం



**జనసేన పార్టీ నాయకులు, శ్రేణులు తమ పంచాయతీల నుంచి పార్లమెంట్ నియోజకవర్గం వరకు అభివృద్ధిలో భాగం కావాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దిశా నిర్దేశం చేశారు. మంగళగిరిలోని జనసేన కేంద్ర కార్యాలయంలో పార్టీ ముఖ్యనేతలతో పవన్ సమావేశం నిర్వహించారు. అనంతరం సమావేశంలో ఆయన మాట్లాడారు.**

**- మంగళగిరి, డిసెంబర్ 3 (నినాదం)**

తమ ప్రాంత అభివృద్ధిలో అక్కడ అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో క్రియాశీలకంగా వ్యవహరించేలా పార్టీ శ్రేణులను ముందుకు తీసుకువెళ్దామన్నారు. జనసేన పార్టీ కమిటీల నిర్మాణంలో భాగంగామన్నారు. గ్రామ స్థాయిలో అయిదుగురు సభ్యులతో కమిటీని నియమించాలని, వారు గ్రామాభివృద్ధిలో భాగమయ్యేలా చేద్దామని తెలిపారు. అదే విధంగా మండల, అసెంబ్లీ, లోక్ సభ నియోజకవర్గాల అభివృద్ధిపై ఆయా కమిటీలు దృష్టి కేంద్రీకరించేలా ముందుకు తీసుకువెళ్లాలని సూచించారు. రాష్ట్ర స్థాయి నుంచి క్షేత్ర స్థాయి వరకూ జనసేన పొందిన నామినేటెడ్ పదవుల వివరాలను పరిశీలించారు పవన్ కల్యాణ్. మిగిలిన పదవుల భర్తీపై పలు సూచనలు చేశారు. కూటమి ధర్మాన్ని అనుసరించి ముందుకు వెళ్లడంతోపాటు, పార్టీ కోసం ...మిగతా 2లో



## అమరావతిలో పచ్చదానికి పెద్దపీట

**మీడియా సమావేశంలో మంత్రి నారాయణ**

**అమరావతి, డిసెంబర్ 3 (నినాదం):** రాజధాని అమరావతిలో 30 శాతం గ్రీనరీకి అధిక ప్రాధాన్యమిస్తున్నామని ఏపీ మంత్రి నారాయణ తెలిపారు. పచ్చదనంతో కూడిన ...మిగతా 2లో

## ఢిల్లీ మున్సిపల్
# ఉప ఎన్నికల్లో బిజెపి సత్తా

**12 స్థానాల్లో 7 గెలుపు.. ఆప్‌కు 3 సీట్లు**

**కాంగ్రెస్, ఫార్వర్డ్ బ్లాక్‌కు చెరో సీటు**

ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ ఉప ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ పైచేయి సాధించింది. 12 స్థానాల్లో 7 స్థానాలు గెలుచుకుంది. ఫిబ్రవరి అసెంబ్లీ ఎన్నికల్లో సాధించిన గెలుపును పదిలం చేసుకుంది. దశాబ్దానికి పైగా అధికారంలో కొనసాగి పది నెలల క్రితం అధికారాన్ని కోల్పోయిన ఆమ్ ఆద్మీ పార్టీ 3 సీట్లు గెలుచుకుని రెండో స్థానానికి పరిమితమైంది.

**- న్యూఢిల్లీ, డిసెంబర్ 3 (నినాదం)**


2



## అమరావతి పేరుతో
# రియల్ వ్యాపారం

- తొలివిడత భూములతో రాజధాని ఎక్కడ
- అప్పుడే రెండో విడతలో భూసేకరణ ఎవరి కోసం
- చంద్రబాబు తీరుపై మండిపడ్డ పిసిసి చీఫ్ షర్మిల

**విజయవాడ, డిసెంబర్ 3 (నినాదం):** మింగ మెతుకు లేదు..మీసాలకు సంపెంగ నూనెలా ఉంది ముఖ్యమంత్రి చంద్రబాబు గారి తీరు అని పిసిసి చీఫ్ వైఎస్ షర్మిల విమర్శలు గుప్పించారు. తొలి విడత సేకరించిన 54 వేల ఎకరాల్లో ...మిగతా 2లో

## తెలంగాణ రైజింగ్‌కు
# ప్రధాని మోడీకి ఆహ్వానం

- రాజ్‌నాథ్ సహా పలువురు కేంద్రమంత్రులకు ఇన్విటేషన్
- భట్టితో కలసి ఆహ్వానించిన సిఎం రేవంత్


2

దేశ రాజధాని దిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో కలసి ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ అయ్యారు. భారత్ ఫ్యూచర్ సిటీలో ఈ నెల 8, 9 తేదీల్లో నిర్వహించే 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్'కు ప్రధాని మోదీని ఆహ్వానించారు.

**- న్యూఢిల్లీ, డిసెంబర్ 3 (నినాదం)**

## టెట్ హాల్ టిక్కెట్లు విడుదల

**ఏపీలో ఉపాధ్యాయ అర్హత పరీక్షలకు హాల్‌టికెట్లు విడుదలయ్యాయి. డిసెంబర్ 10 నుంచి జరగనున్న ఈ పరీక్షల హాల్ టికెట్లను అధికారులు వెబ్‌సైట్‌లో డౌన్‌లోడ్ కోసం అందుబాటులోకి తీసుకొచ్చారు.**

**- అమరావతి, డిసెంబర్ 3 (నినాదం)**


2

## ఛత్తీస్‌గడ్‌లో మరో ఎన్‌కౌంటర్

**ఐదుగురు మావోలు.. ఒక పోలీస్ మృతి**

అడవుల్లో రక్తపుటేరులు పారుతున్నాయి. కేంద్రహోంశాఖ విధించిన గడువు సమీపిస్తున్న కొద్దీ అరణ్యాలు కాల్పుల మోతతో దద్దరిల్లుతున్నాయి. బుధవారం ఉదయం ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్‌లో ఎన్‌కౌంటర్ జరిగినట్లు పోలీసులు తెలిపారు.

**-బీజాపూర్, డిసెంబర్ 3 (నినాదం)**


2

## ఢిల్లీ వెళ్లిన డిప్యూటీ సీఎం డీకే

**నాయకత్వ మార్పుపై మళ్లీ ఊహాగానాలు**

కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ బుధవారంనాడు ఢిల్లీ బయలుదేరి వెళ్లారు. రాష్ట్రంలో నాయకత్వ మార్పు వ్యవహారంపై ముందుగా కలిసి చర్చించుకోండంటూ కాంగ్రెస్ అధిష్ఠానం సూచించడంతో ముఖ్యమంత్రి సిద్దరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఇటీవల పరస్పరం బ్రేక్‌ఫాస్ట్ ఆతిథ్యం ఇచ్చిపుచ్చుకోవడం జరిగాయి.

**- బెంగులూరు, డిసెంబర్ 3 (నినాదం)**


2




## లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా ఎంపిల ఆందోళన

మొదటి పేజీ తరువాయి

'కార్పొరేట్ జంగిల్ రాజ్‌కి నో ? కార్మిక న్యాయానికి ఎస్' అని రాసిన బ్యానర్లు పట్టుకుని ప్రతిపక్ష ఎంపీలు నిరసన తెలిపారు. కాగా, పార్లమెంటు సమావేశాల రెండో రోజు కూడా ఎస్‌ఐఆర్‌పై చర్చించాలని ప్రతిపక్షాలు పట్టుబట్టడంతో.. కేంద్ర ప్రభుత్వం దీనిపై డిసెంబర్ 9న చర్చించేందుకు ఆమోదించింది. డిసెంబర్ 1 నుంచి 19 వరకు పార్లమెంటు శీతాకాల సమావేశాలు జరగనున్నాయి.

## అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలి

మొదటి పేజీ తరువాయి

చిత్తశుద్ధితో పని చేసినవారికి వివిధ దశల్లో గుర్తింపు, బాధ్యతలను అందించే దిశగా కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. పార్టీ కమిటీల నియామకంపై పవన్ పలు సూచనలు ఇచ్చారు. పవన్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామ స్థాయి నుంచి నియోజక వర్గ స్థాయి వరకూ పార్టీ కార్యక్రమాల నిర్వహణ బాధ్యతలకు అయిదుగురు చొప్పున సభ్యులతో కమిటీలు ఏర్పాటు చేయాలి. ఆ సభ్యులు స్థానికంగా అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించాలి. ఇప్పటికే పైలెట్ ప్రాజెక్ట్ గా పిఠాపురంలో నియోజకవర్గ స్థాయిలో అయిదుగురు సభ్యులతో కమిటీ ఏర్పాటైంది.. ఆ కమిటీ పని తీరును మదింపు చేసి రాష్ట్రవ్యాప్తంగా గ్రామ, మండల, నియోజకవర్గ కమిటీలు రూపకల్పన చేయాలి. పార్టీ అంతర్గత వ్యవహారాలకు సంబంధించి నెలకొనే అంశాలను పరిష్కరించేందుకు ఉద్దేశించిన కాన్ఫ్లిక్ట్ మేనేజ్మెంట్ విభాగాన్ని కేంద్ర కార్యాలయం నుంచే పర్యవేక్షించాలి. ఈ విభాగంలో 11 మంది వరకు సభ్యులను నియమించాలి. ఈ విభాగం ముందుకు వచ్చే అంశం ప్రాధాన్యం, తీవ్రతను బట్టి ముగ్గురు లేదా మొత్తం విభాగంలోని సభ్యులు చర్చించి పరిష్కరించాలని పార్టీ అధినేత పవన్ దిశానిర్దేశర చేశారు. ఇకపై ప్రతి కమిటీలో మహిళలకు స్థానం కల్పించాలని స్పష్టం చేశారు. అయిదుగురు సభ్యులు ఉండే కమిటీలో తప్పనిసరిగా ఒకరు, గరిష్టంగా ఇద్దరు వీర మహిళలు సభ్యులుగా ఉండాలి.. 11మంది సభ్యులు ఉండే కమిటీ ముగ్గురు వీర మహిళలకు స్థానం ఇస్తూ కమిటీలు ఉండాలని నిర్ణయించారు.

## అమరావతి పేరుతో రియల్ వ్యాపారం

మొదటి పేజీ తరువాయి

వరల్డ్ క్లాస్ నగరం అమరావతి ఎక్కడ అన్నారు. ఐకానిక్ సముదాయాల నిర్మాణాలేవి? రైతుల నుంచి తీసుకున్న 34 వేల ఎకరాల్లో 29 వేల మంది రైతులకు ఇచ్చిన హామీల సంగతేంటని ప్రశ్నించారు. 217 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఒక్క కిలోమీటర్ అయినా నిర్మాణం జరిగిందా అన్నారు. కళ్ళముందు సింగపూర్, జపాన్, ఢిల్లీ నగరాలు కనిపిస్తున్నట్లు, అమరావతి విశ్వనగరంలో ఇక భూములు లేనట్లు అప్పుడే రెండో విడత 16 వేల ఎకరాల భూ సేకరణ మొదలు పెడతారా ? ఇది రియల్ ఎస్టేట్ మాఫియా కాకుంటే మరేంటని నిలదీసారు. అదానీ,అంబానీ కి బాకీ పడ్డారని భూములు సేకరిస్తున్నారా అని నిలదీసారు. ముంబాయి ఛత్రపతి విమానాశ్రయం 1850 ఎకరాలు.. భోగాపురం 2200 ఎకరాలు. మరి అమరావతికి 5 వేల ఎకరాలు ఎందుకని అన్నారు. బీజింగ్,లండన్ లలో ఒలంపిక్స్ నిర్వహించే స్పోర్ట్స్ సిటీలు 150 ఎకరాల విస్తీర్ణమే. మరి అమరావతి స్పోర్ట్స్ సిటీకి 2500 ఎకరాలు ఎందుకు ? గడిచిన 11 ఏళ్లలో ఒక్క పరిశ్రమ రాని అమరావతిలో స్మార్ట్ ఇండస్ట్రీల కోసం భూములు అంటే నమ్మశక్యమేనా ?రాజధాని భూములపై వెంటనే శ్వేతపత్రం ఇవ్వాలి. మలివిడత భూ సేకరణపై అనుమానాలను నివృత్తి చేయాలి. అఖిలపక్షాన్ని వెంటనే పిలవాలి. అమరావతి విశ్వనగరం అవ్వాలనేది మా ఆకాంక్ష. తొలివిడతలో సేకరించిన భూముల్లో రాజధాని కట్టకుండా మలి విడత భూములు ఇవ్వాలని, లేకుంటే మున్సిపాలిటీ అవుతుందని రైతులను బ్లాక్ మెయిల్ చేయడం దారుణం. ఇది భూములు ఇచ్చిన 29 వేల మంది రైతులను మోసం చేయడమే. రెండో విడత భూ సేకరణను కాంగ్రెస్ పార్టీ పక్షాన తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. రాజధానికి లక్ష కోట్ల అప్పులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. అమరావతి నిర్మాణం కేంద్రం బాధ్యత. రాజధాని విభజన హామీ. స్వయంగా కేంద్ర ఆర్థిక మంత్రి గారు రాష్ట్రానికి వస్తే, రాజధానికి సహాయం అడగాల్సిన పేరు శాలువాలు కప్పి, ఆహా ఓహో అని డప్పు కొడతారా ? అమరావతి పేరుతో చేసే అప్పులు జీవితాలలో తీరేవేనా అని సూటిగా ప్రశ్నించారు.

## ఢిల్లీ మున్సిపల్ ఉప ఎన్నికల్లో బిజెపి సత్తా

మొదటి పేజీ తరువాయి

కాంగ్రెస్ పార్టీ ఒక సీటును దక్కించుకోగా, మరో సీటును ఆల్ ఇండియా ఫార్వార్డ్ బ్లాక్ గెలుచుకుంది. ఎంసీడీ ఉప ఎన్నికల్లో బీజేపీ ఏడు సీట్లు దక్కించుకున్నప్పటికీ మొత్తం 12 సీట్లలో ఇంతకుముందు 9 సీట్లు బీజేపీవే. ఇప్పుడు కోల్పోయిన రెండు సీట్లలో ఒక సీటు కాంగ్రెస్, మరొకటి ఏఐఎఫ్‌బీ చేజిక్కించుకున్నాయి. 2022లో జరిగిన పూర్తిస్థాయి ఎన్నికల్లో ఆప్ గెలుచుకున్న చాందినీచౌక్‌ను ఇప్పుడు బీజేపీకి చెందిన సుమన్ గుప్తా గెలుచుకోవడం ఆ పార్టీకి సానుకూల పరిణామం. 2022లో గెలుచుకున్న నరైన వార్డును తిరిగి ఆప్ నిలబెట్టుకుంది. బీజేపీ రెండు సీట్లు కోల్పోయినప్పటికీ ఎంసీడీలో ఆ పార్టీ ఆధిపత్యానికి ఢోకా లేదనే చెప్పాలి. మొత్తం 250 సీట్లలో బీజేపీకి ప్రస్తుతం 122 సీట్లు ఉండగా, ఆప్ 102 స్థానాలు కలిగి ఉంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఘనవిజయం తర్వాత ఎంసీడీ ఉప ఎన్నికలు రావడంతో ముఖ్యమంత్రి రేఖాగుప్తాకు ఇది పరీక్షగా అందరూ భావించారు. అయితే ఆమె సునాయాసంగా పరీక్షలో నెగ్గారు. ఆప్ ఢిల్లీ యూనిట్ బాధ్యతలు తీసుకున్న సౌరభ్ భరద్వాజ్‌కు కూడా ఇది తొలి ఎన్నికలే అయినప్పటికీ ఆయన కూడా ఎలాంటి సీటు కోల్పోకుండా ఎన్నికలను గట్టెక్కించారని చెప్పవచ్చు. గ్రేటర్ కైలాష్, షాలిమార్ బాగ్ బి, అశోక్ విహార్, చాందినీ చౌక్, చాందినీ మహల్, డిచావున్ కలాన్, నరైన, సంగమ్ విహార్ ఏ, దక్షిణ్ పురి, ముండ్కా, వినోద్ నగర్, ద్వారకా బి వార్డుల్లో ఈ ఉప ఎన్నికలు జరిగాయి. వార్డు కౌన్సిలర్లు అసెంబ్లీకి ఎన్నిక కావడంతో 11 వార్డులకు ఖాళీలు ఏర్పడ్డాయి. కాంగ్రెస్ పార్టీ సంగమ్ విహార్‌`ఏలో మాత్రమే గెలిచింది.

# తెలంగాణ రైజింగ్‌కు ప్రధాని మోడీకి ఆహ్వానం

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా పలు అంశాలపై ప్రధాని మోదీకి సీఎం విజ్ఞప్తి చేశారు. తులంగాణ అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్`బెంగళూరు`చెన్నై బుల్లెట్ రైలు ఇవ్వాలని కోరారు. హైదరాబాద్ మెట్రో రైలు రెండోదశ విస్తరణకు అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. రీజినల్ రింగ్ రోడ్డు దక్షిణ ప్రాజెక్టుకు అనుమతులు, నిధులు ఇవ్వాలని అభ్యర్థించారు. పలువురు కేంద్ర మంత్రులతో పాటు లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీలను కలిసిన సీఎం సమ్మిట్‌కు ఆహ్వానించారు. కాగా, మంగళవారం రాత్రి ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేను సీఎం రేవంత్‌రెడ్డి కలిసి గ్లోబల్ సమిట్‌కు రావాలని కోరారు. తరవాత సిఎం రేవంత్ మీడియాతో చిట్‌చాట్‌లో ..తెలంగాణలో పదేళ్లు తన నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. హిందూ సమాజంలాంటిదే కాంగ్రెస్ అని డీసీసీ అధ్యక్షులకు చెప్పానని సిఎం వివరించారు. పార్టీ నేతగా ఎలా పనిచేయాలనేది వివరించే క్రమంలో చెప్పానన్నారు. జూబ్లీహిల్స్‌లో డిపాజిట్ కోల్పోవడంతో భాజపా దీన్ని వివాదం చేస్తోందని మండిపడ్డారు. పార్టీలో అంతర్గతంగా



మాట్లాడిన వ్యాఖ్యలను ఎడిట్ చేసి ప్రచారం చేస్తున్నారని విపక్షాలపై మండిపడ్డారు. ఉత్తర భారతంలోనూ తనను పాపులర్ చేస్తున్నందుకు సంతోషమని వ్యాఖ్యానించారు. తాను కాంగ్రెస్ పార్టీలో అంతర్గతంగా మాట్లాడిన విషయాల్లో ముందు వెనక కట్ చేసి కొంతమంది అసత్య ప్రచారం చేస్తున్నారని సీఎం రేవంత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లు తెలంగాణలో తన నేతృత్వంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని స్పష్టం చేశారు. హిందూ దేవుళ్లు, హిందూ సమాజం లాంటిదే కాంగ్రెస్ అని కొత్తగా ఎన్నికైన తమ పార్టీ జిల్లా అధ్యక్షులకు చెప్పినట్లు వివరించారు. సమావేశంలో పార్టీ నాయకుడిగా ఎలా పనిచేయాలో తాను చెప్పినట్లు తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీజేపీ డిపాజిట్ కోల్పోవడంతో ఈ విషయాన్ని పెద్దదిగా చేసి వివాదాస్పదం చేస్తోందని ధ్వజమెత్తారు. హిందూ దేవుళ్లు మూడు కోట్ల మంది ఉన్నారని? పలు సారూప్యతలు కలిగిన దేవుళ్లు ఉన్నారని తాను చెప్పానని అన్నారు. ఈ క్రమంలోనే కాంగ్రెస్ కూడా హిందూ సమాజం లాంటిదేనని అని పోలుస్తూ తాను వ్యాఖ్యానించానని స్పష్టత ఇచ్చారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులకు పలు కీలక అంశాలపై సీఎం రేవంత్‌రెడ్డి మంగళవారంపిసిసి సమావేశంలో దిశానిర్దేశం చేశారు. ఈ క్రమంలో సీఎం మాట్లాడిన మాటలను కొంతమంది సోషల్ మీడియాలో వక్రీకరించినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ విషయంపై సీఎం రేవంత్‌రెడ్డి క్లారిటీ ఇచ్చారు. తెలంగాణ అభివృద్ధికి సహకరించాలని ప్రధాని మోడీని కోరాను.. మీరు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గుజరాత్ రాష్ట్ర అభివృద్ధికి నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ సహకరించారని తెలిపాం.. అలాగే, రాష్ట్రానికి సంబంధించిన అంశాలపై ప్రధాని మోడీకి పలు వినతులు చేశాం.. ఆర్‌ఆర్‌ఆర్ సౌత్ ప్రాజెక్టుకు అనుమతులు, నిధులు ఇవ్వాలని ప్రధాన మంత్రిని కోరామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఇక, డిసెంబర్ 8, 9న హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు రావాలని ప్రధాని మోడీ, కేంద్రమంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అశ్విని వైష్ణవ్, మనోహర్ లాల్ ఖట్టర్, సోనియా గాంధీ, మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలకు సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆహ్వానించారు. అలాగే, భవిష్యత్తులో తెలంగాణ అభివృద్ధి, ఆదాయ వృద్ధి లక్ష్యంగా రూపొందించిన తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ గురించి వివరించిన ఆహ్వాన పత్రికను వారికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందజేశారు.

# ఆర్టీసీలో దివ్యాంగులకు ఉచిత ప్రయాణం

మొదటి పేజీ తరువాయి

పింఛన్లకు రూ.6 వేలు ఇచ్చే ప్రభుత్వం లేదని.. ఒక్క ఏపీలో మాత్రమే ఉందని చంద్రబాబు నాయుడు అన్నారు. రూ.3 వేల పింఛన్‌ను రూ.6వేలకు పెంచామని గుర్తుచేశారు. 63లక్షల 50వేల మందికి ప్రతి నెలా ఒకటో తేదీనే ఇళ్లకు వెళ్లి పెన్షన్ ఇస్తున్నామని వివరించారు. దివ్యాంగులపై తమ ప్రభుత్వానికి ఉన్న కమిట్‌మెంట్ ఇదని పేర్కొన్నారు. విభిన్న ప్రతిభావంతులు కాబట్టే... అనేక రంగాల్లో రాణిస్తున్నారని చెప్పుకొచ్చారు.బహుళ అంతస్తులు కలిగిన ప్రభుత్వ హౌసింగ్ ప్రాజెక్టుల్లో దివ్యాంగులకు గ్రౌండ్ ఫ్లోర్ కేటాయిస్తామని వెల్లడిరచారు. బాపట్లలో ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ పాఠశాల, జూనియర్ కాలేజీతో పాటు వినికిడి లోపం ఉన్న విద్యార్థుల కోసం ప్రత్యేక డిగ్రీ కాలేజీ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. రెసిడెన్షియల్ స్కూల్స్, కాలేజీలు, హాస్టల్స్‌లో చదివే దివ్యాంగ విద్యార్థులకు అదే చోట సామాజిక భద్రతా పెన్షన్ పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు. రాష్ట్ర స్థాయిలో అమరావతిలో 'దివ్యాంగ్ భవన్' ఏర్పాటు చేస్తామన్నారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం నిర్వహించారు. 'ఏడాదికి రూ.6వేలకోట్లు పెన్షన్ రూపంలో అందిస్తున్నాం. బ్యాక్ లాగ్ పోస్టులకు స్పెషల్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్ పొడిగిస్తున్నాం.ఎన్ని అడ్డంకులు ఉన్నా వైకల్యం అడ్డుకాదని ఇక్కడ ఉన్న కొంతమంది నిరూపించారు. అలాంటి ఆదర్శవంతులను అభినందించాలి. ఆశీర్వదించాలి. దృష్టి లోపం ఉన్నా కరుణా కుమారి పట్టుదలతో రాణించి అవార్డు సాధించారు. అంతర్జాతీయ ప్రపంచ కప్ క్రికెట్ 42 పరుగులు సాధించి భారత్‌కు కప్ అందించింది. ఆమె ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూల్‌లో చదివి ఈ స్థాయికి చేరిందంటే నేను గర్విస్తున్నా. ఇలాంటి వారిని ఆదర్శంగా తీసుకుని స్ఫూర్తి పొందాలి. అజయ్ కుమార్ రెడ్డి అర్జున అవార్డు సాధించడం గొప్ప విషయం. కర్ణాటక తరపున ఆడిన దీపిక మన రాష్ట్రంలో పుట్టారు. కంటి చూపు పోయినా అధైర్య పడకుండా క్రికెట్‌లో, వంద మీటర్ల పరుగులో రాణించారు.నేడు మెగాడీఎస్సీ ద్వారా 2వేలకు పైగా పోస్టులను భర్తీ చేస్తున్నాం. ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా బస్సు ప్రయాణం సదుపాయం కల్పిస్తున్నాం' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. 'విశాఖపట్నంలో నేషనల్ సెంటర్ పర్ డిజేబుల్ స్పోర్ట్స్‌ను ఏర్పాటు చేస్తున్నాం. కరుణ కుమారికి ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ తరపున రూ. 5లక్షలు, మరో రూ. 5 లక్షలు, అంధుల క్రికెట్ అసియేషన్ ఒక లక్షతో పాటు రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ.15లక్షలు, ఇళ్లు కట్టిస్తున్నాం. అజయ్ కుమార్ రెడ్డికి ప్రభుత్వం తరపున రూ.2 లక్షలు, ఎసీఏ తరపున లక్ష ఇస్తున్నాం. దీపికకు రూ.10 లక్షలు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుంది. ఇంద్రధనస్సు రంగుల్లా మీ జీవితాలు బాగుండాలని, ఏడు వరాలు ఇస్తున్నాం. దివ్యాంగులు అందరికీ ఉచిత ప్రయాణ సౌకర్యం ఏర్పాటు చేస్తున్నాం. స్థానిక సంస్థల్లో గెలుస్తారు.. ఓటమి చెందితే.. ఎక్స్ అఫీషియో సభ్యులుగా ప్రాధాన్యత ఇస్తాం.ప్రజాసేవకు దివ్యాంగులు అన్ని విధాలా సమర్థులని చెప్పేందుకు ఈ నిర్ణయం తీసుకున్నాం. ఎస్సీ, ఎస్టీ మైనారిటీలకు ఇచ్చేలా దివ్యాంగులకు కూడా రూ.19 కోట్లు కేటాయించి రుణాలు ఇస్తాం. క్రీడల్లో రాణించేలా అన్ని విధాలా ప్రోత్సహిస్తాం. టిడ్కో ఇళ్లు ఎక్కడ ఇచ్చినా.. గ్రౌండ్ ఎ<sup></sup>లోర్‌లో ఇచ్చేలా చర్యలు తీసుకుంటాం. వినికిడి లోపం ఉన్న వారికి ప్రత్యేక డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేస్తాం. రెసిడెన్షియల్ విద్యార్థులు ఎక్కడ ఉంటే అక్కడకు వచ్చి పెన్షన్ ఇచ్చే ఏర్పాటు చేస్తాం' అని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. అమరావతితో సహా అన్ని జిల్లాల్లో విభిన్న ప్రతిభావంతుల కోసం ఒక భవనం ఏర్పాటు చేస్తాం. విభిన్న ప్రతిభావంతుల భవన్‌లో మీరు కార్యక్రమాలు చేసుకోవచ్చు. ప్రజా రాజధాని అమరావతిలో స్వేచ్ఛగా తిరిగేలా ఏర్పాట్లు చేస్తాం. మీకు అండగా, తోడుగా నేను ఉంటా.. మిమ్మలను ముందుకు నడిపిస్తా. ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లండి.. మిమ్మలను ఆదుకునే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుంది. ఎంత బిజీగా ఉన్నా మీతో మమేకం అయ్యి, మీకు ధైర్యం చెప్పాలనే ఉద్దేశంతోనే ఈకార్యక్రమానికి వచ్చాను. 2019 నుంచ 2024 మధ్య ఎప్పుడైనా ఇలాంటి కార్యక్రమాలు చూశారా.. దివ్యాంగులకు సభ పెట్టారా అని అడుగుతున్నా. ఒక్క రూపాయి అయినా మీకు సాయం చేశారా ఆలోచన చేయండి. దివ్యాంగులపై కక్ష కట్టి దాడులు చేశారు తప్ప.. మిమ్మలను ఆదుకోలేదు. నేను మీకు అండగా ఉంటాను.. తప్పకుండా మీకు ప్రభుత్వం అన్ని విధాలా చేయూతను ఇస్తుంది' అని సీఎం చంద్రబాబు వెల్లడిరచారు.కార్యక్రమంలో సీఎంతో పాటు మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి, పెద్దఎత్తున విభిన్న ప్రతిభావంతులు పాల్గొన్నారు.

## టెట్ హాల్ టిక్కెట్లు విడుదల

ప్రతి రోజూ రెండు విడతల్లో ఈ పరీక్షలు జరగనుండగా.. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు మొదటి సెషన్ మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు రెండో సెషన్ ఉంటుందని టెట్ కన్వీనర్ ఎంవీ కృష్ణారెడ్డి తెలిపారు. అక్టోబర్ 24 నుంచి నవంబర్ 23వరకు దరఖాస్తులు స్వీకరించగా.. 2,41,509మంది అభ్యర్థులు 2,71,692 దరఖాస్తులు చేసుకున్నట్లు ఆయన తెలిపారు. మరోవైపు, మాక్ టెస్టులను సైతం అందుబాటులోకి తీసుకొచ్చారు.

## ఢిల్లీ వెళ్లిన డిప్యూటీ సీఎం డీకే

ఇరువురు నేతలూ మీడియా ముందుకు వచ్చి తమ ఐక్యతను చాటుకున్నారు. ఈ నేపథ్యంలో డీకే శివకుమార్ ఢిల్లీ పర్యటనకు బయలుదేరడం ఆసక్తికరమైంది. అయితే ఇదెలాంటి రాజకీయ పర్యటన కాదని బెంగళూరులో మీడియాకు డీకే తెలిపారు. ఢిల్లీలో ఒక వివాహ కార్యక్రమానికి హాజరవుతున్నాననీ, రెండు మీటింగ్‌లు కూడా ఉంటాయని డిప్యూటీ సీఎం తెలిపారు. 'ఓట్ చోరీ'పై ఈనెల 14న ఢిల్లీ రామ్‌లీలా మైదానంలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించనున్న ర్యాలీ ఏర్పాట్లను కూడా తాను చూసుకోవాల్సి ఉందని చెప్పారు.

కాగా సీఎం సిద్దారామయ్యతో పాల్గొనాల్సిన ఒక కార్యక్రమం కోసం ఏఐసీసీ కార్యదర్శి కేసీ వేణుగోపాల్ బుధవారం ఉదయం మంగళూరు వచ్చారు. కేపీసీసీ అధ్యక్షుడు డీకే మద్దతుదారులు ఈ సందర్భంగా 'డీకే`డీకే' అంటూ నినాదాలు చేశారు. దీనిపై డీకేను మీడియా ప్రశ్నించినప్పుడు, కొందరు మోదీ`మోదీ అంటూ నినాదాలు చేస్తారని, మరికొందరు డీకే`డీకే అని, ఇంకొందరు రాహుల్`రాహుల్ అని, సిద్ధు`సిద్ధు అని నినాదాలు చేస్తుంటారని, అందులో తప్పేమీ లేదని అన్నారు. జనం తమ ప్రేమాభిమానాలను చాటుకోవడం సహజమేనని తెలిపారు. మంగళూరులో కేసీ వేణుగోపాల్‌తో కలిసి ఒక కార్యక్రమంలో పాల్గొన్న సిద్ధరామయ్య సైతం.. అధిష్ఠానం పిలిస్తే ఢిల్లీకి వెళ్తానని చెప్పారు.

# రైతు సమస్యలపైనే ప్రధాన దృష్టి






మొదటి పేజీ తరువాయి

లేనంతగా రికార్డు సీట్లను తమకు ప్రజలు ఇచ్చారని చెప్పుకొచ్చారు. 90 శాతం సీట్లను తమకు ప్రజలు ఇచ్చారని గుర్తుచేశారు. మొదటగా రైతుల సమస్యలు పరిష్కరించాలని అనుకున్నామని దాని తర్వాత మిగతా సమస్యలపై దృష్టి సారించామని తెలిపారు. వ్యవసాయంలో ప్రభుత్వానికి ఆదాయం వస్తోందని పేర్కొన్నారు. వ్యవసాయం ద్వారా రాష్ట్రానికి ఆరు శాతం ఆదాయం వస్తుంది. వ్యవసాయంలో ఖర్చులెక్కువ ఆదాయం తక్కువ. వ్యవసాయమే మన బలం.. ఈరంగంలో అనేక సమస్యలు వస్తున్నాయి. వ్యవసాయంలో జూదం వద్దు. సమస్యలు అన్ని ఒకేసారి పరిష్కారం అయిపోతాయని భావించి ముందుకు వెళ్తే, నష్టపోయే పరిస్థితి వస్తుంది. రైతుల్లో కూడా మార్పు రావాలి. మేము రూపాయి ఇస్తే, మీరు రుపాయి ఖర్చుపెట్టాలి. చదువుకునే పిల్లలు కూడా వ్యవసాయం అంటే పొలాల నుంచే నేర్చుకోవాలి. ప్రస్తుతం వ్యవసాయ పనులు చేయడానికి ప్రజలు ముందుకు రావడం లేదు.. అందుకే యాంత్రికరణ జరగాలి. మీరు పండిరచే పంట విలువ ఇక్కడ పరిస్థితిపై ఆధారపడి ఉండదు. ఇతర దేశాలు, ఇతర ప్రాంతాల్లో జరిగే పరిణామాలపై ఆధారపడి ఉంటాయి. రైతులకు గిట్టుబాటు ధర రావాలి.. ఆదాయం పెరగాలి. ఇప్పుడు ఉభయ గోదావరి జిల్లాల వాసులతో పాటు రాయలసీమ వాసులకు డయాబెటిస్ వస్తోంది. రాష్ట్రాన్ని ఒక మోడల్ స్టేట్‌గా మారుస్తాం. విశాఖపట్నం సమ్మిట్‌లో ఎప్పుడూ రానంత పెట్టుబడులు వచ్చాయని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.. జఠిలమైన వ్యవసాయ సమస్య పరిష్కరించడానికి ఐదు సూత్రాలు అమలు చేస్తున్నాం. ఇందులో భాగంగానే నీటి భద్రత కల్పించాలని భావించాం. గంగా, కావేరి నదులను అనుసంధానం చేయాలని అప్పుడే నిర్ణయించాం. ఇప్పట్లో సాధ్యం కాదని, కనీసం మన రాష్ట్రంలో నదులను అనుసంధానం చేయాలని నిర్ణయించాం. గోదావరి జలాలను ఉత్తరాంధ్రకు ఎట్టి పరిస్థితుల్లోనైనా తరలిస్తాం. భూమిని జలాశయంగా చేసి, భూగర్భ జలాలు పెంచితే నీటి సమస్య ఉండదు. నేను చాలా సమస్యలు పరిష్కరించగలను. రైతుల సమస్యలు పరిష్కరించడానికి కొంత సమయం పడుతుంది. గతంలో రాష్ట్రాన్ని అస్తవ్యస్తం చేశారు. కరెంటు చార్జీలను పెంచబోం. గోదావరి, కృష్ణా నదులను అనుసంధానం చేస్తున్నాం. పెన్నా నది వరకు తీసుకువెళ్తాం. ప్రతీ ఎకరానికి నీరు అందేలా చేస్తాం. ఏపీలో తాగడానికి, వ్యవసాయానికి, పారిశ్రామికరంగానికి నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకుంటాం' అని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో మంతరి అచ్చన్నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## అమరావతిలో పచ్చదానికి పెద్దపీట

మొదటి పేజీ తరువాయి

రాజధాని నిర్మాణం మా లక్ష్యం అన్నారు. అందుకే గ్రీన్ బెల్ట్‌కు అధికంగా ప్రాధాన్యం కల్పిస్తున్నామిన చెప్పారు. 133.3 కి.మీ పరిధిలో ప్లాంటేషన్ ప్రణాళిక రూపొందించినట్లు ఆయన వివరించారు. అమరావతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు. రాజధాని పరిధిలోని వివిధ ప్రాంతాల్లో పార్కుల అభివృద్ధికి చర్యలు చేపడుతున్నాం. శాఖమూరు, కృష్ణాయపాలెం, నీరుకొండలో గ్రీన్ అండ్ బ్లూ కాన్సెప్ట్‌కు ప్రణాళిక రూపొందించాం. జనవరి నెలాఖరు నాటికి టెండర్ల ప్రక్రియ పూర్తిచేస్తాం. సీజన్‌లో వచ్చే ఫ్లవర్స్ ప్రకారం బ్యూటిఫికేషన్ ఉంటుంది. 22 రోడ్లలో రెండువైపులా బఫర్ జోన్‌లో గ్రీనరీ అభివృద్ధి జరుగుతుంది. రాజధాని రైతుల సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నాం. 29 గ్రామాల పరిధిలో భూసమీకరణకు రైతులకు ఇవాళ్టికీ విజ్ఞప్తి చేస్తున్నాం. రైతులు ముందుకు రాకుంటే భూసేకరణకు వెళ్తాం. సీఆర్డీఏ కార్యాలయంలోనే రైతుల కోసం ప్రత్యేక సెల్ ఏర్పాటు చేస్తాం అని నారాయణ తెలిపారు.

## ఛత్తీస్‌గఢ్‌లో మరో ఎన్‌కౌంటర్

పశ్చిమ బస్తర్ డివిజన్‌లోని అడవిలో భద్రతా సిబ్బందికి, మావోయిస్టులకు మధ్య కాల్పులు జరిగాయని అన్నారు. ఈ ఎన్‌కౌంటర్‌లో ఐదుగురు మావోయిస్టులు, పోలీసుల డిస్టిక్ట్ రిజర్వ్ గార్డ్ (డిఆర్‌జి) మరణించినట్లు తెలిపారు. మరో జవాన్‌కి గాయాలయ్యాయని అన్నారు. ఎన్‌కౌంటర్ ప్రాంతం నుండి మావోయిస్టుల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నామని అన్నారు. రాష్ట్రపోలీసుల్లోని రెండు విభాగాలైన డిస్టిక్ట్ రిజర్వ్‌గార్డ్, స్పెషల్ టాస్క్ ఫోర్స్ మరియు సిఆర్‌పిఎఫ్ ఎలైట్ గ్రూప్ కోబ్రా ( కమాండో బెటాలియన్ ఫర్ రిసోల్యూట్ యాక్షన్ ) ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నారని ఆ అధికారి తెలిపారు. తాజా ఎన్‌కౌంటర్‌తో ఈ ఏడాది ఇప్పటివరకు 268మంది మావోయిస్టులు మరణించారు.

## ఎన్నికల భద్రతపై ఎటువంటి రాజీలేదు

**జిల్లా ఎస్పీ సునీతా రెడ్డి**



**వనపర్తి ప్రతినిధి,డిసెంబర్ 3(నినాదం) :** ఎన్నికల భద్రతపై ఎటువంటి రాజీలేదని, అక్రమ రవాణాపై వెంటనే కేసు, చర్యలు ఉంటాయని జిల్లా ఎస్పీ సునీత రెడ్డి చెప్పారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పెబ్బేరు నుండి కొల్లాపూర్ వెళ్లే మార్గంలో చెక్‌పోస్టును జిల్లా ఎస్పీ సునీతా రెడ్డి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వాహనాల తనిఖీలు, రిజిస్టర్ నమోదులు, సిబ్బంది అప్రమత్తత, నిఘా విధానాలను ఆమె దగ్గరుండి పరిశీలించారు. ఎన్నికలను ప్రభావితం చేసే నగదు, మద్యం, బంగారం వంటి ఏచట్టవిరుద్ధ రవాణాకైనా జిల్లాలో స్థానం లేదని ఆమె స్పష్టం చేశారు.ఎన్నికల సమయంలో చట్టాన్ని అతిక్రమించే వారెవరైనా ఎలాంటి ఉపేక్షయం లేదని, వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు.అనుమానాస్పద కదలికలు గమనించినప్పుడల్లా ప్రజలు పోలీసులకు వెంటనే తెలియజేయాలని ఆమె కోరారు. వనపర్తి డిఎస్పీ వెంకటేశ్వరరావు, పెబ్బేర్ ఎస్సైలు యుగంధర్ రెడ్డి, దివ్య, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు

## మంత్రి అభివృద్ధి పనులను చూసి కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించండి

**రాంక్య తండాలో ఎన్నికల ఇన్‌చార్జి ఏలూరు శ్రీనివాస్**



**ఖమ్మం, డిసెంబర్ 04(నినాదం ):** ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేపడుతున్న అభివృద్ధి పనులను చూసి పార్టీ బలపరచిన అభ్యర్థి వెంకన్నను మద్దతు పలికి సర్పంచ్ గా గెలిపించాలని ఎన్నికల ఇన్చార్జి ఏలూరు శ్రీనివాసరావు అన్నారు. బుధవారం ఖమ్మం నియోజకవర్గంలో పరిధిలోని రఘునాథపాలెం మండలం రాంక్య తండా గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థులను గెలిపిస్తే గ్రామ అభివృద్ధి మరింత అభివృద్ధి చెందిందని ఆయన అన్నారు. రాష్ట్ర మంత్రిగా ఉన్న తుమ్మల నాగేశ్వరరావు ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ నియోజకవర్గంలో భాగమైన రాంక్య తండా గ్రామ అభివృద్ధి మంత్రి ప్రత్యేక దృష్టి సారిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పల్లె బోయిన చంద్రయ్య యాదవ్, సుజాత, మన్య,బాల్ సింగ్, కళ్యాణి,పార్వతి, కిషోర్, నవ్య తదితరులు పాల్గొన్నారు.


SHRIRAM Finance

## శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (బిఎంసి-2), బిల్డింగ్ నెం. Q2, ఆరమ్ Q పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

### డిమాండ్ నోటీసు

ఈ క్రింద తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (అంతకుముందు శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి శ్రీరామ్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, అనంతరం శ్రీరామ్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ పేరును శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది) నుండి రుణ సౌకర్యం పొందినారు. [illegible] శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని SARFAESI యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు జారీ చేసినారు. సదరు నోటీసు తేదీ నుండి 60 రోజులలోగా ఈ క్రింద తెలిపిన మొత్తాన్ని తదుపరి వడ్డీతో సహా చెల్లించవలసిందిగా కోరడమైనది. [illegible] మీరు సదరు మొత్తాన్ని చెల్లించుటలో విఫలమైనచో సెక్యూర్డ్ ఆస్తులపై సెక్షన్ 13(4) క్రింద చర్యలు తీసుకొనబడును. సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసినదిగా కోరడమైనది.

| రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/హామీదారుల పేరు | డిమాండ్ నోటీసు తేది: 17.10.2025 | ఎన్‌పిఎ తేది: 07.09.2024 |
|---|---|---|
| (1) మురదీ బాల కృష్ణ తండ్రి అశోక్, వయస్సు 34 సంవత్సరాలు, వృత్తి: మెస్సర్స్ బాలు వెజిటబుల్ సప్లై, [illegible] నిజామాబాద్ జిల్లా-502336, ఫోన్: 9676066742. (2) మురదీ దశరథ తండ్రి అశోక్, వయస్సు 31 సంవత్సరాలు, [illegible] నిజామాబాద్ జిల్లా-502336, ఫోన్: 9177911265. (3) మురదీ విజయ తండ్రి నారాయణ, వయస్సు 39 సంవత్సరాలు, [illegible] ఫోన్: 6309676252 | రావలసిన బకాయి మొత్తం రూ. 27,86,410/- (రూపాయలు ఇరవై ఏడు లక్షల ఎనభై ఆరు వేల నాలుగు వందల పది మాత్రమే) | రుణము మొత్తం రూ. 25,00,000/- |
| MALKATF2304260005 - శ్రీరామ్ యొక్క వివరణ: [illegible] ఇంటి నెం. 492/10లో 605 [illegible] | | |

[illegible] సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు అందులోని వర్తించు రూల్స్‌లోని సెక్షన్ 13(4) క్రింద రుణగ్రహీతలు మరియు తనఖాదారుల యొక్క సెక్యూర్డ్ ఆస్తుల స్వాధీనతతో కలుపుకొని సెక్యూర్డ్ ఆస్తులపై తదుపరి చర్యలు తీసుకొనబడును.

సదరు చట్టములోని సెక్షన్ 13(13) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ వారి ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా ఈ నోటీసులో తెలుపబడిన సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకం, లీజు లేదా ఇతరత్రా ద్వారా బదిలీ చేయుట నుండి రుణగ్రహీతలను నిషేధించడమైనది.

తేది: 03.12.2025 అధీకృత అధికారి
ప్రదేశం: కొక్కొండ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్



ADITYA BIRLA CAPITAL
PROTECTING INVESTING FINANCING ADVISING

## ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం: ఇండియన్ రేయాన్ కాంపౌండ్, వేరవాల్, గుజరాత్- 362266.
కార్పొరేట్ కార్యాలయం: 12వ అంతస్తు, ఆర్ టెక్ పార్క్, నిర్లాన్ కాంప్లెక్స్, హబ్ మాల్ సమీపాన, గొరెగావ్ (ఈస్ట్) ముంబయి- 400063, మహారాష్ట్ర.

### డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్సియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ("ది యాక్ట్") మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("ది రూల్స్")లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద.

జాతీయ కంపెనీ లా ట్రిబ్యునల్-అహ్మదాబాద్ వారి తేది: 24.03.2025న జారీచేసిన ఉత్తర్వులను రికార్డు చేసిన తేది: 11.03.2024 నాటి విలీన పథకం ప్రకారం, ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్ మరియు ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్ వారితో విలీనమైనారు అనంతరం SARFAESI చర్యల క్రింద క్రింద తెలిపిన తనఖా ఆస్తికి సంబంధించిన ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్ వారు విలీన కంపెనీ అయిన ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్ వారికి బదిలీ చేసినారు.

**తదనుగుణముగా ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్ (ఎబిసిఎల్)** వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు చట్టం క్రింద మరియు రూల్ 3తో చదువబడుతూ చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకొని సదరు నోటీసు స్వీకరణ తేది నుండి **60 రోజులలోగా** సంబంధిత నోటీసు(లు)లో తెలిపిన మొత్తాన్ని తిరిగి చెల్లించమని దిగువ రుణగ్రహీత(ల)ను కోరుతూ చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు(లు)ను జారీ చేసినారు. డిమాండ్ నోటీసు(ల)ను స్వీకరించకుండా రుణగ్రహీత(లు) తప్పించుకుంటున్నారని క్రింది సంతకందారు సహేతుకంగా విశ్వసిస్తున్నారు. అందువలన నోటీసు రూల్స్ ప్రకారం అతికించబడింది మరియు ప్రచురణ ద్వారా అందజేయబడింది. డిమాండ్ నోటీసు(ల)లోని సారాంశము దిగువ తెలుపబడినవి:

పై వాటికి సంబంధించి సదరు రుణగ్రహీతలచే అమలు చేయబడిన ఏవేని వ్రాతపూర్వక/ఇతర పత్రములు మరియు రుణ ఒప్పందంతో చదవబడు చెల్లింపు మరియు/లేదా విడిపించుకునే తేదీ వరకు కాలమ్(డి)లో తెలుపబడిన సంబంధిత తేదీల నుండి దిగువ వివరించిన విధముగా తదుపరి వడ్డీతో పాటు వారి సంబంధిత పేర్లకు ఎదురుగా దిగువ సూచించిన మొత్తాన్ని సంబంధిత నోటీసు/ల తేదీ నుండి **60 రోజులలోగా ఎబిసిఎల్‌కు** చెల్లించవల్సిందిగా సదరు రుణగ్రహీత/చట్టబద్ధ వారసు(లు)/ చట్టబద్ధ ప్రతినిధి(లు)కు మరొకసారి ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది. రుణం యొక్క తిరిగి చెల్లింపు కొరకు సెక్యూరిటీగా దిగువ సెక్యూర్డ్ ఆస్తి(లు) సదరు రుణగ్రహీత ద్వారా **ఎబిసిఎల్‌కు** తనఖాపెట్టబడినవి.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)ల పేరు మరియు చిరునామా | డిమాండ్ నోటీసు తేది & ఎన్‌పిఎ తేది | స్థిరాస్తి వివరణ |
|---|---|---|---|
| 1. | 1. మెస్సర్స్ శ్రీ రాజ రాజేశ్వరి టైలరింగ్ మెటీరియల్, దాని ప్రొప్రైటర్ గడీల ఉదయ్ సింగ్, 5-248/8/2, సాయి బాబా నగర్ కాలనీ, మేడ్చల్, మల్కాజ్‌గిరి, తెలంగాణ, హైదరాబాద్ - 501401 ఇంకా ఇక్కడ కూడా: ఇంటి నెం. 1-380, స్టేషన్ రోడ్, మేడ్చల్, హైదరాబాద్- 501401. ఫోన్: 9100487641, ఇ-మెయిల్: Suday3865@gmail.com<br>2. శ్రీ గడీల ఉదయ్ సింగ్, తండ్రి గడిలా మున్నా సింగ్, 5-248/8/2, సాయిబాబా నగర్, బాలుర ఉన్నత పాఠశాల దగ్గర, మేడ్చల్, మల్కాజ్‌గిరి, హైదరాబాద్ - 501401.<br>3. శ్రీమతి అంజనీ బాయి, భర్త గడీల మున్నా సింగ్, 5-248/8/2, సాయి బాబా నగర్, బాలుర ఉన్నత పాఠశాల దగ్గర, మేడ్చల్, మల్కాజ్‌గిరి, తెలంగాణ, హైదరాబాద్ - 501401.<br>రుణ ఖాతా నెం. ABHYDSTS000000629905. | 03.12.2025 & 03.11.2025<br>రావలసిన బకాయి మొత్తం<br>25.11.2025 నాటికి రూ. 20,20,694.80 | రంగారెడ్డి జిల్లా, మేడ్చల్ గ్రామము మరియు మండలం, బ్లాక్ నెం. 4, గ్రామం మరియు గ్రామ పంచాయతీ వద్ద సర్వే నెం. 1054 లో 293 చ॥గ॥లు లేదా 244.94 చ॥మీ॥ల భూమి విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 14/భాగము యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** పొరుగువారి భూమి, **దక్షిణం:** ప్లాట్ నెం. 13, **పడమర:** రోడ్డు, **ఉత్తరం:** ప్లాట్ నెం. 14/భాగము.<br>ప్రస్తుత నిర్మాణం మరిఅయు భవనముతో పాటు. |

చెల్లింపు మరియు/లేదా విడిపించుకునే తేది వరకు వెచ్చించిన అనుషంగీక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు వగైరాతో పైన తెలిపిన తేదీగల సంబంధిత డిమాండ్ నోటీసులలో మరింత స్పష్టముగా తెలుపబడిన విధముగా రేటు వంతున తదుపరి వడ్డీ, అదనపు వడ్డీతో సదరు రుణగ్రహీతలు పైన తెలిపిన విధముగా **ఎబిసిఎల్‌కు** చెల్లించుటలో విఫలమైనట్లయితే, వ్యయాలు మరియు పరిణామాల మేరకు సదరు రుణగ్రహీత/చట్టబద్ధ వారసు(లు)/చట్టబద్ధ ప్రతినిధి(ల) నష్టపూచీలపై సదరు చట్టము మరియు వర్తించు రూల్స్‌లోని సెక్షన్ 13(4) క్రింద సెక్యూర్డ్ ఆస్తి(లు)/స్థిరాస్తి(లు) పై చర్యలకు **ఎబిసిఎల్** వారు ముందుకు సాగుతారు.

**ఎబిసిఎల్** వారి ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా అమ్మకం, లీజు లేదా ఇతరత్ర ద్వారా పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తి(లు)/ స్థిరాస్తి(లు) బదిలీ చేయుటకు సదరు చట్టము క్రింద సదరు రుణగ్రహీతలు/చట్టబద్ధ వారసు(లు)/చట్టబద్ధ ప్రతినిధి(లు) నిషేధించబడినారు. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002)లోని సెక్షన్ 13(2) క్రింద దీనిని ఆఖరి నోటీసుగా కూడా గమనించగలరు. వారి పూర్తి నష్టపూచీలు, బాధ్యత & వ్యయాల మేరకు రుణగ్రహీత(ల)కు వ్యతిరేఖముగా పైన తెలుపబడిన హక్కులలో అన్నిటిని లేదా ఏదేనిని **ఎబిసిఎల్** వినియోగించుకుంటుందని ప్రత్యేకముగా చెప్పవలసిన అవసరం లేదు.

ప్రదేశం: రంగారెడ్డి, తెలంగాణ సం/- అధీకృత అధికారి
తేది: 04.12.2025 ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్



Chola Enter a better life

## చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

కార్పొరేట్ ఆఫీస్ : చోళ క్రెస్ట్, C54 & C55, సూపర్ B-4, తిరు వి క ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి చెన్నై-600 032. T.N.

### ఇ-వేలం అమ్మకపు ప్రకటన (అమ్మకము ఇ-బిడ్డింగ్ ద్వారా మాత్రమే)

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) మరియు 9(1) క్రింద జారీ చేయబడిన స్థిర సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకపు ప్రకటన**

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా **కాలమ్-(ఎ)**లోని రుణగ్రహీత(లు) మరియు హామీదారు(ల)కు తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/చార్జ్ చేయబడిన **కాలమ్-(సి)**లో వివరించిన స్థిరాస్తి (ఆస్తులు) సెక్యూర్డ్ క్రెడిటార్ **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**, హౌసింగ్ యొక్క **అధీకృత అధికారి**చే **కాలమ్-(డి)**లో వివరించిన విధముగా నిర్మాణాత్మక స్వాధీనములోకి తీసుకోబడినవి, అవి దిగువ తెలిపిన వివరాల ప్రకారం **"ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే", "ఉన్నవి ఉన్నట్లుగా"** మరియు **"అక్కడ ఏమున్నవో అవే"** ప్రాతిపదికపై విక్రయించబడతాయి.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 9(1) క్రింద **కాలమ్-(ఎ)లో** సూచించిన విధంగా సందర్భాన్ని బట్టి రుణగ్రహీత/ తనఖాదారు(లు)/ రుణగ్రహీత(లు)/ తనఖాదారు(లు) యొక్క (మరణించినందున)/ న్యాయవారసులు, న్యాయప్రతినిధులు **(తెలిసిన లేదా తెలియనివారు)**, ఎగ్జిక్యూటర్(లు), అడ్మినిస్ట్రేటర్(లు), వారసుడు(లు) మరియు అస్సైన్(లు)కు ఇందుమూలముగా పైన తెలిపిన విధంగా తెలియజేయడమైనది. అమ్మకము యొక్క సవివరమైన నియమనిబంధనల కొరకు **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**, సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్ అనగా https://www.cholamandalam.com & www.auctionfocus.inలో ఏర్పాటు చేసిన లింక్‌ను రిఫర్ చేయగలరు.

| క్ర. సం. | [A] రుణ ఖాతా నెం./ రుణగ్రహీత(లు)/ తనఖాదారు(లు)/ హామీదారు(ల) పేర్లు | [B] రాబట్టుకోవలసిన మిగిలిన బకాయి మొత్తాలు (సెక్యూర్డ్ రుణాలు) | [C] స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ | [D] స్వాధీనతా రకము | [E & F] రిజర్వు ధర (రూ.లలో) బయానా (రూ.లలో) | [G] వేలం తేది & సమయం |
|---|---|---|---|---|---|---|
| 1. | రుణ ఖాతా నం.(లు) : HL23HBD000090774<br>1. శ్రీ/ శ్రీమతి తమ్మన ఆరతి<br>2) శ్రీ/ శ్రీమతి వెంకట సత్య రమణ మూర్తి తమ్మన, చిరునామా : ఇం.నెం.6-72/140, స్ట్రీట్ నెం.3ఎం సాయినిలయం శశాంక్ ఎన్‌క్లేవ్, సుకన్య ట్యూషన్స్ హైదరాబాద్, తెలంగాణ-500083. మరియు చిరునామా : ఫ్లాట్ నం.22, (గ్రౌండ్ ఫ్లోర్, ఇం. నెం. 13-134/5/22, ప్లాట్ నెం. 42 & 43, భాగ్యనగర్ కాలనీ, ఫరూఖ్‌నగర్, షాద్‌నగర్ గ్రామం, శివారు ఫరూఖ్‌నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ-509 216. | 14.03.2025 నాటికి బకాయి మొత్తం రూ. 20,32,761/- (రూపాయలు ఇరవై లక్షల ముప్పై రెండు వేల ఏడు వందల అరవై ఒక్కటి మాత్రమే) | రిజిస్టర్ జిల్లా రంగారెడ్డి మరియు ఫరూఖ్‌నగర్ సబ్ రిజిస్ట్రార్ పరిధిలో రంగారెడ్డి జిల్లా, ఫరూఖ్‌నగర్ మండలం, షాద్‌నగర్ మున్సిపాలిటీ, ఫరూఖ్‌నగర్ (షాద్‌నగర్) గ్రామ శివారు, భాగ్యనగర్ కాలనీ, కీర్తి అపార్ట్‌మెంట్ వద్దగల సర్వే నెం.180/ఎ (అస్సెస్‌మెంట్ నెం.1187014065)లో 746.00 చ.అ.ల ప్లింత్ ఏరియా ఆర్‌సిసి నిర్మాణంతో (భవనం కాంప్లెక్స్‌లో గ్రౌండ్ ఫ్లోర్) 24,4 చ.గ.ల విస్తీర్ణం ఫ్లాట్ నెం.22పై నెం.42 & 43 గల ప్లాట్‌పై ఆర్‌సిసి ఇంటి బిల్డింగ్ నెం.13-134/5-22 అవిభాజ్య వాటా యావత్తు. **సరిహద్దులు: (అస్సెస్‌మెంట్ నెం.1187014065) ఉత్తరం:** పార్కింగ్, **దక్షిణం:** ఖాళీ స్థలం, **తూర్పు:** ఖాళీ స్థలం, **పడమర:** 7'0 కారిడార్, లిఫ్ట్ & స్టెయిర్‌కేస్, ఖాళీ స్థలం. | నిర్మాణాత్మక స్వాధీనం | రూ.18,73,206/- (రూపాయలు పద్దెనిమిది లక్షల డెబ్బై మూడు వేల రెండు వందల ఆరు మాత్రమే)<br>రూ.1,87,320/- (రూపాయలు ఒక లక్ష ఎనభై ఏడు వేల మూడు వందలు మాత్రమే) | 24.12.2025న మ. 02.00 గం॥ల నుండి సా.04.00 గం॥ల వరకు (టెండరు డాక్యుమెంటు నిబంధనల ప్రకారం ప్రతి 5 ని॥లకు ఒకసారి ఆటోమెటిక్ పొడిగింపులతో) |
| 2. | రుణ ఖాతా నెం.(లు): HL10NIR000053451<br>1. శ్రీ/ శ్రీమతి అన్వర్ అహ్మద్ ఖాన్<br>2. శ్రీ/ శ్రీమతి షామ నాజ్, చిరునామా : ఇం.నెం. 6-161, టవర్స్ కాలనీ, పద్మావతి నగర్, ఖానాపూర్, మస్జిద్ దగ్గర అదిలాబాద్, తెలంగాణ-504203, మరియు సర్వే నెం.114/ఎ, ప్లాట్ నెం.లు : 10, 11, 12, 13, షాప్ నెం.5-16/10, 5-16/11, 5-16/12, 5-16/13 "ఎఎంకె కాంప్లెక్స్" ఖానాపూర్ టౌన్, ఖానాపూర్ మండలం, నిర్మల్ జిల్లా, అదిలాబాద్ -504203. | తేది: 16.05.2025 నాటికి రూ. 51,57,208/- (రూపాయలు యాభై ఒక్క లక్షల యాభై ఏడు వేల రెండు వందల ఎనిమిది మాత్రమే) | **షెడ్యూల్-1 :** నిర్మల్ జిల్లా, ఖానాపూర్ పట్టణం వద్ద గల సర్వే నెం.114/బిలో ఉన్న 40.00 చ.గ.ల లేదా 33.44 చ.మీ.ల విస్తీర్ణం ఖాళీ ప్లాట్ నెం.12 & 13 యావదాస్తి. **సరిహద్దులు : తూర్పు :** 20' రోడ్, **పడమర :** ఆకుల వీరన్న ఇం.నెం.5-16, **ఉత్తరం :** ప్లాట్ నెం.11, **దక్షిణం :**ప్లాట్ నెం.14. **షెడ్యూల్-2 :** నిర్మల్ జిల్లా, ఖానాపూర్ పట్టణం వద్ద గల సర్వే నెం.114/బిలో ఉన్న 40.00 చ.గ.ల లేదా 33.44 చ.మీ.ల విస్తీర్ణం ఖాళీ ప్లాట్ నెం.10 & 11 యావదాస్తి. **సరిహద్దులు : తూర్పు :** 20' రోడ్, **పడమర :** ఆకుల వీరన్న ఇం.నెం.5-16, **ఉత్తరం :** ప్లాట్ నెం.9, **దక్షిణం :** ప్లాట్ నెం.12. | నిర్మాణాత్మక స్వాధీనం | రూ.71,86,500/- (రూపాయలు డెబ్బై ఒక్క లక్షల ఎనభై ఆరు వేల ఐదు వందల ఆరు మాత్రమే)<br>రూ.7,18,650/- (రూపాయలు ఏడు లక్షల పద్దెనిమిది వేల ఆరు వందల యాభై మాత్రమే) | 24.12.2025న మ. 02.00 గం॥ల నుండి సా.04.00 గం॥ల వరకు (టెండరు డాక్యుమెంటు నిబంధనల ప్రకారం ప్రతి 5 ని॥లకు ఒకసారి ఆటోమెటిక్ పొడిగింపులతో) |
| తనిఖీ తేది & సమయం : 22.12.2025న ఉ.11.00 గం.ల నుండి సా.4.00 గం.ల మధ్యన | | | కనీస బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/- | | | |
| పాల్గొనుటకు బిడ్/ బయానా/ దరఖాస్తు కొరకు అభ్యర్థన పత్రము దాఖలుకు ఆఖరి తేది: 23.12.2025న సా.05.00 గం॥ల వరకు. | | | | | | |

* చెల్లింపు తేది మరియు/ లేదా అది వసూలు అయ్యే తేదీ వరకు లెక్కించే విధంగా రుణ ఒప్పందం నిబంధనల ప్రకారం వర్తించు విధంగా తదుపరి వడ్డీ, అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు మొ॥గు॥ వాటితో పాటు. ఆస్తి తనిఖీకి సంబంధించిన ఏదేని సహాయం కొరకు లేదా బిడ్డు డాక్యుమెంట్ పొందేందుకు మరియు ఏవేని ఇతర విచారణల కొరకు **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** యొక్క అధికారులు 1) శ్రీ విక్రమ్ రెడ్డి ఈరుపాక, మొబైల్ నెం.**9291506151**, ఇ-మెయిల్ ఐడి: **vikramre@chola.murugappa.com** /శ్రీ మొహమ్మద్ ఇమ్రాన్, ఇ-మెయిల్ ఐడి: **mohammed-imrana@chola.murugappa.com** మొబైల్ నెం.**9640992929**, నెం.2) శ్రీ మారం శ్రీనివాస్, సంప్రదించు నెం.**9618237560** మరియు ఇ-మెయిల్ : **maramsrinivas@chola.murugappa.com**/ శ్రీమతి కోమల్ శర్మ, మొబైల్ నెం.**8870464652** వారిని సంప్రదించవలెను. **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారికి తెలిసినంత వరకు లేదా సమాచారం మేరకు పైన తెలిపిన స్థిరాస్తులు/ సెక్యూర్డ్ ఆస్తులపై తాకట్టు రుణభారములు లేవు.

సం/-
తేది: 03.12.2025 అధీకృత అధికారి
ప్రదేశం: రంగారెడ్డి, నిర్మల్, తెలంగాణ చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరఫున



HDFC BANK

## హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్

బ్రాంచ్: నెం. 3-6-310, హైదర్‌గూడ రోడ్, బషీర్‌బాగ్, హైదరాబాద్-500029.
టెలీ: 18002100018 / 040-66588491, CIN L65920MH1994PLC080618 వెబ్‌సైట్: www.hdfcbank.com

### డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్సియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్-2002 (చట్టము) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడే సెక్షన్-13(2) క్రింద

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్సియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచు **హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్** (తేది: 17 మార్చి, 2023 నాటి గౌ॥ ఎన్‌సిఎల్‌టి-ముంబయి వారి ఉత్తర్వు ద్వారా ఆమోదం పొందిన విలీన పథకం క్రింద **హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో** పూర్వపు హెచ్‌డిఎఫ్‌సి లిమిటెడ్ వారు విలీనమైనారు) **(హెచ్‌డిఎఫ్‌సి)** యొక్క అధీకృత అధికారి అయిన క్రింది సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారము క్రింద తెలియజేసినట్లు సంబంధిత నోటీసు/లుల తేది నుండి 60 రోజులలోగా సంబంధిత డిమాండ్ నోటీసు/లలలో తెలిపిన బకాయి మొత్తమును తిరిగి చెల్లించమని దిగువ తెలిపిన రుణగ్రహీత(లు)/చట్టబద్ధవారసుడు(లు)/ చట్టబద్ధ ప్రతినిధి (లు) లను కోరడమైనది. వివరములు ఈ క్రింది విధముగా తెలియజేయడమైనది. ఈ క్రింది సంతకందారు సదరు రుణగ్రహీత(లు)/చట్టబద్ధవారసుడు(లు)/ చట్టబద్ధ ప్రతినిధి (లు) తెలియబర్చిన ఆఖరి చిరునామాల యొక్క ప్రాంగణంలో ఈ నోటీసులను అతికించడమైనది. అంతేగాక సదరు నోటీసుల కాపీలు ఈ క్రింది సంతకందారు వద్ద లభ్యమగును మరియు రుణగ్రహీత(లు)/చట్టబద్ధవారసుడు(లు)/ చట్టబద్ధ ప్రతినిధి (లు) సంబంధిత సదరు కాపీలు కావల్సిన వారు ఈ క్రింది సంతకందారు నుండి ఏదైనా పని దినములలో కార్యాలయ పని వేళలయందు పొందవచ్చును.

ఇందుకు సంబంధించి సదరు రుణగ్రహీత(లు) అమలు చేయబడిన రుణ ఒప్పందము మరియు ఇతర డాక్యుమెంట్లు/వ్రాసిన దాని ప్రకారము ఏవైనా ఉన్నచో వీటితో చదువబడే బకాయి మొత్తము చెల్లింపు తేదీ మరియు/లేదా రాబట్టుకొను వరకు కాలమ్ (సి) నందు దిగువ తెలియజేయబడిన సంబంధిత తేదీల నుండి సదరు డిమాండ్ నోటీసులలో వివరించబడిన ప్రకారము సాలుకు తదుపరి వడ్డీతో సహా వారి సంబంధిత పేర్లతో క్రింద తెలియజేయబడిన మొత్తములను ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోపుగా **హెచ్‌డిఎఫ్‌సికి** చెల్లించవల్సిందిగా సదరు రుణగ్రహీత(లు)/చట్టబద్ధవారసుడు(లు)/ చట్టబద్ధ ప్రతినిధి (లు) కు మరొక పర్యాయము ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది. సదరు రుణగ్రహీత(లు)చే వరుసగా **హెచ్‌డిఎఫ్‌సికి** దిగువ సెక్యూర్డ్ చేయబడిన ఆస్తి(లు) రుణం తిరిగి చెల్లించుటకు తగిన విధంగా సెక్యూరిటీగా తనఖా పెట్టబడినవి.

మీ సెక్యూర్డ్ ఆస్తి/లను విడిపించుటలో లభ్యతనందు గల సమయమునకు సంబంధించి చట్టము యొక్క సెక్షన్ 13 నందలి ఉపసెక్షన్ (8) నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీత(లు)/చట్టబద్ధవారసుడు(లు)/ చట్టబద్ధ ప్రతినిధి (లు) దృష్టికి తేవడమైనది.

| క్ర సం. | రుణగ్రహీత(లు) పేరు | మొత్తము రావలసిన బకాయిలు | డిమాండ్ నోటీసు తేదీ | సెక్యూర్డ్ ఆస్తి(లు)/ స్థిరాస్తి(లు) యొక్క వివరణ |
|---|---|---|---|---|
| (a) | (b) | (C) | (d) | (e) |
| 1 | శ్రీ పరిగటి సత్యనారాయణ (రుణగ్రహీత) శ్రీ పరిగటి గంగా భవాని (సహ-రుణగ్రహీత) | 31-ఆగస్టు-2025* నాటికి బకాయి రూ. 1,05,01,829/- (రూపాయలు ఒక కోటి ఐదు లక్షల ఒక వెయ్యి ఎనిమిది వందల ఇరవై తొమ్మిది మాత్రమే) | 07-నవంబర్ -2025 | మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, జాయింట్ సబ్-రిజిస్ట్రార్-II, మల్కాజిగిరి & జిల్లా రిజిస్ట్రార్ అధికారం క్రింద, మేడ్చల్-మల్కాజిగిరి & జిల్లా రిజిస్ట్రార్, మల్కాజిగిరి సర్కిల్ మరియు మండలం GHMC క్రింద నేరేడ్‌మెట్, రాంబ్రహ్మనగర్ వద్ద 2500.00 చదరపు అడుగులు RCC ప్లింత్ ఏరియా (గ్రౌండ్ ఫ్లోర్ 1100 చ.అ.లు ఫస్ట్ ఫ్లోర్ 1100 చ.అ.లు సెకండ్ ఫ్లోర్ 300 చ.అ.లు) (మొత్తం 299.00 చ.గజాలలో) 130.00 చ.గజాలు లేదా 108.68 చ.మీటర్ల విస్తీర్ణంలో, సర్వే నెం. 122 లోని ప్లాట్ నెం. 1 & 2 లో భాగంలో నివాసిత ఇం.నెం. 27-64/2 (PTIN నెం. 1170666950) (పాత నెం. 27-1/2) గల పడమర భాగం యావత్తు. **సరిహద్దులు : ఉత్తరం:** 25'-0" వెడల్పు రోడ్డు, **దక్షిణం:** ప్లాట్ నెం. 8, **తూర్పు:** ప్లాట్ నెం. 1లో భాగం, **పడమర:** పొరుగువారి ప్లాట్ |
| 2 | శ్రీ రాయపూడి కిషోర్ బాబు (రుణగ్రహీత) | 31-ఆగస్టు-2025* నాటికి బకాయి రూ. 32,45,964/- (రూపాయలు ముప్పై రెండు లక్షల నలభై ఐదు వేల తొమ్మిది వందల అరవై నాలుగు మాత్రమే) | 07-నవంబర్ -2025 | బడంగ్‌పేట్ నగరపంచాయతీ పరిధిలో, రంగారెడ్డి జిల్లా, బాలాపూర్ మండలం గుర్రంగూడ-శివారు, నాదర్గుల్ గ్రామములోని సర్వే నెం. 116 లో ఉన్న, 1150 చదరపు అడుగుల R.C.C. రూఫ్ ప్లింత్ ఏరియాతో, మొత్తం 137 చ.గజాలు లేదా 114.54 చ.మీటర్ల విస్తీర్ణం గల ప్లాట్ నెం. 44 పై గృహము ఆవరణము యావత్తు. **సరిహద్దులు : ఉత్తరం:** ప్లాట్ నెం. 44 ఉత్తర భాగం, **దక్షిణం:** ప్లాట్ నెం. 45, **తూర్పు:** ప్లాట్ నెం. 28, **పడమర:** 25' వెడల్పు రోడ్ |
| 3 | శ్రీమతి గదు శివ కుమారి (రుణగ్రహీత) | 31-ఆగస్టు-2025* నాటికి బకాయి రూ. 48,27,194/- (రూపాయలు నలభై ఎనిమిది లక్షల ఇరవై ఏడు వేల నూట తొంభై నాలుగు మాత్రమే) | 07-నవంబర్ -2025 | కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని కోదాడ మండలం సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం మరియు నల్గొండ జిల్లా రిజిస్ట్రార్ అధికారంలో ఉన్న, బ్లాక్ నెం. 374/E M.L 4వ అంశంలో ప్లాట్ నెం. 97లో ఉత్తర భాగములో గల 266.66 చ.గజాల ఖాళీ భూమిలో 167.2 చ.మీటర్లకు సమానమైన 200 చ.మీ.ల విక్రయయోగ్య విస్తీర్ణం గల ఆస్తి యావత్తు. **సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెం. 96 స్థలం, **దక్షిణం:** ప్లాట్ నెం. 97 లో మిగిలిన స్థలం, **తూర్పు:** ప్లాట్ నెం. 94 స్థలం, **పడమర:** 24 అడుగుల వెడల్పు మున్సిపాలిటీ రోడ్. |
| 4 | శ్రీ అనుముల సంతోష్ కుమార్ (రుణగ్రహీత) | 30-సెప్టెంబర్-2025* నాటికి బకాయి రూ. 41,11,832/- (రూపాయలు నలభై ఒక లక్షల పదకొండు వేల ఎనిమిది వందల ముప్పై రెండు మాత్రమే) | 07-నవంబర్ -2025 | గాంధీ నగర్, నల్గొండ టౌన్‌లో నివాస జోన్ లోని సర్వే నం. 1256లో గల హౌస్ నెం. 6-3-662 నిర్మిత గృహములో, ఆమోదిత ప్రణాళిక ప్రకారం మొత్తం 180.00 చ.గజాలు (150.50 చ.మీటర్లు) విస్తీర్ణంతో, గ్రౌండ్ ఫ్లోర్ బిల్ట్-అప్ ఏరియా 600.00 చ.అడుగులు మరియు ఫస్ట్ ఫ్లోర్ బిల్ట్-అప్ ఏరియా 500.00 చ.అడుగులు, R.C.C. రూఫ్ కలిగిన ఆస్తి యావత్తు. **సరిహద్దులు: ఉత్తరం:** జి.మోహన్ రెడ్డి ప్లాట్ ఇం.నెం. 6-3-662/5/1, **దక్షిణం:** స్వరూప నాగరాణి ఇల్లు, **తూర్పు:** సర్వే నం.1256లో ఇతరుల స్థలం, **పడమర:** 20'-0" వెడల్పు అంతర్గత రోడ్. |
| 5 | శ్రీ మల్లయ్య లచ్చయ్య మంగ (రుణగ్రహీత) | 30-సెప్టెంబర్-2025* నాటికి బకాయి రూ.7,43,712/- (రూపాయలు ఏడు లక్షల నలభై మూడు వేల ఏడు వందల పన్నెండు మాత్రమే) | 07-నవంబర్ -2025 | పీర్జాదిగూడ గ్రామం మరియు గ్రామపంచాయతీ పరిధిలో, ఘట్‌కేసర్ మండలం, రంగారెడ్డి జిల్లా ప్రాంతంలో సర్వే నెం.152లో గల ప్లాట్ నెం.34 ఉత్తర భాగంపై నిర్మితమైన హౌస్ నెం.20-10/2, మొత్తం 116.66 చ.గజాలు లేదా 97.52 చ.మీటర్ల విస్తీర్ణం గల ఈ ఆస్తి యావత్తు. **సరిహద్దులు: ఉత్తరం:** 25' వెడల్పు రోడ్డు, **దక్షిణం:** ప్లాట్ నెం. 34 దక్షిణ భాగం, **తూర్పు:** ప్లాట్ నెం. 41, **పడమర:** 20' వెడల్పు రోడ్డు. |
| 6 | శ్రీ శేఖర్ చల్లపల్లి (రుణగ్రహీత) | 30-సెప్టెంబర్-2025* నాటికి బకాయి రూ.65,68,686/- (రూపాయలు అరవై ఐదు లక్షల అరవై ఎనిమిది వేల ఆరు వందల ఎనభై ఆరు మాత్రమే) | 07-నవంబర్ -2025 | నల్గొండ టౌన్‌లో శాంతి నగర్ సమీపం, గొల్లగూడ ప్రాంతంలో గల సర్వే నంబర్లు 478 & 479లో, ఇన్‌వార్డ్ నెం.5 మరియు బ్లాక్ నెం.11 పరిధిలోని ఓపెన్ ప్లాట్ నెం.8 మరియు ప్లాట్ నెం.7లో భాగమై, మొత్తం 320.00 చ.గజాలు - 267.56 చ.మీటర్లు విస్తీర్ణం గల ఈ ఆస్తి యావత్తు. **సరిహద్దులు: ఉత్తరం:** ప్రతిపాదిత 26 అడుగుల వెడల్పు రోడ్, **దక్షిణం:** ప్లాట్ నెం.10, **తూర్పు:** ప్రతిపాదిత 30 అడుగుల వెడల్పు రోడ్, **పడమర:** ప్లాట్ నెం.7 లో భాగం. |
| 7 | శ్రీ రాయల వంశీ కృష్ణ (రుణగ్రహీత) | 30-సెప్టెంబర్-2025* నాటికి బకాయి రూ. 38.92.928/- (రూపాయలు ముప్పై ఎనిమిది లక్షల తొంభై రెండు వేల తొమ్మిది వందల ఇరవై ఎనిమిది మాత్రమే) | 17-నవంబర్ -2025 | నల్గొండలోని శాంతి నగర్ కాలనీ రెసిడెన్షియల్ జోన్ పరిధిలో సర్వే నెం.98లో, వార్డ్ నెం.5 బ్లాక్ నెం.11లో గల ఓపెన్ హౌస్ ప్లాట్ నెం.35 ఉత్తర భాగంపై, మున్సిపల్ నంబర్ ఇంకా కేటాయించని, ఆమోదిత ప్రణాళిక ప్రకారం మొత్తం 125.00 చ.గజాలు (104.51 చ.మీటర్లు) విస్తీర్ణం మరియు 664.24 చ.అడుగుల R.C.C. ప్లింత్ ఏరియాతో నూతనంగా నిర్మితమైన ఈ గృహము యావత్తు. **సరిహద్దులు: ఉత్తరం:** బి. యాదలక్ష్మి ప్లాట్ నెం.34, **దక్షిణం:** ప్లాట్ నెం.35 మిగిలిన భాగం, **తూర్పు:** 30'-0 వెడల్పు రోడ్, **పడమర:** టి. చంద్రకళ గారి ప్లాట్. |
| 8 | శ్రీ కదలి కిరణ్ కుమార్ రుణగ్రహీత) శ్రీ కె. వెంకట్ రావు (సహ-రుణగ్రహీత) | 30-సెప్టెంబర్-2025* నాటికి బకాయి రూ. 14,59,974/- (రూపాయలు పద్నాలుగు లక్షల యాభై తొమ్మిది వేల తొమ్మిది వందల డెబ్బై నాలుగు మాత్రమే) | 17-నవంబర్ -2025 | తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, GHMC పరిమితుల్లో, కుత్బుల్లాపూర్ మండలం సర్కిల్, జీడిమెట్ల గ్రామం, జయరాం నగర్, రుక్మిణి ఎస్టేట్‌లోని సర్వే నెం.214/A భాగములోని ప్లాట్ నెం.20 21లో గల శ్రీ సాయి బాలాజీ రెసిడెన్సీ భవనంలోని నాలుగవ అంతస్తులో ఫ్లాట్ నెం.402, ప్లింత్ ఏరియా 960.0 చ.అడుగులు (సామాన్య ప్రాంతం కారు పార్కింగ్‌ను కలుపుకుని), మొత్తం 534.0 చ.గజాలలో 41.0 చ.గజాల అవిభాజ్య వాటా కలిగిన ఈ ఆస్తి యావత్తు. **సరిహద్దులు: ఉత్తరం:** ఖాళీ ప్రదేశం, **దక్షిణం:** ఫ్లాట్ నెం.403, **తూర్పు:** కారిడార్, **పడమర:** ఖాళీ ప్రదేశం. |
| 9 | శ్రీ పసుమర్తి సాయి సుకుమార్ (రుణగ్రహీత) శ్రీ పసుమర్తి శ్రీనివాసరావు (సహ-రుణగ్రహీత) | 30-సెప్టెంబర్-2025* నాటికి బకాయి రూ. 36,10,513/- (రూపాయలు ముప్పై ఆరు లక్షల పది వేల ఐదు వందల పదమూడు మాత్రమే) | 17-నవంబర్ -2025 | ఖమ్మం కార్పొరేషన్ పరిమితులలో, ఖమ్మం షహర్, శ్రీనివాస నగర్, సర్వే నెం.366 మరియు 367లోని ప్లాట్ నెం. 17 & 18లో గల రాయల్ అవెన్యూ అనే ఖమ్మం రెవెన్యూ ప్రాంగణంలో, మున్సిపల్ హౌస్ నెం. 4-2-151/R/302/A/1 (PTIN నెం.1106071886) గల, R.C.C. పిలర్స్ మరియు రూఫ్ కలిగిన నిర్మిత రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం.302, మూడవ అంతస్తులో, బిల్ట్-అప్ ఏరియా 1258.00 చ.అడుగులు, స్టిల్ట్ ఫ్లోర్లో కారు పార్కింగ్ 80.00 చ.అడుగులు, మొత్తం 1000.00 చ.గజాలలో 50.00 చ.గజాలు = 41.80 చ.మీటర్లు విస్తీర్ణం గల అవిభాజ్య వాటా కలిగిన యావత్తు. **సరిహద్దులు: తూర్పు:** కారిడార్, **పడమర:** ఖాళీ ప్రదేశం, **ఉత్తరం:** ఖాళీ ప్రదేశం, **దక్షిణం:** మెట్లు & ఖాళీ ప్రదేశం. |
| 10 | శ్రీ రాజమల్లు గెడ్డపు (రుణగ్రహీత) | 30-సెప్టెంబర్-2025* నాటికి బకాయి రూ.14,11,547/- (రూపాయలు పద్నాలుగు లక్షల పదకొండు వేల ఐదు వందల నలభై ఏడు మాత్రమే) | 17-నవంబర్ -2025 | కీసర మండలం, రంగారెడ్డి జిల్లా, నాచారం గ్రామం నాగారం గ్రామపంచాయతీ పరిధిలో, కమల బాయి కాలనీ, బ్లాక్-బిలో గల సర్వే నెం.187, 188 & 189లోని ప్లాట్ నెం.04 భాగంలో, మొత్తం 165.66 చ.గజాలు లేదా 138.99 చ.మీటర్లు (మొత్తం 392.00 చ.గజాలు లేదా 327.71 చ.మీటర్లలో), R.C.C. పిలర్స్ పై 1200.00 చ.అడుగుల సూపర్ బిల్ట్-అప్ ఏరియాతో నిర్మిత స్వతంత్ర నివాస గృహము యావత్తు. **సరిహద్దులు : ఉత్తరం:** 30'-0 వెడల్పు రోడ్డు, **దక్షిణం:** ప్లాట్ నెం.04 భాగం, **తూర్పు:** ప్లాట్ నెం.04 భాగం, **పడమర:** ప్లాట్ నెం.03. |
| 11 | శ్రీ శ్రీపతి యాదయ్య (రుణగ్రహీత) | 30-సెప్టెంబర్-2025* నాటికి బకాయి రూ. 31,64,644/- (రూపాయలు ముప్పై ఒక లక్షల అరవై నాలుగు వేల ఆరు వందల నలభై నాలుగు మాత్రమే) | 17-నవంబర్ -2025 | నల్గొండ టౌన్, తిరుమలనగర్, వార్డ్ నెం.6, బ్లాక్ నెం.2లో, రెసిడెన్షియల్ జోన్ లోని సర్వే నెం.1494లో గల ప్లాట్ నెం.24 ఓపెన్ హౌస్, ఆమోదిత ప్రణాళిక ప్రకారం మొత్తం 200.00 చ.గజాలు = 167.22 చ.మీటర్లు విస్తీర్ణం గల ఈ ఆస్తి యావత్తు. **సరిహద్దులు: ఉత్తరం:** 25'-0 వెడల్పు రోడ్, **దక్షిణం:** ప్లాట్ నెం.23, **తూర్పు:** ప్లాట్ నెం.26, **పడమర:** ప్లాట్ నెం.21 . |
| 12 | శ్రీ అహ్మద్ అబ్రార్ (రుణగ్రహీత) శ్రీమతి బజాజ్ బేగం (సహ-రుణగ్రహీత) | 30-సెప్టెంబర్-2025* నాటికి బకాయి రూ.50,56,427/- (రూపాయలు యాభై లక్షల యాభై ఆరు వేల నాలుగు వందల ఇరవై ఏడు మాత్రమే) | 17-నవంబర్ -2025 | ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో, ఖమ్మం నగరం, డివిజన్ 57, విజయనగర్ కాలనీ, సర్వే నెం.294లో, ఖమ్మం మండలం, ఖమ్మం జిల్లా, ఖానాపురం హవేలీ గ్రామంలో గల, మొత్తం 865.88 చ.గజాలు లేదా 723.98 చ.మీటర్ల విస్తీర్ణం గల ప్లాట్ నెం.10 భాగం, 11& 12 కలిగిన ఈ ఆస్తి యావత్తు. **సరిహద్దులు : ఉత్తరం:** ప్లాట్ నెం.10 భాగం, **దక్షిణం:** పొరుగువారి ప్లాట్, **తూర్పు:** 30 అడుగుల వెడల్పు రోడ్, **పడమర:** పొరుగువారి ప్లాట్, |
| 13 | శ్రీ కలివేటి రవి (రుణగ్రహీత) శ్రీమతి పడిగ లలిత (సహ-రుణగ్రహీత) | 30-సెప్టెంబర్-2025* నాటికి బకాయి రూ.49,09,885/- (రూపాయలు నలభై తొమ్మిది లక్షల తొమ్మిది వేల ఎనిమిది వందల ఎనభై ఐదు మాత్రమే) | 17-నవంబర్ -2025 | ఖమ్మం జిల్లా, ఖమ్మం నగరం, ఖమ్మం అర్బన్ రెవెన్యూ మండల, ఖమ్మం సిటీ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, సర్వే నెం.468, మింజుమాలె, హౌస్ నెం.5-2-248/G/12/A సమీపంలో, రెసిడెన్షియల్ హౌస్ ప్లాట్ నెం.25 భాగం విస్తీర్ణం: 32.84 చ.గజాలు మరియు ప్లాట్ నెం.26 విస్తీర్ణం: 133.00 చ.గజాలు, మొత్తం 165.84 చ.గజాలు = 138.65 చ.మీటర్లు విస్తీర్ణం కలిగిన ఈ ఆస్తి యావత్తు. **సరిహద్దులు: ఉత్తరం:** 30'-0 వెడల్పు రోడ్, **పడమర:** బందరు సత్యనారాయణ వారి ప్లాట్ నెం.21 & 22 భాగం, **ఉత్తరం:** పోసాని రమేష్ & నల్లపు కరుణాకర్ ప్లాట్, **దక్షిణం:** కొలిపాక శ్యామల ప్లాట్ నెం.25 భాగం. |
| 14 | శ్రీ సిరిగె చంద్రశేఖర్ (రుణగ్రహీత) | 31-ఆగస్టు-2025* నాటికి బకాయి రూ.58,52,696/- (రూపాయలు యాభై ఎనిమిది లక్షల యాభై రెండు వేల ఆరు వందల తొంభై ఆరు మాత్రమే) | 17-నవంబర్ -2025 | మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, గతం లో మల్కాజిగిరి మండలం, కొత్తగా ఏర్పడిన అల్వాల్ మండలం, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, అల్వాల్ సర్కిల్, కానాజీగూడ హౌసింగ్ కాలనీ, ఓల్డ్ అల్వాల్, అల్వాల్ గ్రామంలో, సర్వే నెం.20 22లోని ప్లాట్ నెం.183/5 దక్షిణ భాగంపై నిర్మిత రెసిడెన్షియల్ హౌస్ నెం.5-431/22/183/5 భాగం, మొత్తం 112.2 చ.గజాలు లేదా 93.79 చ.మీటర్లు విస్తీర్ణంతో, గ్రౌండ్ ఫ్లోర్ బిల్ట్-అప్ ఏరియా 800.00 చ.అడుగులు, ఫస్ట్ ఫ్లోర్ బిల్ట్-అప్ ఏరియా 800.00 చ.అడుగులు, మొత్తం బిల్ట్-అప్ ఏరియా 1600.00 చ.అడుగులు కలిగిన ఈ ఆస్తి యావత్తు. **సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెం.183/5 ఉత్తర భాగం, **దక్షిణం:** 22'-0 వెడల్పు రోడ్, **తూర్పు:** ప్లాట్ నెం.183/4 భాగం, **పడమర:** 25'-0 వెడల్పు రోడ్ . |

*సాలుకు 18% చొప్పున వర్తించు భవిష్య వడ్డీతో, అనుషంగిక ఖర్చులు, ధరలు మరియు ఛార్జీలు మొదలగునవి నేటి వరకు చెల్లింపు తేది మరియు/లేదా తీరేవరకు చెల్లించవలెను.

సదరు రుణగ్రహీతలు ఒకవేళ **హెచ్‌డిఎఫ్‌సికి** పైన తెలిపిన మొత్తమును చెల్లించుటలో విఫలమైనట్లయితే అప్పుడు **హెచ్‌డిఎఫ్‌సి** వారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద వర్తించు రూల్స్ ప్రకారము సదరు రుణగ్రహీత(లు)/చట్టబద్ధవారసుడు(లు)/ చట్టబద్ధ ప్రతినిధి (లు) వారి స్వంత బాధ్యతపై ధరలతో కూడిన పర్యవసానముతో పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తి(లు)/స్థిరాస్తి(లు)పై ముందుకు సాగెదరు.

కావున సదరు రుణగ్రహీత(లు)/చట్టబద్ధవారసుడు(లు)/ చట్టబద్ధ ప్రతినిధి (లు) వారు సదరు చట్టం క్రింద పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తి(లు)/స్థిరాస్తి(లు) **హెచ్‌డిఎఫ్‌సి** వారి ముందస్తు వ్రాత పూర్వక అనుమతి లేకుండా ఏవిధమైన అమ్మకము లేదా లీజు లేదా మరే ఇతర విధమైన బదిలీలు చేయుటకు నిషేధించడమైనది. ఎవరైనా వ్యక్తి సదరు చట్టము లేదా రూల్స్‌ను ఉల్లంఘించినట్లయితే అట్టివారు చట్టంలోని తెలిపిన రూల్స్ ప్రకారము కారాగారము మరియు/లేదా జరిమానాకు శిక్షార్హులు.

తేది: 03-డిసెంబర్-2025 హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తరఫున
ప్రదేశం: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి
రిజిస్టర్డ్ కార్యాలయం: హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ హౌస్, సేనాపతి బాపట్ మార్గ్, లోయర్ పరేల్ (వెస్ట్), ముంబయి-400020


# మేడారం జాతరకు వేగవంతంగా విద్యుత్ సరఫరా ఏర్పాట్లు

**జంపన్న వాగు వద్ద మొదటిసారిగా 6 టవర్‌ల నిర్మాణం**
**సమ్మక్క-సారలమ్మ గద్దెల వద్ద కవర్డ్ కండక్టర్ ఏర్పాటు**
**ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** ప్రతి రెండు సంవత్సరాలకు లక్షలాది భక్తులు తరలివచ్చే మేడారం కుంభమేళా జాతరకు యుద్ధప్రాతిపదికన విద్యుత్ సరఫం ఏర్పాట్లు జరుగుతు న్నాయని ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి తెలిపారు. బుధవా రం ములుగు సర్కిల్ పరిధిలోని మేడారం 33/11 కెవి సబ్‌స్టేషన్ వద్ద అధికారులు, కాంట్రాక్ట్ ఏజెన్సీలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు 8 కిలోమీటర్ల మేర కవర్డ్ కండక్టర్ పనులు పూర్తి కాగా, భక్తుల రద్దీ పెరిగే సందర్భంలో విద్యుత్ లోపాలు లేకుండా ఉండేందుకు 70 కొత్త ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా 25 కిలోమీ టర్ల మేర లైన్ పనులు పూర్తి అయినట్టు వెల్లడించారు. మిగిలిన పనుల ను ఈ నెల 20లోపు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నాణ్యతలో ఎలాంటి రాజీపడవద్దని, భక్తులకు సమస్యలు లేకుండా ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని సూచిం చారు. అదనంగా సమ్మక్క సబ్‌స్టేషన్‌లో 5 ఎంవిఏ పవర్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు జరుగుతోందని, విద్యుత్ అంతరాయం లేకుండా ఉండటానికి జం పన్న వాగు వద్ద 6 టవర్ పోల్స్ నిర్మాణం చేపట్ట గా, అందులో 4 టవర్లు ఇప్పటికే పూర్తయ్యాయని తెలిపారు. కొత్తగా నిర్మాణంలో ఉన్న 33/11 కెవి నార్లాపూర్ సబ్‌స్టేషన్‌ను ప్రత్యక్షంగా పరిశీలించి, పనుల పురోగతిని సమీక్షించారు. ఈ నెలాఖరులోపు పూర్తి చేయాలని ఏజెన్సీలను ఆదేశించారు. పస్రా సెక్షన్ ఆఫీస్‌లో నిర్మిస్తున్న కంట్రోల్ రూం, డ్యూటీ రూం పనులను స్వయంగా పర్యవేక్షిం చారు. అలాగే గట్టమ్మ ఆలయం వద్ద నిర్మిస్తున్న 33/11 కెవి కొత్త సబ్‌స్టేషన్ కూడా జాతర సమయానికి తప్పకుండా ప్రారం భం కావాలని సూచించారు. లక్షలాది భక్తులు వచ్చే ఈ జాతరలో ఎటువంటి విద్యుత్ సమస్యలు రాకుండా ముందుగానే అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని, జాతర విజయవంతం కావడానికి విద్యుత్ శాఖ కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు . ప్రతి పని నాణ్యతతో, సమయానికి పూర్తి కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు ఎస్ఈ ఆనందం, డి.ఈ లు సదానందం, పురుషోత్తం, ఏడీఈలు రాజేష్, వేణుగోపాల్, సందీప్ పాటిల్ ఈఈ సివిల్ వెంకట్ రామ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఇల్లు, అక్రిడేషన్, హెల్త్ కార్డు మాటలు కాదు.. హామీలు అమలు కావాలి

**మహాధర్నాలో నిర్మల్ జిల్లా జర్నలిస్టు నాయకుల గర్జన**



**నిర్మల్ ప్రతినిధి, డిసెంబర్4 (నినాదం) :** తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే/ఐజేయు) ఆధ్వర్యంలో గురువారం హైద రాబాదులోని సమాచార శాఖ కార్యాలయం వద్ద నిర్వహించిన మహాధర్నా ఉద్యమంలో నిర్మల్ జిల్లా జర్నలిస్టులు ఏకమై, తమ హక్కుల సాధన కోసం గట్టిగా స్వరం వినిపించారు. ప్రభుత్వ హామీలు ఏళ్ల తరబడి అమలుకాకపో తుండటంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తమైంది. మహాధర్నాకు నిర్మల్ జిల్లా నుండి జాతీయ కార్యవర్గ సభ్యులు రాజశేఖర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రమోద్, నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకగారి భూమయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు హన్మండ్లు తదితరులు పాల్గొని పోరాటానికి బలం చేకూర్చారు. ప్రింట్, ఎలక్ట్రానిక్, ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై నినాదాలతో వేదికను మార్మోగించారు. జర్నలిస్టుల కోసం ప్రభుత్వం ప్రకటించిన ఇళ్ల స్థలాల మంజూరీ, అక్రిడేషన్ కార్డుల జారీ, హెల్త్ కార్డుల పంపిణీ వంటి కీలక హామీలు ఇప్పటికీ అమలు కాకపోవడం ఆగ్రహం రేపుతోందని నాయకులు మండిపడ్డారు. కేవలం మాటలు, ప్రకటనలు కాకుండా,కనిపించే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. "జర్నలిస్టులు ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకొస్తారు. కానీ వారికే కనీస భద్రత, గౌరవం, ఆరోగ్య సదు పాయం లేకపోవడం దురదృష్టకరం. వాగ్దానాలు కాదు ..ఇక చర్యలు కావాలి" అని నాయకులు గట్టిగా హెచ్చరించారు. జర్నలిస్టుల సంక్షేమాన్ని నిర్లక్ష్యం చేస్తే, రాష్ట్రం మొత్తం ఉద్యమంతో ఉప్పొంగేలా చేయడానికి టీయూ డబ్ల్యూజే సిద్ధంగా ఉందని వారు స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యానికి నాలుగో స్థంభం అయిన మీడియాను ప్రభుత్వం తక్కువగా అంచనా వేయకూడదని హెచ్చరిక చేశారు.

# మైక్రో అబ్జర్వర్లు తమ విధులను పకడ్బందీగా నిర్వహించాలి

**గ్రామపంచాయతీ ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకులు ఆయేషా మస్రత్ ఖానం**

**నిర్మల్ ప్రతినిధి, డిసెంబర్3 (నినాదం):** సూక్ష్మ పరిశీలకులు (మైక్రో అబ్జర్వర్లు) తమ ఎన్నికల విధులను పకడ్బందీగా నిర్వహించాలని గ్రామపం చాయతీ ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకులు ఆయేషా మస్రత్ ఖానం అన్నారు. బుధవారం మధ్యాహ్నం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో గ్రామపంచాయతీ ఎన్నిక విధుల్లో పాల్గొనబోయే సూక్ష్మ పరిశీలకులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనరల్ అబ్జర్వర్ ఆయేషా మస్రత్ ఖానం, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరిశీలకులు మాట్లాడుతూ, మైక్రో అబ్జర్వర్లుగా విధులు నిర్వహించబోయే అధికారులకు ముందుగానే సమాచారం అందించామని అన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులంతా పోస్టల్ బ్యాలెట్ ఓటు విధానాన్ని వినియోగించుకొని తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని అన్నారు. శిక్షకులు అందించిన సమాచారాన్ని తూచా తప్పకుండా పాటిస్తూ, ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వహించాలని వివరించారు.

**పంచాయతీ ఎన్నికల నిర్వహణలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకం:**
**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**

పంచాయతీ ఎన్నికల నిర్వహణలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. సూక్ష్మ పరిశీలకులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో భాగంగా





కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో భాగంగా, ఎన్నికకు ముందు, ఎన్నిక సమయంలో, ఎన్నిక తర్వాత, ఓట్ల లెక్కింపు సమయంలో అనుసరించాల్సిన విధివిధానాలపై అవగాహన కల్పించారు. సమయానుసారం ఓటింగ్ నమోదు వివరాలను పైఅధికారులకు ఎప్పటికప్పుడు అందజేయాలని అన్నారు. మైక్రో అబ్జర్వర్లకు అందించిన కరదీపికలను అనుసరించాలని చెప్పారు. ఎటువంటి సందేహాలు ఉన్న పై అధికారులను సంప్రదించాలని సూచించారు. రెండో దశలో భాగంగా మరోసారి సూక్ష్మ పరిశీలకులకు శిక్షణ అందిస్తామని అన్నారు. ఎన్నికల నిర్వహణలో నిర్దేశించిన అన్ని రిజిస్టర్లను పకడ్బందీగా నమోదు చేయాలని తెలిపారు. పలువురు శిక్షకులు మైక్రో అబ్జర్వర్లకు తమ ఎన్నికల విధులపై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో డిపిఓ శ్రీనివాస్, డీఈవో భోజన్న, ఎల్డీఎం రామ్ గోపాల్, శిక్షకులు, మైక్రో అబ్జర్వర్లు, పాల్గొన్నారు.

# దివ్యాంగుల దినోత్సవం



**కొత్తగూడెం, డిసెంబరు 3(నినాదం):** ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా లక్ష్మీదేవిపల్లి మండలంలో గల ఎం.పి.పి.ఎస్ ఇందిరా నగర్ కాలనీ స్కూల్ నందు ఘనంగా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి కృష్ణయ్య మాట్లాడుతూ.. దివ్యాంగులైన పిల్లలకు ప్రభుత్వం అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తుందని, వారికి కావల్సిన సదుపాయాలు సమకూరుస్తుందని వాటిని సద్వినియోగపరుచుకోవాలని కోరారు. భవిత పాఠశాలలో జరుగుతున్నటువంటి అన్ని కార్యక్రమాల్లో తల్లిదండ్రులు ఉత్సాహంతో పాల్గొనాలని సూచించారు. సభా అధ్యక్షత ఇందిరానగర్ కాలనీ హెచ్ఎం తిరుపతమ్మ మాట్లాడుతూ.. తమ పాఠశాల యందు స్పెషల్ చిల్డ్రన్స్ ఎంతో అభివృద్ధి చెందారని , వీరిని సర్వతోముఖాభివృద్ధి చెందించుటకు తమ పాఠశాల ఎంతగానో ప్రయత్నం చేయుచున్నదని తెలిపారు. అందుకు ఉదాహరణగా కొంతమంది విద్యార్థులను డిస్మి చేయడం జరిగినది. చాతకొండ స్కూల్ హెచ్ఎం మన్సూర్ మాట్లాడుతూ.. వికలాంగత శరీరానికి కానీ మనసుకు కాదని, మనము ఏది తలచుకుంటే అది చేయగలమని, అందుకు ఉదాహరణ నేనే అని చెప్పారు. స్పెషల్ ఎడ్యుకేటర్ సుమన్ మాట్లాడుతూ.. స్పీచ్ తెరపి, ఫిజియోథెరపీ వలన ఉపయోగాలను వివరిస్తూ భవిత సెంటర్ లో జరుగుతున్నటువంటి కార్యక్రమాలను వివరించారు. ఉపాధ్యాయులు నందిని , మురళి, ఐఈఆర్పిఎస్ జానకి, స్వప్న, దివ్యాంగ పిల్లలు తల్లిదండ్రులు పాల్గొన్నారు. దివ్యాంగ పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

## శ్రీకాంత్ చారి సేవలు మరవలేనివి



**పాలేరు డిసెంబర్, 03( నినాదం):** తెలంగాణ ఉద్యమకారుడు శ్రీకాంత్ చారీ సేవలు మరవలేనివి అని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ ప్రతినిధులు మాదాసు శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఉద్యమకారుడు శ్రీకాంత్ చారీ వర్ధంతి ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడాతు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం శ్రీకాంత్ చారీ అమరుడైయ్యారని పేర్కొన్నారు. ఉద్యమకారులను తెలంగాణ ప్రభుత్వం సముచిత స్థానంతో గౌరవించాలని సూచించారు. ఉద్యమకారుల సమస్యల పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. తెలంగాణ అమరవీరుల త్యాగాల ను ప్రభుత్వం గుర్తుంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల జేఏసీ ప్రతినిధులు గోపగాని శంకర్రావు. రాజేందర్. బెల్లంకొండ నాగేశ్వరరావు, తీగ రాములు,నాగమణి, యం.వెంకటేశ్వర్లు. కాకామాను మల్లికార్జునావు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో,డిసెంబర్ 03 (నినాదం):** దివ్యాంగులు ఎన్ని అడ్డంకులు ఉన్నా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం ఐడిఓసి కార్యాలయంలో మహిళా, శిశు, వయోవృద్ధుల దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అడిషనల్ సివిల్, న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్ అఖిల, ఎస్పి సంకీర్త్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగుల అభివృద్ధి కోసం ప్రభుత్వం అన్ని రకాల సహకారాలు అందిస్తోందని తెలిపారు. సదరం సర్టిఫికెట్లు జారీతో పాటు 'భవిత' కేంద్రాల ద్వారా విద్యా నైపుణ్యాభివృద్ధికి కృషి చేస్తున్నామని అన్నారు. ఇటీవల డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించిన క్రీడా పోటీల్లో దివ్యాంగులు అద్భుత ప్రతిభ కనబరిచారని ప్రశంసిస్తూ, శాఖల ద్వారా అందుతున్న పథకాలను సద్వినియోగం చేసుకొని మరింత అభివృద్ధి సాధించాలని సూచించారు. మీఅభివృద్ధి అంటే సమాజ అభివృద్ధి అని, జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ మీకుఅండగా ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు.

# దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి

**ప్రభుత్వ తోడ్పాటును సద్వినియోగం చేసుకోవాలి**

**అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలో కలెక్టర్**





**నిజామాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 3 (నినాదం) :** దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని, ప్రభుత్వ తోడ్పాటును సద్వినియోగం చేసుకుంటూ అన్ని రంగాలలో అద్వితీయ విజయాలను సాధించాలని కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి ఉద్బోధించారు. జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియం లో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్, జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆయా రంగాల్లో దివ్యాంగులు ప్రదర్శిస్తున్న ప్రతిభా పాటవాలను గుర్తు చేస్తూ వారిని కొనియాడారు. విద్యా, రాజకీయ రంగాలతో పాటు క్రీడలు, ఉన్నత ఉద్యోగాలు, వ్యాపారాలు ఇలా ఏ రంగంలో చూసినా దివ్యాంగులు సమాజంలోని సకలాంగులకు ఎంత మాత్రం తీసిపోకుండా తమ ప్రతిభను చాటుకుంటున్నారని అన్నారు. దివ్యాంగుల కోసం ప్రభుత్వం పలు కార్యక్రమాలను అమలు చేస్తోందని, దివ్యాంగులను వివాహం చేసుకున్న వారికి లక్ష రూపాయల ప్రోత్సాహకం అందిస్తోందని గుర్తు చేశారు. అలాగే, స్వయం ఉపాధి కోసం ముందుకు వచ్చే వారికి తక్షణ ఆర్థిక సహాయం అందేలా చొరవ చూపుతోందని తెలిపారు. ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థుల కోసం ఉద్దేశించిన భవిత కేంద్రాలను జిల్లాలో అన్ని వసతులతో ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నామని వివరించారు. భవిత కేంద్రాలతో పాటు నిజామాబాద్ నగరంలో దివ్యాంగుల కోసం ఉద్దేశించిన వసతి గృహాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. రెడ్ క్రాస్, జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో అనాధ వృద్ధుల కోసం నిర్వహించబడుతున్న వృద్ధాశ్రమాన్ని కూడా అవసరం ఉన్న వారు వినియోగించుకునేలా చూడాలన్నారు. దివ్యాంగులకు జిల్లా యంత్రాంగం తరపున పూర్తి సహాయ సహకారం అందిస్తామని, సదరం సర్టిఫికెట్ల జారీలో ఇబ్బందులు ఉంటే తొలగిస్తామని, ప్రభుత్వ కార్యాలయాలను సందర్శించిన సమయాలలో దివ్యాంగులకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశిస్తామని కలెక్టర్ తెలిపారు. సంక్షేమ పథకాలు, ఉద్యోగ నియామకాల్లో దివ్యాంగులకు సముచిత ప్రాధాన్యత దక్కేలా జిల్లా యంత్రాంగం తరపున కృషి చేస్తామని కలెక్టర్ భరోసా కల్పించారు. దివ్యాంగులకు ఉద్దేశించిన పథకాలు, వారి హక్కుల గురించి విరివిగా ప్రచారం చేసేలా విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. కాగా, ప్రస్తుత పోటీ ప్రపంచంలో దివ్యాంగులు ముందుకు సాగుతూ, సమాజానికి సేవలందించేలా స్వచ్ఛంద సంస్థలు కూడా వారికి తమ వంతు తోడ్పాటును అందించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన దివ్యాంగులను శాలువాలతో సత్కరించి ప్రశంసా పత్రాలు బహూకరించారు. అలాగే దివ్యాంగులకు సేవలందిస్తున్న స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను సత్కరించారు. చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, ఆలపించిన గేయాలు ఆహుతులను అలరింపజేశాయి. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకుని నిర్వహించిన క్రీడా పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. నగరంలోని దివ్యాంగుల సంఘాలకు మెప్మా ఆధ్వర్యంలో రూ.12.5 లక్షల విలువ చేసే చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో సెర్ప్ రాష్ట్ర డైరెక్టర్ కృష్ణమూర్తి, డీసీడబ్ల్యూ రసూల్ బీ, డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శులు హేమలత, మమత, సైకియాట్రిస్ట్ డాక్టర్ రవితేజ, దివ్యాంగుల సంక్షేమ సంఘం ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు, అధిక సంఖ్యలో దివ్యాంగులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా గెలిపించండి



**పాలేరు డిసెంబర్ 3 ( నినాదం):** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో తనను గెలిపిస్తే ప్రజా సమస్యల పరిష్కారానికి రాజీ లేకుండా కృషి చేస్తానని ఆర్ఎంపీ,వైద్యురాలు, సర్పంచ్ అభ్యర్థిని అంతోటి ఉష అన్నారు. నేలకొండపల్లి మండలంలోని చెన్నారం గ్రామ పంచాయతీ సర్పంచ్ స్వతంత్ర అభ్యర్థిగా మంగళవారం ఆమె మద్దతుదారులతో కలిసి నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఆదరించి సర్పంచ్ గా గెలిపిస్తే అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తానని తెలిపారు. ప్రధానంగా విద్య,వైద్యం పై దృష్టి సారించడమే కాకుండా ఉపాధి మార్గాలను కూడా కల్పిస్తానని చెప్పారు.గ్రామంలోని ఒకటి నుండి పదో తరగతి చదివే విద్యార్థులకు ఉచితంగా ట్యూషన్ కేంద్రాన్ని చేసి గురుకుల, నవోదయ,సైనిక్ వంటి పోటీ పరీక్షలకు శిక్షణను అంది స్తానని హామీ ఇచ్చారు. స్థానిక ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేట్ పాఠశాలకి ధీటుగా ఇంగ్లీష్ మీడియం విద్యను అందించేందుకు చర్యలు తీసుకుం టానన్నారు.వైద్య వృత్తి లో కొనసా గుతూ అనేక మంది నిరుపేదలకు ఉచితంగా వైద్యం చేశానన్నారు. కరోనా విపత్తు సమయంలో గ్రా మంలోని అనేక మంది కరోనా బారిన పడి ఇబ్బంది పడుతుంటే, ఎవరు పట్టించుకోక పోతే ధైర్యంగా తను ముందుకు వచ్చి వైద్య సేవలు అందించానని గుర్తు చేశారు.ప్రతి ఒక్కరికి ఆరోగ్యాన్ని కాపాడేందుకు గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలను చేపడుతానని భరోసా ఇచ్చారు.తన సేవలను గుర్తించి గ్రామస్తులు సర్పంచ్ గా భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## టీడీ జేఏసీ ఆధ్వర్యంలో దివ్యాంగుల దినోత్సవ వేడుకలు



**పాలేరు డిసెంబర్ 3( నినాదం):** ఈ రోజు ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడు కలు టిడి జేఏసీ ఆధ్వర్యంలో నేలకొండపల్లి మండల దివ్యాంగులు ఘనంగా, నిర్వహించుకున్నారు మరియు సంఘ సభ్యుడు,మామిడి కొండల రావు కి 50 వేల రూపాయలు విలువ చేసే బ్యాటరీ త్రీ వీలర్ పదిమంది పేర్లు రాసి లాటరీ తీశారు అందులో మామిడి కొండలరావు పేరు వచ్చింది సంఘం తరపున ఉచితంగా అందించడం జరిగింది.అనంతరం దివ్యాంగులందరూ సంఘ చైర్మన్ పీవీ చలమయ్యను ఘనంగా సత్కరించారు ఇట్టి కార్యక్రమం లో గౌరవాధ్యక్షులు గరిడేపల్లి వెంకటేశ్వర్లు గౌరవ సలహాదారులు గడిపూడి భాస్కర రావు డేగల వేణు డాక్టర్ నాగేశ్వరరావు తేజావత్ వెంకట్ ఇస్లావత్ రామారావు మీరా కొరివీరన్న,పిల్లి నాగరాజు స్వామి ఉపేందర్ పి పుల్లయ్య నాగేశ్వరరావు అధిక సంఖ్యలో అన్ని గ్రామాల నుండి దివ్యాంగులు పాల్గొన్నారు కర్నాటి భాను ప్రసాద్,సీతా రాంబాబు నేలకొండపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ కుమార్ సిఐటియు నాగేశ్వరరావు పాల్గొన్నారు అనంతరం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ కేకును కట్ చేయడం జరిగింది తదుపరి గోపాలకృష్ణయ్య,మామిడి తోటలో వనభోజనాలు చేయటం జరిగినది.

## స్థల సమస్య ప్రాంతాలపై నివేదిక అందించాలే

**కలెక్టర్ రాహుల్ శర్మ**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, డిసెంబర్ 03 (నినాదం):** ఆసుపత్రి భవనాల నిర్మాణానికి స్థల సమస్య ఉన్న ప్రాంతాలపై కాటారం సబ్ కలెక్టర్, భూపాలపల్లి ఆర్డీఓకు నివేదికలు అందచేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో పంచాయతీ రాజ్, టీజీఈడబ్ల్యూఐడీసీ, ప్రణాళిక శాఖలకు చెందిన అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో కొనసాగుతున్న పనులు, పురోగతి, నిధుల వినియోగం, భౌతిక ప్రగతి వంటి అంశాలను అడిగి తెలుసుకున్నారు. వైద్య కళాశాలల్లో రూ.75 లక్షల వ్యయంతో చేపడుతున్న అదనపు తరగతి గదుల భవనం త్వరితగతిన పూర్తి చేసి వినియోగంలోకి తేవాలని సూచించారు. ఈ భవనం చాలాకాలంగా నిర్మాణంలో జాప్యం జరుగుతోందని వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. అలాగే కృటికల్ కేర్ కేంద్రాన్ని జనవరి నెలలోపు ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా ప్రధాన ఆసుపత్రిలో సిబ్బంది సమయ పాలన పాటించాలని, పారిశుధ్య కార్యక్రమాలు ముమ్మరం చేయాలని సూచించారు.కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి,సీపీఓ బాబూరావు, టీజీఈడబ్ల్యూఐడీసీ ఈఈ ప్రసాద్, పీఆర్ ఈ ఈ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు నింపుతున్న రోటరీ క్లబ్



**నిజామాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 3 (నినాదం) :** రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్, రోటరీ క్లబ్ ఆఫ్ జగిత్యాల సెంట్రల్ సంయుక్త ఆధ్వర్యంలో, నిజామాబాద్ రోటరీ సర్వీసెస్ ట్రస్ట్ వారి సహకారంతో, ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ఉచిత కృత్రిమ కాలు (జైపూర్ ఫుట్) పంపిణీ శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ హాజరై దివ్యాంగులకు కృత్రిమ కాలును అందజేసి ఆశీర్వచనాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రోటరీ క్లబ్ వారు చేస్తున్న సేవ దివ్యాంగుల జీవితల్లో వెలుగులను తీసుకొని వస్తుందన్నారు. రోటరీ క్లబ్ ట్రస్ట్ వారు 2009 నుండి సేవ కార్యక్రమలు చేయడం అభినందనీయమని, దివ్యాంగులకు కృత్రిమ కాలును అమర్చి వారికి నూతన ఉత్తేజాన్ని కల్పిస్తున్న ఈ రోటరీ క్లబ్ ట్రస్ట్ వారి సేవ అభినందనీయమని కొనియాడారు. దివ్యాంగుల పునరావాసం, సాధికారత కోసం రోటరీ చేస్తున్న సేవలను కొనియాడారు. సమాజంలో దివ్యాంగుల పట్ల సహానుభూతితో అందరూ ముందుకొస్తే వారి జీవితాల్లో వెలుగు వస్తుందని తెలిపారు. రోటరీ సర్వీసెస్ ట్రస్టుకు ప్రతి సంవత్సరం తమ ట్రస్ట్ ద్వారా రూ. 2,00,000 (రెండు లక్షల రూపాయల) ఆర్థిక సాయం అందిస్తానని ఎమ్మెల్యే ధన్ పాల్ ప్రకటించారు. అదేవిధంగా నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యేగా ఎటువంటి సహాయ సహకారాలైన అందిస్తానని తెలియజేశారు.ఈ నిర్ణయం సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేసేందుకు తోడ్పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్సీటీ చైర్మన్ ఆకుల అశోక్, రోటరీ క్లబ్ అధ్యక్షులు శ్యామ్ అగర్వాల్, కార్యదర్శి గోవింద్ జవహర్, కోశాధికారి జుగల్ రాజు, బీజేపీ నాయకులు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## "ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్"తో సైబర్ నేరాల నియంత్రణ

**అవగాహనా కార్యక్రమాల ద్వారా ప్రజలు చైతన్యం చేయాలి..**

**సైబర్ నేరాల బారిన పడకుండా చేయడమే పోలీసుల ప్రధాన లక్ష్యం**

**ఎస్పీ రోహిత్ రాజు**

**జిల్లా పోలీస్ కార్యాలయంలో "ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ పోస్టర్ల ఆవిష్కరణ**



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, డిసెంబరు 3 (నినాదం):** జిల్లా వ్యాప్తంగా ప్రజల్లో సైబర్ నేరాల నివారణపై అవగాహన పెంచేందుకు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు,జిల్లా పోలీస్ అధికారుల ఆధ్వర్యంలో ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ పేరుతో 42 రోజులపాటు ప్రత్యేక అవగాహనా కార్యక్రమా లను నిర్వహించ నున్నట్లు జిల్లా ఎస్పీ బి.రోహిత్ రాజు తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు,ఇతర పోలీస్ అధికారుల సమక్షంలో సైబర్ నేరాల నివారణ కొరకు రూపొందించిన "ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" పోస్టర్లను జిల్లా ఎస్పీ విడుదల చేశారు.06 వారాల పాటు జిల్లా వ్యాప్తంగా నిర్వహించే సైబర్ నేరాల నివారణ అవగాహన కార్యక్రమాల్లో జిల్లాలోని పోలీస్ స్టేషన్ల అధికారులు,సిఐలు, డీఎస్పీలు "ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" పేరుతో సైబర్ నేరాల నివారణకు ప్రజల్లో అవగాహన కల్పిస్తారని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సైబర్ సెక్యూరిటీ బ్యూరో డిఎస్పి అశోక్, సిఐ జితేందర్,స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్స్ సీహెచ్.శ్రీనివాస్, ఇ.శ్రీనివాస్, ఐటి సెల్ ఇన్స్పెక్టర్ రాము,వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణా రావు, ఎస్సైలు రాజమౌళి, శ్రీను పాల్గొన్నారు.

## బాధితులకు 170 మొబైల్ ఫోన్‌ల అందజేత

**-నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి**



**నిజామాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 3 (నినాదం) :** ప్రజలు పోగొట్టుకున్న, చోరికి గురైన 170 మొబైల్ ఫోన్లను పట్టుకుని తిరిగి వారికి అప్పగించారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో సెల్ ఫోన్ రికవరీ మేళా ఏర్పాటు చేశారు. నిజామాబాద్ డివిజన్ లో గత కొన్ని రోజుల నుండి పోయిన, చోరీకి గురైన సుమారు 17 లక్షల రూ. విలువ గల 170 ఫోన్ల ఆచూకీ మన రాష్ట్రంలోనే కాకుండా పొరుగు రాష్ట్రాలలోని వివిధ ప్రాంతాల నుండి రికవరీ చేసి సంబంధిత మొబైల్ ఫోన్ల యజమనులకి అందజేశారు. ఈ సందర్భంగా ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో మొబైల్ ఫోన్ లేనిదే ఒక చిన్న లావాదేవీ కూడా చేయలేమని, మన యొక్క విలువైన సమాచారం బ్యాంక్ అకౌంట్స్ , పాస్ వర్డ్స్ వంటివి మొబైల్లో సేవ్ చేసి పెట్టుకుంటారని తెలిసిన నేరగాళ్లు మొబైల్ దొంగిలించి, పాస్ వర్డ్ లను బ్రేక్ చేసి ఫోన్ పే ,గూగుల్ పే తదితర మధ్యమాల ద్వారా డబ్బులు కాజేస్తున్నారన్నారన్నారు. మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తులు కేవలం మొబైల్ ఫోన్ మాత్రమే కాకుండా తమ వ్యక్తిగత సమాచారంతో సహ డబ్బులను కూడా కోల్పోవడం జరుగుతుందన్నారు. ఎవరైన మొబైల్ పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన వెంటనే నందు బ్లాక్ చేసి , సంభందిత పోలీసు స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రజలు ఎవరైనా సెకండ్ హ్యాండ్ మొబైల్ ఫోన్ లను కొనుగోలు చేసినట్లయితే ఆ షాప్ యజమాని నుండి రసీదు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. సెల్ ఫోన్ దొంగలు దొంగిలించిన ఫోన్ లను మొబైల్ షాప్ లలో అమ్ముతున్నారని, తక్కువ ధరకు వస్తుందని దొంగిలించబడిన ఫోన్ అని తెలియక ప్రజలు కొనుగోలు చేసి మోసాలకు గురవుతున్నారన్నారు. ఎవరైన దొంగిలించబడిన ఫోన్ అని తెలిసి కూడా కొనుగోలు చేస్తే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు.

## ఎంపీడీవో కార్యాలయాల వద్ద ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాల ఏర్పాటు

**కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**



**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 03: (నినాదం):** మండల కేంద్రాల్లోని ఎంపీడీవో కార్యాలయాల వద్ద పంచాయతీ ఎన్నికల ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తున్న నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నికలు ముగిసే వరకు ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉంటుందని అన్నారు. ఎన్నికల కమీషన్ సూచనల మేర కు ఎన్నికల విధులు నిర్వహించే ఓటర్లకు, అత్యవసర సేవలలో పనిచేసే ఓటర్లకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించడం జరుగుతుం దని, దీనికోసం పోస్టల్ ఓటింగ్ కేంద్రం ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం సంబంధిత మండలాల ఎంపీడీవో కార్యాలయాల వద్ద ఏర్పాటు చేస్తు న్నట్లు కలెక్టర్ తెలిపారు. మొదటి విడత పంచాయతీ ఎన్నికలు జరిగే కొణిజెర్ల, రఘునాథపాలెం, వైరా, బోనకల్, చింతకాని, మధిర, ఎర్రుపాలెం మండలాలలో డిసెంబర్ 5 నుంచి డిసెంబర్ 10 వరకు, రెండవ విడత ఎన్నికలు జరిగే కామేపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, ము దిగొండ, నేలకొండ పల్లి, తిరుమలా యపాలెం మండలాలలో డిసెంబర్ 8 నుంచి డిసెంబర్ 13 వరకు, మూ డవ విడత ఎన్నికలు జరిగే ఏన్కూ ర్, కల్లూరు, పెనుబల్లి, సత్తుపల్లి, తల్లాడ, వేంసూర్, సింగరేణి మండలాలలో డిసెంబర్ 11 నుంచి డిసెం బర్ 16 వరకు సంబంధిత మండల ఎంపీడీవో కార్యాలయాల వద్ద ఓట ర్ ఫెసిలిటేషన్ కేంద్రాలు అందుబా టులో ఉంటాయని అన్నారు. అర్హు లైన ప్రతి ఒక్కరికి పోస్టల్ బ్యాలెట్స్ సౌకర్యం కల్పించేందుకు అవసర మైన ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేసినట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## స్వచ్ఛ-హరిత విద్యాలయాల్లో అగ్రస్థానంలో అర్బన్ ప్రభుత్వ పాఠశాలలు

**విద్యార్థుల నైపుణ్యానికి ఉపా ధ్యాయుల అంకితభావం తోడైతే విశిష్ట విజయాలు**

**కలెక్టర్ అనుదీప్**



**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 03 (నినాదం)** జిల్లాలో ప్రభుత్వ విద్యా ప్రమాణా లను మరింతగా ఉన్నతస్థాయికి చేర్చడంలో ఉపాధ్యాయుల అంకి తభావం, విద్యార్థుల నైపుణ్యాలు కీలకంగా నిలుస్తున్నాయని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిఅన్నారు. కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమంలో స్వచ్ఛ - హరిత విద్యాలయ రేటింగ్‌లో అగ్రస్థానంలో నిలిచిన అర్బన్ పాఠశాలల ఉపాధ్యాయులకు ప్రశంస పత్రాలు అందజేశారు. స్వచ్ఛ-హరిత విద్యాలయాల రేటింగ్‌లో అత్యధిక స్కోర్ సాధిం చిన ఖమ్మం అర్బన్ పరిధిలోని కొత్తగూడెం ప్రభుత్వ పాఠశాల, అయ్యగారిపేట (బాలికలు), మల్లా రం, చెన్నూరు, వేపకుంట్ల, చిన్న కోరుకొండి, జల్లేపల్లి, కుర్నవల్లి ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను కలెక్టర్ సత్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లా డుతూ విద్యార్థుల నైపుణ్యానికి ఉపాధ్యాయుల కృషి తోడైతే ఏలాంటి లక్ష్యమైనా చేరుకోవచ్చు. పరిశుభ్రత, నీటి నిర్వహణ, పర్యా వరణ పరిరక్షణలో మీరు చూపిన అంకితభావం జిల్లా గర్వకారణం అని అన్నారు.జిల్లా నుంచి ఎనిమి ది పాఠశాలలు రాష్ట్ర స్థాయిలో ఎంపిక కావడం ప్రభుత్వ పాఠశా లల ప్రతిష్టను పెంచిందని, పాఠశా ల పరిసరాల శుభ్రత, పర్యావరణ అనుకూల కార్యక్రమాల నిర్వహ ణలో ఉపాధ్యాయులు చూపిన కృషి ప్రశంసనీయం అని పేర్కొన్నారు.జాతీయ విద్యా విధానంలో పేర్కొన్న పర్యావరణ పరిరక్షణ లక్ష్యాలకు అనుగుణంగా విద్యార్థు ల్లో స్థిరమైన జీవనశైలి అలవాట్లను పెంపొందించడం అత్యంత అవస రమని, ఈ దిశగా ఖమ్మం జిల్లా పాఠశాలలు ఆదర్శంగా నిలుస్తున్నా యని కలెక్టర్ తెలిపారు.కార్యక్రమం లో జిల్లా విద్యాశాఖాధికారిణి చైత న్య జైని, జిల్లా సమ్మిళిత విద్యా కోఆర్డినేటర్ బాజోజు ప్రవీణ్ కుమా ర్, ప్లానింగ్ కోఆర్డినేటర్ రామకృష్ణ, ఏఎంఓ ప్రభాకర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

**నినాదం కథనాలు నిజమైనవేళ**

# కాంగ్రెస్ ఆపరేషన్ ఆకర్ష షురూ

**పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఒంటరి పోరుకు సిద్ధం**

**బలమైన అభ్యర్థుల వేటలో కాంగ్రెస్ నిమగ్నం**

**సీట్ల పంపకాల్లో తేడాలు దూరమైన సిపిఐ**



**ఇల్లందు, డిసెంబర్ 3 (నినాదం) :** కాంగ్రెస్ ఓటమి లక్ష్యంగా కూటమి ఏర్పాటుకు విపక్ష పార్టీలు సిద్ధమవుతున్నట్లు నినాదం కథనాన్ని ప్రచురించింది. ఈ కథనం ముమ్మాటికి నిజమవుతున్న క్రమంలో అధికార పార్టీ అయినా కాంగ్రెస్ ఆపరేషన్ ఆకర్షణ షురూ చేసింది. ఈ క్రమంలో గెలుపొందే బలమైన అభ్యర్థులను గుర్తించి వారికి అధికారిక ఆర్థిక పరమైన ఆశలు చూపుతూ పార్టీలో చేర్చుకునేందుకు సిద్ధమైంది. సుభాష్ నగర్ పంచాయితీ సర్పంచ్ వల్లాల మంగమ్మ తో మొదలైన ఆపరేషన్ ఆకర్ష ణ చల్లసముద్రం లోని బీఆర్ఎస్ పార్టీకి చెందిన అభ్యర్థితోపాటు, 21 విజయలక్ష్మి నగర్ చెందిన సిపిఐ శాఖ మాజీ కార్యదర్శి వడ్ల శ్రీను సైతం కాంగ్రెస్ పార్టీలో చేరాడు. పదవులు పనులు ఆర్థిక విసులువాట్లు పోటీ చేసేందుకు అయ్యే ఖర్చు వెచ్చించేందుకు ఇలా అన్ని రకాల హామీలతో అభ్యర్థ ఆకర్షించే ప్రయత్నంలో ఉంది. ఓవైపు విపక్ష పార్టీలను ఏకమై అధికార కాంగ్రెస్ పార్టీ ఓటమి లక్ష్యంగా కూటమి ఏర్పడుతున్న సందర్భంలో వారి ఎత్తుగడలను చిత్తు చేసేందుకు కాంగ్రెస్ నాయకులంతా మండలం వారిగా వేట మొదలుపెట్టారు. మరో రెండు రోజులు నామినేషన్ గడువు ఉన్న నేపథ్యంలో చివరి వరకు ఎంతమంది కాంగ్రెస్ లోకి చేరుతర అనేది వేచి చూడాలి ఇది ఇలా ఉండగా 29 పంచాయితీలో ఎలాగైనా ఈసారి పట్టు సాధించి వందకు వందశాతం సిట్లను గెలుపొందాలన్న ఏకైక లక్ష్యంతో కాంగ్రెస్ గట్టి ప్రయత్నం చేస్తున్న క్రమంలో ఆపరేషన్ కాంగ్రెస్ మొదలు పెట్టినట్లు తెలుస్తోంది.అసెంబ్లీ ఎన్నికల్లో ఏకమైన కాంగ్రెస్ సిపిఐ స్థానిక సంస్థల ఎన్నికలు వచ్చేసరికి స్థానిక పరిస్థితుల్లో నేపథ్యంలో సీట్ల పంపిన విషయంలో తేడాలు రావటంతో రెండు పార్టీలు ఒంటరిగా బరిలో దిగుతున్నాయి. ఇల్లందు మండలంలోని కొద్దో గొప్పో పట్టు ఉన్న 21 ఫీట్ ఏరియాలో ఉన్నటువంటి విజయలక్ష్మి నగర్ తిలక్ నగర్ పంచాయితీ సర్పంచ్ స్థానాలను సిపిఐ కోరింది. ఈ క్రమంలో కాంగ్రెస్ వాటిని ఇచ్చేందుకు ఒప్పుకోలేదు. సర్పంచ్ స్థానానికి పోటీ చేస్తామని మాకు మద్దతు ఇవ్వాలని కాంగ్రెస్ ను కోరిన ప్పటికి కుదరదని తేల్చి చెప్పడంతో సిపిఐ కలిసి వచ్చే పార్టీలతో కలిసి సర్పంచ్ స్థానాలతో పాటు వార్డు సభ్యుల స్థానాలకు పోటీ చేసేందుకు సిద్ధమై అభ్యర్థులను సైతం ప్రకటించుకున్నట్లు తెలుస్తుంది. దీంతో ఈ ప్రాంతాల్లో త్రిముఖ బహుముఖ పోటీ తప్పేటట్లు లేదు.

# రైతు సమస్యలపైనే ప్రధాన దృష్టి

**రైతన్నకు అండగా ఉండడమే మా విధానం**

**నీటి వనరులు పెంచేందుకు అనేక ప్రయత్నాలు**

**గోదావరి జలాలను కృష్ణా నదికి కలిపి చూపాం**

**విద్యుత్ ఛార్జీలు పెంచే ఆలోచన లేదు**

**వైసిపి హయాంలో వ్యవసాయ రంగాన్ని భ్రష్టు పట్టించారు**

**నల్లజర్లలో రైతన్నా మీకోసంలో సిఎం చంద్రబాబు**






**కాకినాడ, డిసెంబర్3(నినాదం):** ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ ఆధారిత రాష్ట్రం కనుక రైతుల సమస్యలపై ప్రధానంగా దృష్టి సారిస్తున్నాం అని సిఎం చంద్రబాబు అన్నారు. రైతన్నకు అండగా ఉంటామనేది మా మొదటి నినాదం అన్నారు.. నీటి వనరులు పెంచేందుకు అనేక ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. తూర్పు గోదావరి జిల్లా నల్లజర్లలో సీఎం చంద్రబాబు బుధరం పర్యటించారు. 'రైతన్నా మీకోసం' కార్యక్రమంలో భాగంగా రైతులు, రైతు కుటుంబాలతో ఆయన ముఖాముఖి నిర్వహించారు. ప్రభుత్వ పంచ సూత్రాలపై అవగాహన కల్పించారు. వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలించి.. అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన స్టాళ్లను సీఎం పరిశీలించారు. అనంతరం చంద్రబాబు మాట్లాడారు. అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చాం.. అమలు చేస్తున్నాం. ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నాం. సూపర్ సిక్స్.. సూపర్ హిట్ అయ్యింది. గోదావరి జలాలను కృష్ణా నదికి కలిపాం. రాబోయే రోజుల్లో గోదావరిని వంశధారకు కలుపుతాం. పెన్నా వరకూ తీసుకెళ్తాం. విద్యుత్ ఛార్జీలను పెంచేది లేదని మరోసారి స్పష్టం చేస్తున్నా. ఛార్జీలను పెంచకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తాం అని అన్నారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఈ సదర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ హయాంలో వ్యవసాయం అస్తవ్యస్థం అయ్యిందని విమర్శలు చేశారు. వైసీపీ హయాంలో భూరికార్డులు తారుమారు చేశారని ఆరోపించారు. ఇష్టం ఉంటే భూరికార్డులు అలాగే ఉంచారని.. భూములు కబ్జా చేయాలనుకుంటే 22ఏ విధానం అనుసరించారని ఆరోపించారు. వైసీపీ నేతలు ప్రభుత్వ భూములను ఆక్రమించారని విమర్శించారు. గత జగన్ ప్రభుత్వం పశువులకు దాణా కూడా ఇవ్వలేదు. వైసీపీ అక్రమాలను అరికట్టేందుకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ, పవన్ కల్యాణ్‌లతో కూటమి కట్టి ఎన్నికలకు వెళ్లామని గుర్తుచేశారు. చరిత్రలో ఎప్పుడు లేనంతగా రికార్డు సీట్లను తమకు ప్రజలు ఇచ్చారని చెప్పుకొచ్చారు. 90 శాతం సీట్లను తమకు ప్రజలు ఇచ్చారని గుర్తుచేశారు. మొదటగా రైతుల సమస్యలు పరిష్కరించాలని అనుకున్నామని దాని తర్వాత మిగతా సమస్యలపై దృష్టి సారించామని తెలిపారు. వ్యవసాయంలో ప్రభుత్వానికి ఆదాయం వస్తోందని పేర్కొన్నారు. వ్యవసాయం ద్వారా రాష్ట్రానికి ఆరు శాతం ఆదాయం వస్తుంది. వ్యవసాయంలో ఖర్చులెక్కువ ఆదాయం తక్కువ. వ్యవసాయమే మన బలం.. ఈరంగంలో అనేక సమస్యలు వస్తున్నాయి. వ్యవసాయంలో జూదం వద్దు. సమస్యలు అన్ని ఒకేసారి పరిష్కారం అయిపోతాయని భావించి ముందుకు వెళ్తే, నష్టపోయే పరిస్థితి వస్తుంది. రైతుల్లో కూడా మార్పు రావాలి. మేము రూపాయి ఇస్తే, మీరు రుపాయి ఖర్చుపెట్టాలి. చదువుకునే పిల్లలు కూడా వ్యవసాయం అంటే పొలాల నుంచే నేర్చుకోవాలి. ప్రస్తుతం వ్యవసాయ పనులు చేయడానికి ప్రజలు ముందుకు రావడం లేదు.. అందుకే యాంత్రికరణ జరగాలి. మీరు పండించే పంట విలువ ఇక్కడ పరిస్థితిపై ఆధారపడి ఉండదు. ఇతర దేశాలు, ఇతర ప్రాంతాల్లో జరిగే పరిణామాలపై ఆధారపడి ఉంటాయి. రైతులకు గిట్టుబాటు ధర రావాలి.. ఆదాయం పెరగాలి. ఇప్పుడు ఉభయ గోదావరి జిల్లాల వాసులతో పాటు రాయలసీమ వాసులకు డయాబెటిస్ వస్తోంది. రాష్ట్రాన్ని ఒక మోడల్ స్టేట్‌గా మారుస్తాం. విశాఖపట్నం సమ్మిట్‌లో ఎప్పుడూ రానంత పెట్టుబడులు వచ్చాయని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.. జఠిలమైన వ్యవసాయ సమస్య పరిష్కరించడానికి ఐదు సూత్రాలు అమలు చేస్తున్నాం. ఇందులో భాగంగానే నీటి భద్రత కల్పించాలని భావించాం. గంగా, కావేరి నదులను అనుసంధానం చేయాలని అప్పుడే నిర్ణయించాం. ఇప్పట్లో సాధ్యం కాదని, కనీసం మన రాష్ట్రంలో నదులను అనుసంధానం చేయాలని నిర్ణయించాం. గోదావరి జలాలను ఉత్తరాంధ్రకు ఎట్టి పరిస్థితుల్లోనైనా తరలిస్తాం. భూమిని జలాశయంగా చేసి, భూగర్భ జలాలు పెంచితే నీటి సమస్య ఉండదు. నేను చాలా సమస్యలు పరిష్కరించగలను. రైతుల సమస్యలు పరిష్కరించడానికి కొంత సమయం పడుతుంది. గతంలో రాష్ట్రాన్ని అస్తవ్యస్థం చేశారు. కరెంటు చార్జీలను పెంచబోం. గోదావరి, కృష్ణా నదులను అనుసంధానం చేస్తున్నాం. పెన్నా నది వరకు తీసుకువెళ్తాం. ప్రతీ ఎకరానికి నీరు అందేలా చేస్తాం. ఏపీలో తాగడానికి, వ్యవసాయానికి, పారిశ్రామికరంగానికి నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకుంటాం' అని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో మంతరి అచ్చన్నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పల్నాడు జిల్లాలో స్క్రబ్ టైఫస్ కలకలం

**ఇప్పటికే ఇద్దరు మృతి చెందగా..కొందరికి లక్షణాలు**




**పల్నాడు, డిసెంబర్3(నినాదం):** పల్నాడు జిల్లాలో స్క్రబ్ టైఫస్ కలకలం సృష్టిస్తుంది. ఈ లక్షణాలతో ఇద్దరు మహిళలు మృతి చెందారు. అలానే మరొకరు చికిత్స పొందుతున్నారు. ముప్పాళ్ల మండలం రుద్రవరం గ్రామానికి చెందిన ఇంటర్ విద్యార్థిని జ్యోతి జ్వరం, ఒంటినొప్పులతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ 20 రోజుల క్రితం మరణించింది. రాజుపాలెంకు చెందిన వృద్ధురాలు నాగమ్మ కూడా జ్వరంతో చికిత్స పొందుతూ 20 రోజుల క్రితం మృతి చెందింది. అలానే రాజుపాలెం మండలం కొత్తూరుకు చెందిన మరో వృద్ధురాలు సాలమ్మ కూడా స్క్రబ్ టైఫస్ లక్షణాలతో ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. చనిపోయిన జ్యోతి, నాగమ్మల శాంపిల్స్ ను టెస్టుల కోసం ముంబై పంపించారు. పరీక్షల్లో స్క్రబ్ టైఫస్‌తో మృతిచెందినట్లు రిపోర్టుల్లో తేలినట్లు ప్రచారం జరుగుతుంది. దీని గురించి స్పష్టత రావాల్సి ఉంది. స్క్రబ్ టైఫస్ వ్యాధి గురించి వైద్యులు పలు వివరాలు తెలిపారు. నల్లిని పోలిన చిన్న కీటకం స్క్రబ్ టైఫస్. గత కొన్నేళ్లుగా జిల్లాలో తన ఉనికిని చాటుకుంటూనే ఉందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దీని బారినపడి ఇబ్బంది పడుతున్న వారి సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. స్క్రబ్ టైఫస్ కాటుతో సోకే బ్యాక్టీరియా ప్రభావాన్ని గుర్తించేందుకు గుంటూరు సమగ్రాసుపత్రిలో ప్రయోగశాల ఉందని జిల్లా వైద్యాధికారి డాక్టర్ రవి తెలిపారు. అనుమానిత లక్షణాలున్న వారి రక్త నమునాలు పంపితే నిర్ధారణ పరీక్షలు చేస్తామని వైద్యులు తెలిపారు. పాజిటివ్‌గా గుర్తిస్తే చికిత్స అందిస్తారని వైద్యాధికారి డాక్టర్ రవి తెలిపారు. ఇది మనుషుల నుంచి మనుషులకు వ్యాపించదని వివరించారు. తగిన జాగ్రత్తలు తప్పనిసరి అని వైద్యనిపుణులు సూచిస్తున్నారు.

## అమరావతిలో పచ్చదనానికి పెద్దపీట

**మీడియా సమావేశంలో మంత్రి నారాయణ**

**అమరావతి, డిసెంబర్3(నినాదం):** రాజధాని అమరావతిలో 30 శాతం గ్రీనరీకి అధిక ప్రాధాన్యమిస్తున్నామని ఏపీ మంత్రి నారాయణ తెలిపారు. పచ్చదనంతో కూడిన రాజధాని నిర్మాణం మా లక్ష్యం అన్నారు. అందుకే గ్రీన్ బెల్ట్‌కు అధికంగా ప్రాధాన్యం కల్పిస్తున్నామిన చెప్పారు. 133.3 కి.మీ పరిధిలో ప్లాంటేషన్ ప్రణాళిక రూపొందించినట్లు ఆయన వివరించారు. అమరావతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు. రాజధాని పరిధిలోని వివిధ ప్రాంతాల్లో పార్కుల అభివృద్ధికి చర్యలు చేపడుతున్నాం. శాఖమూరు, కృష్ణాయపాలెం, నీరుకొండలో గ్రీన్ అండ్ బ్లూ కాన్సెప్ట్‌కు ప్రణాళిక రూపొందించాం. జనవరి నెలాఖరు నాటికి టెండర్ల పక్రియ పూర్తిచేస్తాం. సీజన్‌లో వచ్చే ఫ్లవర్స్ ప్రకారం బ్యూటిఫికేషన్ ఉంటుంది. 22 రోడ్లలో రెండువైపులా బఫర్ జోన్‌లో గ్రీనరీ అభివృద్ధి జరుగుతుంది. రాజధాని రైతుల సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నాం. 29 గ్రామాల పరిధిలో భూసమీకరణకు రైతులకు ఇవాళ్టికీ విజ్ఞప్తి చేస్తున్నాం. రైతులు ముందుకు రాకుంటే భూసేకరణకు వెళ్తాం. సీఆర్డీఏ కార్యాలయంలోనే రైతుల కోసం ప్రత్యేక సెల్ ఏర్పాటు చేస్తాం అని నారాయణ తెలిపారు.

## రాజీనామాల ఆమోదంలో ఎందుకీ తాత్సారం

**ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ వ్యాఖ్య**

**అమరావతి, డిసెంబర్3(నినాదం):** మండలి ఛైర్మన్ సభ్యులు గౌరవాన్ని కూడా కాపాడాలని ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ అన్నారు. ఎమ్మెల్సీల రాజీనామాల ఆమోదంలో కాలయాపన తగదన్నారు. చట్టసభల నిబంధనలకు అనుగుణంగా తాను రాజీనామా చేసినా ఇప్పటివరకు శాసనమండలి ఛైర్మన్ ఆమోదించకుండా కాలయాపన చేయడం అవమానకరంగా ఉందని ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ వ్యాఖ్యానించారు. ఎవరి ప్రయోజనాల కోసం ఛైర్మన్ పని చేస్తున్నారని ప్రశ్నించారు. నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన పదవిలో ఉండి ఛైర్మన్ వ్యవహరిస్తున్న తీరు సహేతుకంగా లేదని తెలిపారు. తాను స్వయంగా ఛైర్మన్‌ను కలిసి.. రాజీనామా ఆమోదించమని కోరినా ఇంతవరకు స్పందించలేదన్నారు. రాజీనామాపై తక్షణమే చర్యలు తీసుకోవాలని న్యాయస్థానం ఆదేశాలిచ్చినా ఛైర్మన్ ఏకపక్షంగా వ్యవహరిస్తూ శాసనమండలి ప్రతిష్ఠకే మచ్చ తెస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు రాజీనామాలను వెనక్కితీసుకోమని సలహా ఇవ్వడం, ఆమోదించకపోవడం వెనుక ఎవరి ఆదేశాలున్నాయని నిలదీశారు. తాడేపల్లి పెద్దల ఆదేశాల ప్రకారం పనిచేస్తున్నారా? అని ప్రశ్నించారు. తన రాజీనామాను ఆమోదించకపోతే శాసనమండలి ఛైర్మన్‌పై న్యాయ పోరాటం చేస్తానని పద్మశ్రీ తెలిపారు.

## తిరుపతి రైల్వే స్టేషన్‌లో విస్తరణ

**భద్రత ప్రమాణాలు పాటించడం లేదన్న మధు**

**తిరుపతి, డిసెంబర్3(నినాదం):** తిరుపతి రైల్వే స్టేషన్ ప్రత్యామ్నయం లేకుండా విస్తరణ పనులు చేస్తున్నారని దానివల్ల ప్రయాణికులకు భద్రత సరిగ్గా లేదని సిపిఎం మాజీ రాజ్యసభ సభ్యులు పెనుమల్లి మధు అన్నారు. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా రైల్వే ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని మధు డిమాండ్ చేశారు. రైల్వే స్టేషన్ ఇరుకుగా ఉండటం వల్ల ప్రయాణికుల రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయని వెంటనే ఈ సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా నాయకులు కందారపు మురళి, జి బాలసుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

## 31 నుండి జనవరి 4 వరకు సిఐటియు మహాసభలు

**జగదాంబ సెంటర్లో సిఐటియు పైలాన్ ఆవిష్కరణ**



**విశాఖపట్టణం, డిసెంబర్3(నినాదం):** డిసెంబర్ 31 నుండి జనవరి 4 వరకు జరగనున్న సిఐటియు అఖిలభారత మహాసభల ప్రచారం వేగవంతమైంది. ఈ క్రమంలో సిఐటియు సీనియర్ నాయకులు వై రాజు ఆధ్వర్యంలో విశాఖలోని జగదాంబ సెంటర్లో ఉన్న క్లాక్ టవర్ వద్ద సిఐటియు పైలాన్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు జగదాంబ ప్రధాన కార్యదర్శి కర్రి చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రతి మూడు సంవత్సరాలకి ఒకసారి ఆల్ ఇండియా మహాసభలు జరుగుతాయని, అలాగే ఈ మహాసభలు మొట్టమొదటిసారిగా ఆంధ్రప్రదేశ్లోని విశాఖపట్నంలో జరుగుతున్నాయని తెలిపారు. రాబోయే మూడు సంవత్సరాలకు ఆల్ ఇండియా నాయకత్వం జరగవలసిన ఉద్యమాలను తీర్మాలను చర్చించి కార్యాచరణ చేయటానికి నిర్ణయాలు జరుగుతాయని అన్నారు. ముఖ్యంగా లేబర్ కోడ్స్ వచ్చిన తర్వాత కార్మికుల జీవితం దుర్భరంగా ఏర్పడుతుందని, ఈ లేబర్ కోర్సు రద్దు చేసే వరకు పోరాడు తామని తెలియజేశారు. యువజన నాయకులు గణేలిష్ మాట్లాడుతూ జనవరి 4న జరగబోవు ర్యాలీలో యువకులు, కార్మికులు, నగర ప్రజలు పెద్ద మొత్తంలో పాల్గొవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ఈశ్వరరావు మెడికల్ రిప్రజెంట్ యూనియన్ నాయకులు చంద్రమౌళి రిప్రజెంటేటివ్ యూనియన్ నాయకులు కళాధర్, తదితరులు పాల్గొన్నారు.

## రైతు సమస్యలపై దృష్టి సారించండి

**అనేక రకాల ఇబ్బందుల్లో రైతులు**

**పంటలకు భీమా సౌకర్యం కల్పించాలి**

**కూటమి ప్రభుత్వానికి సిపిఎం నేత మధు డిమాండ్**



**తిరుపతి, డిసెంబర్3(నినాదం):** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రైతాంగ సమస్యలు పట్టించుకోవాల్సిన అవసరం ఉందని, ముఖ్యంగా రైతుల ఎదుర్కొంటున్న సమస్యను క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులు న్యాయం చేయాలని సిపిఎం సీనియర్ నాయకులు, మాజీ పార్లమెంట్ సభ్యులు పి మధు డిమాండ్ చేశారు. బుధవారం వేమన విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని రాష్ట్ర ప్రభుత్వం ఆ దిశగా వారి సమస్యలు పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ముఖ్యంగా రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్రంగా నష్టపోవడమే కాకుండా అప్పులు పాలవుతున్నారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతుల వద్దకు క్షేత్రస్థాయిలో వెళ్లి వారి సమస్యలు గుర్తించి పరిష్కరించేలా చూడాలని సమావేశాలు, సభలు నిర్వహించడం వల్ల ఎలాంటి ఉపయోగం లేదన్నారు. వరి పంట కనీసం మద్దతు ధర కూడా లేకపోవడంతో రైతులు ఉభయగోదావరి జిల్లాలో ఉండే రైతులు నష్టపోయారన్నారు. ఒక ఎకరాకు వరి 10 నుంచి 20 బస్తాలు దిగుబడి తగ్గిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల మేనిఫెస్టో రైతుల గురించి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలు ఏది అమలు కావడం లేదు అన్నారు. టిడిపి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకంలో 20 వేలు, ఇస్తామని ప్రకటించి, మొదటి విడత ఇవ్వలేదన్నారు. కౌలు రైతులు కూడా అన్నదాత సుఖీభవ పథకంలో ఇస్తామని చెప్పి వారిని కూడా చేర్చకపోవడం దారుణం అన్నారు. కౌలు రైతులకు ప్రత్యేక చట్టం తీసుకొస్తామని చెప్పిన చంద్రబాబు వాటిని ఎంతవరకు అమలు చేయలేదన్నారు. 23 రకాల పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని కేంద్రం ప్రకటించిందని తెలిపారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం ఏ ఒక్క పంట కూడా గిట్టుబాటు ధర ఇవ్వకపోవడంతో రైతులు అప్పుల్లో కూలిపోయారని వెల్లడించారు. వ్యవసాయ ఖర్చులు పెరిగిపోతున్న రైతులకు పండించే పంటలు గిట్టుబాటు ధర ఒకపక్క ఇవ్వకపోగా, ఇంకొకపక్క యూరియా ధరలు బస్తాపై 100 నుంచి 150 రూపాయలు అదనంగా పెరిగిపోయాయని తెలిపారు. చిత్తూరు జిల్లాలో మామిడి రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తామని ఎన్నికల మేనిఫెస్టో చంద్రబాబు హామీ ఇచ్చారన్నారు. జిల్లాలో మామిడి రైతులు పంటను బాగా పండించినా కూడా టన్నుకి ఎనిమిది రూపాయలు ఫ్యాక్టరీ ధర కొనుగోలు చేయాలని, నాలుగు రూపాయలు ప్రభుత్వం చెల్లిస్తుందని ప్రకటించడం జరిగిందన్నారు. ఫ్యాక్టరీ యాజమాన్లు రైతుల నుంచి మూడు నుంచి నాలుగు రూపాయలకు కొనుగోలు చేసి వారికి మద్దతు ధర లేకుండా చేశారన్నారు. జిల్లా కలెక్టర్ చెప్పినా కూడా ఫ్యాక్టరీ యాజమాన్యం పట్టించుకోలేదన్నారు. మిర్చి రైతులకు గతంలో క్వింటలు 24 వేల రూపాయలు వచ్చేదని ఇప్పుడు 8రూపాయలకు పడిపోయిందని గుర్తు చేశారు. పొగాకు రైతులకు 18 వేల ధర వస్తే ఇప్పుడు 6 వేల నుంచి 9 వేల పడిపోయింది అన్నారు. మొక్కజొన్న పంట 2,400 రూపాయలు మద్దతు ధర గతంలో ఉంటే ఇప్పుడు 16 వందల రూపాయలకు పడిపోయిందన్నారు.

ఉల్లి రైతులు ధర లేదని రెండు రూపాయలకు పడిపోయిందని గుర్తు చేశారు. పులి రైతులకు చంద్రబాబు 12 వేల రూపాయలు ఇస్తామని చెప్పి ఆ తర్వాత ఎకరాకి 2 వేలు ఇస్తామని అది కూడా ఇవ్వలేదు అన్నారు. టమేటా ఒక్క రూపాయికి పడిపోయిందన్నారు. శనగ పంట గతంలో పదివేల రూపాయలు ధర ఉంటే ఇప్పుడు 7 వేల500 రూపాయలుకు పడిపోయిందని అన్నారు. ఏ పంటకు గిట్టుబాటు రైతాంగానికి లేకపోవడం వల్ల రైతుల అప్పుల ఊబిలో కూలిపోయారన్నారు. అన్నదాత సుఖీభవ పథకంలో 50 లక్షల మంది రైతులు ఉంటే వాటిని సంఖ్య తగ్గించడం దారుణమన్నారు. అన్నదాత సుఖీభవ పథకంలో రైతుల సంఖ్య పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఉచిత పంటలకు భీమా సౌకర్యం కూడా ఎత్తివేయడం దారుణమన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పంటలకు భీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.

## సాగు సిరులకు పంచసూత్రాలు..





**ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోండి**

**పంట మార్పిడి, ఉద్యాన పంటలపై దృష్టిపెట్టండి**

**సాంకేతికతను వ్యవసాయ పనులకు జోడించండి**

**అన్నదాతలతో జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ**

**విజయవాడ, డిసెంబర్3(నినాదం):** వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే పంచ సూత్రాల లక్ష్యమని.. రైతులు ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని సాధికారత సాధించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. బుధవారం నందిగామ మండలం, ఐతవరంలోని రైతుసేవా కేంద్రంలో జరిగిన రైతన్నా.. మీకోసం కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ పాల్గొన్నారు. తూర్పుగోదావరి జిల్లా, గోపాలపురం నియోజకవర్గం, నల్లజర్ల రైతుసేవా కేంద్రంలో పాల్గొని గౌరవ ముఖ్యమంత్రి చేసిన ప్రసంగం ప్రత్యక్ష ప్రసారాన్ని రైతులతో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ రైతును రాజును చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం నుంచి మద్దతు అనే అయిదు విధానాలతో స్పష్టమైన కార్యాచరణతో ముందుకెళ్తోందని వివరించారు. డ్రిప్, స్పిం÷–రకర్ల సేద్యాన్ని విస్తరించి, నీటి వినియోగ సామర్థ్యాన్ని 40 శాతం 50 వరకు పెంచి రైతు ఉత్పాదకతలో ప్రగతికి ప్రభుత్వం కృషిచేస్తోందన్నారు. నీటి వనరుల సమర్థ వినియోగం, లాభాలు ఎక్కువగా వచ్చే ఉద్యాన పంటలను సాగు చేయడంతో పాటు వ్యవసాయ డ్రోన్లు, యంత్ర పరికరాలను ఉపయోగిస్తూ అగ్రీ టెక్‌కు చేరువకావాలన్నారు. ప్రభుత్వాలు అమలుచేస్తున్న అన్నదాత సుఖీభవ–పీఎం కిసాన్, పీఎం ఫసల్ బీమా యోజన, వాతావరణ ఆధారిత పంటల బీమా తదితర పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పాడి పశువులు, జీవాల పెంపకం వల్ల అదనపు ఆదాయాన్ని పొందవచ్చుని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడీ ఐకే శ్రీనివాసరావు, గ్రామ వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి, పాల్గొన్నారు.

## వివేకా హత్యపై.. సిబిఐ కోర్టులో సునీత కేసు

**• త్వరగా విచారణ జరపాలని వినతి**

**కడప, డిసెంబర్3(నినాదం):** మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో సమగ్ర దర్యాప్తు జరపాలని సీబీఐ కోర్టులో ఆయన కూతురు సునీతారెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. సునీత దాఖలు చేసిన పిటిషన్‌పై బుధవారం న్యాయస్థానం విచారణ చేసింది. ఈ క్రమంలో సునీత వేసిన పిటిషన్‌పై వాదనలు పూర్తి అవడంతో తీర్పును రిజర్వ్ చేసింది సీబీఐ కోర్టు. ఈ నెల 10వ తేదీన తీర్పు వెల్లడించనుంది సీబీఐ కోర్టు. ఈ కేసులో తదుపరి దర్యాప్తు జరిపించేలా సీబీఐకు న్యాయస్థానం ఆదేశాలు ఇవ్వాలంటూ సునీత న్యాయవాదులు వాదనలు వినిపించారు. తన తండ్రి హత్య కేసులో సమగ్ర దర్యాప్తు జరపకపోతే అసలైన వ్యక్తులు తప్పించుకునే ప్రమాదం ఉందని పేర్కొన్నారు సునీత. ఇదే కేసులో సప్లమెంటరీ ఛార్జ్‌షీట్ దాఖలు చేసేలా సీబీఐకి ఆదేశాలు ఇవ్వాలని సీబీఐ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు సునీత తరుపు న్యాయవాది. ఈ కేసులో సమగ్ర దర్యాప్తు జరిపితే ఇప్పటివరకు వెలుగు చూడని సంచలన విషయాలు బయటకు వస్తాయని అభిప్రాయపడ్డారు సునీతారెడ్డి.

## శ్రీశైలంలో శివస్వాములకు ఉచిత దర్శనం


**7వ తేదీ వరకు సాధారణ భక్తులకు స్పర్శ దర్శనాల రద్దు**



**నంద్యాల, డిసెంబర్3(నినాదం):** శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఇరుముడి కలిగిన శివస్వాములకు మాత్రమే ఉచిత స్పర్శ దర్శనం కల్పించాలని నిర్ణయించింది. భక్తుల రద్దీ నేపథ్యంలో ఈనెల 7వ తేదీ వరకు సాధారణ భక్తులకు స్పర్శ దర్శనాన్ని రద్దు చేసింది దేవస్థానం. శివస్వాములకు మాత్రమే విడతల వారీగా స్పర్శదర్శనం కల్పించాలని నిర్ణయం తీసుకుంది. ఈనెల 7వ తేదీ వరకు సాధారణ భక్తులకు స్వామివారి అలంకార దర్శనానికి మాత్రమే అనుమతి ఇచ్చింది. ఆన్‌లైన్ ద్వారా భక్తులు భారీగా స్పర్శదర్శనం కోసం నమోదు చేసుకుంటున్నారు. భక్తులు భారీగా తరలివస్తుండటం, మరోవైపు శివస్వాములు కూడా మాల తీయడానికి ఆలయానికి పెద్ద సంఖ్యలో తరలి రావడంతో స్పర్శ దర్శనానికి సమయం పడుతోంది. ఈ క్రమంలోనే ఇరుముడి కలిగిన శివస్వాములకు మాత్రమే స్పర్శ దర్శనం కల్పించాలని దేవస్థానం నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. యితే, సాధారణ భక్తుల రద్దీకి అనుగుణంగా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. దర్శనం కోసం కంపార్టుమెట్లలో వేచి ఉండే భక్తులకు అల్పాహారాలు, తాగునీరు, తదితర వసతులను ఎప్పటికప్పుడు కల్పిస్తున్నారు. ఈ మేరకు ఆలయ అధికారులు ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. మరోవైపు.. వీఐపీలు కూడా పరమేశ్వరుడి దర్శనానికి వస్తోండటంతో పోలీసులు కూడా ఆలయం వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేపడుతున్నారు.

## అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలి

**• జనసేన ముఖ్యనేతల సమావేశంలో పవన్ దిశానిర్దేశం**



**మంగళగిరి, డిసెంబర్3(నినాదం):** జనసేన పార్టీ నాయకులు, శ్రేణులు తమ పంచాయతీల నుంచి పార్లమెంట్ నియోజకవర్గం వరకు అభివృద్ధిలో భాగం కావాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు. మంగళగిరిలోని జనసేన కేంద్ర కార్యాలయంలో పార్టీ ముఖ్యనేతలతో పవన్ సమావేశం నిర్వహించారు. అనంతరం సమావేశంలో ఆయన మాట్లాడారు. తమ ప్రాంత అభివృద్ధిలో అక్కడ అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో క్రియాశీలకంగా వ్యవహరించేలా పార్టీ శ్రేణులను ముందుకు తీసుకువెళ్దామన్నారు. జనసేన పార్టీ కమిటీల నిర్మాణంలో భాగంగామన్నారు. గ్రామ స్థాయిలో అయిదుగురు సభ్యులతో కమిటీని నియమించాలని, వారు గ్రామాభివృద్ధిలో భాగమయ్యేలా చేద్దామని తెలిపారు. అదే విధంగా మండల, అసెంబ్లీ, లోక్ సభ నియోజకవర్గాల అభివృద్ధిపై ఆయా కమిటీలు దృష్టి కేంద్రీకరించేలా ముందుకు తీసుకువెళ్లాలని సూచించారు. రాష్ట్ర స్థాయి నుంచి క్షేత్ర స్థాయి వరకూ జనసేన పొందిన నామినేటెడ్ పదవుల వివరాలను పరిశీలించారు పవన్ కల్యాణ్. మిగిలిన పదవుల భర్తీపై పలు సూచనలు చేశారు. కూటమి ధర్మాన్ని అనుసరించి ముందుకు వెళ్లడంతోపాటు, పార్టీ కోసం చిత్తశుద్ధితో పని చేసినవారికి వివిధ దశల్లో గుర్తింపు, బాధ్యతలను అందించే దిశగా కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. పార్టీ కమిటీల నియామకంపై పవన్ పలు సూచనలు ఇచ్చారు. పవన్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామ స్థాయి నుంచి నియోజక వర్గ స్థాయి వరకూ పార్టీ కార్యక్రమాల నిర్వహణ బాధ్యతలకు అయిదుగురు చొప్పున సభ్యులతో కమిటీలు ఏర్పాటు చేయాలి. ఆ సభ్యులు స్థానికంగా అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించాలి. ఇప్పటికే పైలెట్ ప్రాజెక్ట్ గా పిఠాపురంలో నియోజకవర్గ స్థాయిలో అయిదుగురు సభ్యులతో కమిటీ ఏర్పాటైంది.. ఆ కమిటీ పని తీరును మదింపు చేసి రాష్ట్రవ్యాప్తంగా గ్రామ, మండల, నియోజకవర్గ కమిటీలు రూపకల్పన చేయాలి. పార్టీ అంతర్గత వ్యవహారాలకు సంబంధించి నెలకొనే అంశాలను పరిష్కరించేందుకు ఉద్దేశించిన కాన్ ఫ్లిక్ట్ మేనేజ్మెంట్ విభాగాన్ని కేంద్ర కార్యాలయం నుంచే పర్యవేక్షించాలి. ఈ విభాగంలో 11 మంది వరకు సభ్యులను నియమించాలి. ఈ విభాగం ముందుకు వచ్చే అంశం ప్రాధాన్యం, తీవ్రతను బట్టి ముగ్గురు లేదా మొత్తం విభాగంలోని సభ్యులు చర్చించి పరిష్కరించాలని పార్టీ అధినేత పవన్ దిశానిర్దేశర చేశారు. ఇకపై ప్రతి కమిటీలో మహిళలకు స్థానం కల్పించాలని స్పష్టం చేశారు. అయిదుగురు సభ్యులు ఉండే కమిటీలో తప్పనిసరిగా ఒకరు, గరిష్టంగా ఇద్దరు వీర మహిళలు సభ్యులుగా ఉండాలి.. 11మంది సభ్యులు ఉండే కమిటీ ముగ్గురు వీర మహిళలకు స్థానం ఇస్తూ కమిటీలు ఉండాలని నిర్ణయించారు.

## ఎన్నికల సంస్కరణలపై
# చర్చించే దమ్ముందా ?

సంపాదకీయం

పార్లమెంట్ బృహత్తర బాధ్యతను నిర్వహించాల్సిన సమయం వచ్చింది. సమగ్ర ఎన్నికల సంస్కరణలకు శ్రీకారం చుట్టాలి. దీనిపై పార్లమెంటులో విస్తృతంగా చర్చించాలి. అప్పుడే ఎన్నికల సంస్కరలప చర్చకు అర్థం ఉంటుంది. రాజ్యాంగం గురించి గొప్పగా మాట్లాడుతున్న వారు అప్పుడు రాజ్యాంగ వ్యవస్థ అయిన ఎన్నికల సంఘంపై విమర్శలు చేయకుండా చూడాలి. అలా చేస్తే శిక్షార్హులు అయ్యేలా చేయగలగాలి. సర్‌పై చర్చకు అనుమతించినందున పార్లమెంటులో ఈ అంశాలన్నీ చర్చించాలి. అనేకానేక అంశాలు చర్చ చేయాలి. దేశానికి గుదిబండగా మారిన గవర్నర్ వ్యవస్థ, మండలి వ్యవస్థ, ఒకే వ్యక్తి వరుసగా చట్టసభలకు ఎన్నికవ్వడం, డబుల్ పెన్షన్లు పొందడం వంటివన్నీ ఈ ఎన్నికల సంస్కరణలపై జరిగే చర్చలో భాగం కావాలి. అప్పుడే ప్రభుత్వ చిత్తశుద్ధి కూడా బయట పడుతుంది. అలాగే విపక్షాల నిజాయితీ కూడా ప్రజలకు తెలుస్తుంది. ఎన్నికల సంస్కరణలపై తూతూ మంత్రంగా చర్చించకుండా ఈ అంశాలను చర్చించాలి. విపక్షాల సూచనలనలు పరిగణించాలి. అంతా కలసి సమగ్ర ఎన్నికల విధానం రూపొందించాలి. అలాగే ఇటీవల పదవీ విరమణ చేస్తూ..సుప్రీం ప్రధాన న్యయామూర్తి బిఆర్ గవాయ్ చేసిన వ్యాఖ్యలను కూడా చర్చించాలి.ఎస్సీల్లో క్రిమిలేయర్ వర్తింప చేయాలన్న సూచనలు సభముందు చర్చించాలి. ఇకపోతే... ఇంతగా టెక్నాలజీ పెరిగినా..దానిని కేంద్ర ఎన్నికల సంఘం వినియోగించుకోవడం లేదేమో అని అనిపిస్తోంది. ఓటర్ల జాబితా మొదలు, ఓటరు నమోదు ప్రక్రియన సులువుగా చేయడం, లేని ఓట్లను తొలగించడం అన్నది సులువుగా జరగాలి. కానీ అలా జరగడం లేదనడానికి సర్ ప్రక్రియపై వస్తున్న ఆరోపణలు రుజువు చేస్తున్నాయి. ఇటీవల ఉడాయ్ 2కోట్ల ఆధార్ కార్డులన నంబర్లను తొలగించింది. ఎక్కడా గందరగోళ రాలేదు. కాన ఓటు వషయంలో మాత్రం గందరగోళం ఏర్పడుతోంది. పక్కాగా ఓటు నమోదు, జాబితా రూపకల్పన, ఓటు అడ్రస్ మార్చుకోవడం అన్నది కంప్యూటర్ ముందు కూర్చుంటే అయిపోవాలి. నకిలీ ఓటు నమోదయితే కఠిన శిక్షలు అమలు కావాలి. మనదేశంలో తప్పులకు కఠిన శిక్షలు లేకపోవడం వల్లనే నేరాలకు ఆస్కారం ఏర్పడుతోంది. ఇప్పటికైనా కేంద్ర ఎన్నికల సంఘం ఈ తరహాలో ఆలోచన చేయాలి. ఓటును ఆధార్‌తో అనుసంధానం చేయడమే గాకుండా పక్కా ఓటరు కార్డు, జాబితాను రూపొందించాలి. సర్ లాంటి ప్రక్రియను ప్రతి ఎన్నికలకు ముందు జరపాలి. దొంగ ఓట్లను, చనిపోయిన వారి ఓట్లను నిరంతరం తొలగించేలా వ్యవస్థను రూపొందించాలి. ఇకపోతే భారత ఎన్నికల సంఘం 12 రాష్ట్రాలు , కేంద్ర పాలిత ప్రాంతాల్లో నిర్వహిస్తున్న ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ఐఆర్, దాని అమలు విధానం సర్వత్రా చర్చనీయాంశంగా మారిన నేపథ్యంలో భవిష్యత్‌లో ఇలాంటి వివాదాలు రాకుండా పక్కాగా లక్ష్యాలను నిర్దేశించేలా పార్లమెంట్ చట్టాలను ఆమోదించాలి. కేరళ, తమిళనాడు, పశ్చిమ బెంగాల్‌తోపాటు గుజరాత్‌లో సర్‌పై వివాదాలు రాకుండా చేయగలగాలి. ఇకపోతే బిఎల్ఓల మృతి వార్తలను దీనికి ఆపాదిస్తూ అసలు వ్యవస్థ పనిచేయకుండా చేయాలన్న మమతా బెనర్జీ లాంటి వారికి గట్టిగా సమాధానం చెప్పాలి. బీహార్‌లో ప్రారంభమైన ఎస్ఐఆర్ పక్రియ రాజ్యాంగబద్ధతపై సుప్రీంకోర్టు విచారించింది. ఇసి నుంచి వివరాలు తీసుకుంది. అయినా వివాదాలు సృష్టంచేందకు విపక్షాలు చేస్తున్న ప్రయత్నాలు సరికాదు. ఇది రాజ్యాంగ విధులను అడ్డుకోవడం తప్ప మరోటి కాదు. ఓటర్లు బూత్ లెవల్ అధికారుల ద్వారా అందజేయ బడిన ఎన్యూమరేషన్ ఫారాలను నింపి, తమ వివరాలను 2002-2005 నాటి ఓటర్ల జాబితాలతో సరిపోల్చాలి. 12 రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాల్లో ఎక్కువ మంది ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేశామని ఇసిఐ చెబుతున్నది. నిజమైన ఓటర్లు నింపాదిగా ఉండవచ్చు. వచ్చే నెలలో విడుదల కాబోయే ముసాయిదా జాబితాల్లో నమోదుకి అవసరమైన పత్రాలపై కూడా గందరగోళం లేకుండా చూడాలి. ఇంటింటికీ వెళ్లాలని చెప్పిన మార్గదర్శకాలకు అనుగుణంగా క్షేత్రస్తాయిలో బిఎల్‌వోలు పనిచేయాలి. పక్కాగా సమాచారం సేకరించాలి. ప్రతి ఓటరూ పాత రికార్డులు లేదా ఇసిఐ పేర్కొన్న పత్రాల ఆధారంగా తన చెల్లుబాటు నిరూపించాలి. సవరించిన జాబితాల్లో తప్పుడు నమోదు సమస్యలను కూడా పరిశీలించడం ద్వారా ఎక్కడా ఎలాంటి అపోహలకు తావులేకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఎన్నికల సంఘానిదే. సార్వత్రిక వయోజన ఓటుహక్కును పరిరక్షించేందుకు, సాంకేతిక ఆధారిత డీ డూప్లికేషన్ తోపాటు, మరింత ఓర్పుతో ఇంటింటికీ వెళ్లి ధృవీకరణ చేసే పద్ధతిని ఇసిఐ ఎంచుకోవాలి. ప్రధానంగా టెక్నాలిజితో నకిలీ ఓట్లకు చెక్ పెట్టవచ్చు. ఎఐ వినియోగం పెంచుకోవాలి. వయోజనులందరికీ ఓటుహక్కు పరిరక్షణ కంటే మరో ధర్మం ఉండరాదు. ఎన్నో సంవత్సరాలుగా ఓటర్ల జాబితాల్లో ఉన్న పౌరులు తమ అర్హతను నిరూపించుకోవాల్సిన పరిస్థితి రాకుండా చూడాలి. ఖచ్చితమైన నమోదు బాధ్యతను కేంద్ర ఎన్నికల సంఘం పాటించాలి.

# గురు శ్రేష్ఠుడు దత్తాత్రేయుడు

**శ్రీ దత్తాత్రేయ స్వామి త్రిమూర్తుల (బ్రహ్మ, విష్ణుమూర్తి, మహేశ్వరుడు) స్వరూపం. గురుతత్వానికి మొదటివాడు అవడంవల్ల ఈయనకు ఆదిగురువనే పేరు ఉంది. తమ పరీక్షలో నెగ్గిన అనసూయ త్రిమూర్తులు తనకు బిడ్డలుగా పుట్టాలని కోరిన విధంగా త్రిమూర్తుల వరం ప్రకారం విష్ణుంశతో మార్గశిర శుద్ధ పౌర్ణమి రోజున అత్రి, అనసూయ దంపతులకు దత్తాత్రేయుడు జన్మించాడు. దత్తా అనే పదానికి "సమర్పించిన" అనే అర్థముంది, త్రిమూర్తులు అత్రి మహర్షి మరియు అనసూయ దంపతులకు పుత్రుడి రూపంలో తమను తాము "సమర్పించు కున్నారు" కనుక అతడికి దత్తా అని పేరు వచ్చింది. ఇతడు అత్రి కుమారుడు కాబట్టి తన పేరు "ఆత్రేయ" అయింది. ఆయన ఎందరో మహా పురాణపురుషులకు, దేవతలకు జ్ఞానబోధ, సహాయము చేసిన ఉదాహరణలు వివిధ పురాణాలలో ప్రస్తావించ బడ్డాయి.**



శ్రీమహావిష్ణువు ఇరవై ఒక్క అవతారాలలో ఆరవది దత్తాత్రేయ అవతారమని శ్రీమద్భాగవతం చెబుతోంది.దత్తాత్రేయుడు శ్రీమన్నారాయణుడి అవతారమని భాగవతం మరియు విష్ణుపురాణం ఘోషిస్తున్నాయి. అత్రి మహర్షి, అనసూయ దంపతుల తనయుడిగా జన్మించాడు దత్తాత్రేయుడు. ఆ దంపతులు ఓంకారాన్ని ధ్యానిస్తూ మహాతపస్సు చేశారు. ఆ సాధనకు మెచ్చి ఓ దివ్య తేజస్సు ప్రత్యక్షమైంది. ఆ కాంతిపుంజంలో త్రిమూర్తులు దర్శనమిచ్చారు. ఆ ముగ్గురు మూర్తుల అంశగా దత్తుడు వారికి జన్మించాడు. అత్రి...అంటే త్రిగుణాతీత స్థితికి చేరుకున్నవాడని అర్థం. అతడి అర్ధాంగి అనసూయ...అసూయ లేనిది. నిజానికి ఇవి పేర్లు కాదు...ఆ ఆలూమగల సుగుణాలు. ఆ సద్గుణ సంపన్నుల బిడ్డగా జన్మించాడు దత్తుడు. దత్తుడిది జ్ఞానావతారం. మహాభారతంలో దత్తాత్రేయుడు అత్రి పుత్రుడిగా కాకుండా అత్రి మహర్షి వంశ వృక్షంగా ప్రస్తావించ బడతాడు . మాఘ కవి రచించిన శిశుపాల వధ కావ్యం కూడా దత్తాత్రేయుని అత్రి పుత్రుడిగా కాకుండా అత్రి వంశవృక్షంగా పేర్కొంటోంది. కార్తవీర్యార్జునుడికీ, పరశు రాముడికీ, యదువంశ మూల పురుషుడు యదువుకూ...ఇలా ఎంతోమందికి జ్ఞానాన్ని బోధించాడు దత్తగురుడు.దత్తజయంతీనాడు ఆస్తికులు...జప తపాలతో, పూజలతో గడుపుతారు. పగలంతా ఉపవాసం చేసి, సాయంత్రం భజనలూ సత్సంగాలూ నిర్వహించు కుంటారు. దత్తచరిత్ర, అవధూత గీత తదితర గ్రంథాల్ని పారాయణ చేస్తారు. 'ఆది గురువు' అని పురాణ గ్రంథాల, గురుచరిత్ర'ల ప్రకారం, అయిదు దత్తాత్రేయ అవతారాలు ప్రాచుర్యంలో ఉన్నాయి. షిరిడీ సాయిబాబా ని దత్తాత్రేయ అవతారంగా భావిస్తారు. అలాగే

**శ్రీపాద వల్లభుడు...**
శ్రీపాద వల్లభ స్వామి దత్తాత్రేయుడి తొలి అవతార మనీ, ఆయన 13వ శతాబ్దం నాటి వాడనీ ప్రతీతి. అప్పలరాజు శర్మ, సుమతి దంపతులకు ఆంధ్రప్రదేశ్‌లోని పిఠాపురంలో జన్మించిన శ్రీపాద వల్లభుడు పదహారేళ్ళ వయసులో కురువ పురానికి చేరి, ఆ ప్రాంతాన్నే తన కార్యక్షేత్రంగా చేసుకున్నారనీ, కృష్ణా తీరంలోనే అవతార సమాప్తి చేశారనీ గురుచరిత్రలు చెబుతున్నాయి. దేశంలోని మూడు గయ క్షేత్రాల్లో పాదగయ పిఠాపురంలో ఉంది. అంతేకాదు, అష్టాదశ శక్తి పీఠాల్లో పురుహూతికా పీఠం కూడా ఇక్కడే ఉంది.

**శ్రీ నరసింహ సరస్వతి...**
దత్తాత్రేయుడి రెండవ అవతారంగా భక్తులు పూజించే శ్రీ నరసింహ సరస్వతి మహారాష్ట్రలోని కరంజ గ్రామంలో జన్మించారు. ఆయన 1378-1459 మధ్య జీవించినట్టు చెబుతారు. ఎనిమిదేళ్ళ వయసులో సన్యాసాశ్రమం స్వీకరించిన నరసింహ సరస్వతి జీవిత గాథనూ, ఆయన మహిమలనూ ఆయన శిష్యుడు శ్రీ సిద్ధ సరస్వతి 'శ్రీ గురు చరిత్ర'గా రాశారు. దాన్నీ గంగాధర సరస్వతి మరాఠీలోకి అనువదించారు. అనేక భాషల్లోకి అనువాదమైన ఈ రచన దత్త భక్తులకు నిత్య పారాయణ గ్రంథం. మహారాష్ట్రలోని గంధర్వపురం (గాణగాపురం)లో నివసించిన నరసింహ సరస్వతి శ్రీశైలం వద్ద కృష్ణా నదిలో అంతర్ధాన మయ్యారట. భీమ-అమరజ నదీ సంగమ స్థలమైన గాణగాపురం దత్త క్షేత్రంగా ప్రసిద్ధి చెందింది.

**శ్రీ స్వామి సమర్థ...**
అక్కల్‌కోట మహారాజ్‌గా ప్రాచుర్యం పొందిన శ్రీ స్వామి సమర్థను అపర దత్తావతారంగా భక్తులు పూజిస్తారు. భారతదేశం లోని వివిధ పుణ్య క్షేత్రాలనే కాకుండా, నేపాల్, చైనా, టిబెట్ లను కూడా ఆయన సందర్శించారని కథనాలు. సన్నిహితులైన భక్తులకు వారి వారి అభీష్టాలను అనుసరించి ఆయన దర్శనమిచ్చే వారట. 1856లో మహారాష్ట్రలోని అక్కల్ కోట చేరుకున్న స్వామి సమర్థ 1878లో పరమపదించే వరకూ అక్కడే గడిపారు. అక్కల్‌కోటలోని ఆయన సమాధి, ఆలయం ఆరాధనీయ స్థలాలుగా ఉన్నాయి.

**శ్రీ మాణిక్య ప్రభు...**
సాధువు, వేదాంతి, కవి అయిన మాణిక్య ప్రభువు ఆధ్యాత్మిక ఐక్యతను బోధించిన దత్తాత్రేయ అవతారంగా పూజలందు కుంటున్నారు. 1817లో కర్నాటకలోని బసవ కల్యాణ సమీపంలో ఉన్న లదవంతిలో ఆయన జన్మించారు. దేశమంతటా ఆధ్యాత్మిక యాత్రలు సాగించిన ఆయన చివరికి మాణిక్‌నగర్ చేరుకొని, 1865లో అవతార సమాప్తి వరకూ తన శేష జీవితాన్ని అక్కడే గడిపారు. అక్కడ ఆయన దర్బారు, మహా సమాధి ఉన్నాయి. మతాలన్నీ ఒక్కటే అని చాటిన ఆయన ప్రతి రోజూ దర్బార్ నిర్వహించి, భక్తుల సందేహాలను తీర్చేవారు.మార్గశిర శుక్ల పక్ష చలి కాలం పిత్త ప్రాధాన్యత కలిగి, అజీర్ణ సంబంధమ్కెన రోగాలు ఎక్కువగా వస్తాయి. ఇది పగలు తక్కువ, రాత్రి ఎక్కువగా ఉండేకాలం. కావుననే ఈ కాలంలో వ్రతాచరణ పేరుతో మన పెద్దలు ఉపవాసాలు విధించారు. ఆ ఆచరణలో భాగంగానే దత్త నవరాత్రులు, దత్తజయంతి జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నది.

-రామ కిష్టయ్య సంగన భట్ల,
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్
9440595494

# అజరామరం ఆ గానం

### డిసెంబర్ 4 ఘంటసాల జయంతి

భారతావనిలో ఎందరో గాయకులు ఉద్భవించారు. ఎందరో అవార్డులు, రివార్డులు అందుకున్నారు. కాని సంగీత ప్రియుల హృదయాలలో సుస్థిర స్థానాన్ని పొందిన ఘనత ఘంటసాల మాస్టారుకే దక్కుతుంది. ప్రముఖ గాయకులుగా, తెలుగు సినీ సంగీత దర్శకులుగా, జైలు కెళ్ళిన స్వాతంత్ర్య సమర యోధులుగా ఎనలేని కీర్తినార్జించిన గాన గంధర్వుడు తెలుగువాడు కావడం గర్వకారణం. 1922 డిసెంబర్ 4న గుడివాడ సమీప చౌటపల్లి గ్రామంలో ఘంటసాల సూర్యనారాయణ, రత్నమ్మలకు జన్మించిన వేంకటేశ్వరరావు నామాంకితుడైన ఘంటసాల, బాల్యం నుండే సంగీతం పట్ల మక్కువ కలిగి ఉన్నారు. కచేరీలలో తండ్రి మృదంగం సహకారం అందించడానికి వెళు తూ, కుమారుడిని భుజంపై ఎత్తుకుని పాటలు




పాడుకుంటూ తీసుకెళ్ళేవారు. కచేరీలలో నాట్యం చేస్తూ, బాల భరతుడు అనిపించు కున్నారు, తాము గొప్ప సంగీత విద్వాంసుడు కావాలనే తమ 11వ ఏట మరణించిన తండ్రి ఆకాంక్షను సాకారం చేయ దృఢ సంకల్పులై, ఒకసారి ఒక సంగీత కచేరీలో పోటీపడి ఓటమి చెందగా, పట్టుదల మరింత పెరిగి, గురుకులాలలో చేరి, కట్టుబాట్లకు తట్టుకోలేక తిరిగి వచ్చేసారు. కొందరు విద్వాంసుల ఇళ్ళల్లో బట్టలుతికి, వంటచేసి, సంగీతా భ్యాసం చేసి, తర్వాత తమ దగ్గరున్న నలభై రూపాయల విలువైన బంగారు ఉంగరాన్ని కేవలం ఎనిమిది రూపాయలకే విక్ర యించి, ఆంధ్రరాష్ట్రంలోని ఏకైక సంగీత కళాశాల ఉన్న విజయ నగరానికి చేరుకున్నారు. రోజుకో ఇంటిలో భోజనం చేస్తూ, జోలెకట్టి అడుక్కుంటూ, ఎల్లమ్మ గుడిలో తల దాచుకున్న ఘంటసాలను పట్రాయని సీతారామశాస్త్రి యాదృచ్ఛికంగా చూడడం, తన ఇంట ఉచితంగా శిక్షణ నివ్వడానికి శాస్త్రి అంగీకరించడం ఘంటసాల జీవితాన్ని మలుపు తిప్పిన సంఘటన. పేదవాడైన శాస్త్రి, ఘంటసాలకు మధూకర (ఉంఛ వృత్తి) నేర్పించారు. తర్వాత కళాశాలలో చేరి, 4ఏళ్ళ కోర్సును రెండేళ్లకే పూర్తి చేశారు. కొన్నాళ్ళు విజయ నగరంలో కచేరీలు చేసి స్వగ్రామం చౌటపల్లికి చేరుకుని, ఉత్సవాలలో, వివాహ తదితర సందర్భాలలో గాన కచేరీలు చేసి, పాఠాలు నేర్పారు. 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని, రెండేళ్ళు అలీపూర్ జైల్లో కఠిన కారాగార శిక్ష అనుభవించారు. 1944 మార్చి 4న తమ మేనకోడలు సావిత్రిని పరిణయమాడారు. తమ వివాహ సందర్భంలో స్వయంగా సంగీత కచేరీ చేశారు. అత్తవారి ఊరిలో సముద్రాల రాఘవాచారిని కలవగా, ఆయన సూచనపై, రెండు మాసాలు కచేరీలు చేసి, సమకూర్చుకున్న డబ్బుతో, అప్పు చేసి మద్రాసుకు చేరుకున్నారు. రాఘవాచారి ద్వారా నాటి సినీ ప్రముఖులైన చిత్తూరు నాగయ్య, బి.ఎన్.రెడ్డిల సమక్షంలో పాటలు పాడి, ప్రశంసాపాత్రు లైనారు. పానగల్ పార్కులో నిద్రిస్తూ సముద్రాల చొరవతో మద్రాసు రేడియో కేంద్రంలో లలిత సంగీత గాయకునిగా అవకాశం పొందారు. కొన్ని గీతాలు రచించి, స్వరకల్పన చేసి, స్టేషన్ ద్వారా పాడారు. తర్వాత కాలంలో భువన విజయం పేరుతో వాటిని గ్రంథస్థం గావించారు. సినిమాలలో చిన్నచిన్న వేషాలు వేసారు. "స్వర్గసీమ" చిత్రంలో తొలిసారి నాగయ్య, బి.ఎన్.రెడ్డిలు అవకాశం ఇవ్వగా, భానుమతితో పాడిన పాటకు 118 రూపాయల పారితోషికం పొందారు. భానుమతి రామకృష్ణలు తీసిన రత్నమాల చిత్ర సహాయ సంగీత దర్శకత్వ అవకాశం పొంది, తర్వాత బాలరాజు, మనదేశం లకు సంగీత దర్శకులైనారు.

-రామ కిష్టయ్య సంగన భట్ల,
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్
9440595494

# తీర ప్రాంత పరిరక్షణలో నౌకాదళ అసమాన సేవలు

### డిసెంబర్ 4
### భారత దేశ నౌకాదళ దినోత్సవం

**భారత దేశములో నౌకాదళ దినో త్సవం ప్రతి సంవత్సరం డిసెంబరు 4 వ తేదీన జరుపు తారు. 1971 డిసెంబరు 4న భారత నేవీ, పాకి స్తాన్ అతిపెద్ద నౌకాశ్రయం అయిన కరాచి పోర్టుపై మెరుపు దాడి చేసి మూడు ఓడలను ముంచి వేసింది. రాత్రి సమయంలో భారత్ చేసిన ఈ దాడిని ఆపరేషన్ ట్రైడెంట్ అని అంటారు. దాని జ్ఞాపకార్థం, భారత దేశంలో నౌకాదళ దినోత్సవం ను జరుపుకుంటారు.**




నౌకా దళాల విజయాలు, దేశ రక్షణలో వారి పాత్రను గుర్తుచేసు కోవటానికి జరుపు కుంటారు.భారత దేశంలో క్రి.పూ.2300లో ప్రస్తుత గుజరాత్ లోని మంగ్రోల్ దగ్గర మొట్టమొదటి నౌకాతీరం నిర్మించబడినది. క్రీ.పూ. 4వ శతాబ్దంలో మౌర్య సామ్రాజ్యంలో మొదటిసారి నౌకా విభాగాన్ని ఏర్పరిచారు. చంద్రగుప్త మౌర్యుడి ప్రధానమంత్రి అయిన చాణక్యుడు తాను రచించిన అర్థ శాస్త్రంలో నవాధ్యక్ష పేరుతో నదీ జలాల వినియోగం గురించి నిర్దేశించాడు. బ్రిటిషు ప్రభుత్వం భారత దేశాన్ని పాలిస్తున్నప్పుడు 1830లో రాయల్ ఇండియన్ నేవిని ఏర్పరిచారు. ఇది 1946 నాటికి 78 ఓడలు, 2000 మంది సిబ్బంది కలిగి ఉండేది. 26 జనవరి 1950 న భారత దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం వచ్చిన రోజున నౌకా దళానికి ఇండియన్ నేవిగా, వాహకాలకు ఇండియన్ నావల్ షిప్ గా పేరు పెట్టారు.1961లో జరిగిన ఆపరేషన్ విజయ్ లోఇండియన్ నేవి మొట్ట మొదటి సారి యుద్ధంలో పాల్గొన్నది. 1965లో జరిగిన భారత్ - పాక్ యుద్ధంలో నేవి ఎక్కువ పాల్గొనక పోయిన తీర ప్రాంతాల పరిరక్షణలో కీలకపాత్ర వహించింది. 1971లో జరిగిన భారత్ - పాక్ యుద్ధంలో నేవి విశిష్టమైన పాత్ర పోషించింది. ఈ యుద్ధంలో పాకిస్తాన్ దగ్గర ఉన్న అత్యంత ప్రమాదకరమైన పి ఎన్ ఎస్ ఘాజి జలాంతర్గామిని ధ్వసం చేసి సముద్రంలో ముంచి వేసిన ఘనత ఐ ఎన్ ఎస్ - రాజ్ పుత్ కు దక్కుతుంది. ఐ ఎన్ ఎస్ నిర్ఘాట్, ఐ ఎన్ ఎస్ నిపత్ లు కరాచీ పోర్టను చుట్టిముట్టి మిగిలిన పాకిస్తాన్ పోర్టులతో రాకపోకలను, పాక్ సైన్యానికి సహాయాన్ని అడ్డుకొని భారత దేశానికి విజయాన్ని అందించడంలో ముఖ్యపాత్ర వహించాయి. భారతదేశ నావికా దళం భారత సైనిక దళాల యొక్క సముద్ర విభాగం, భారతదేశ రాష్ట్రపతి నౌకాదళానికి సర్వ సైన్యాధ్యక్షుడు. కేవలం దేశ రక్షణకే కాకుండా మానవతా సహాయాలకు, ప్రకృతి వైపరీత్యాలు సంభవించి నపుడు సహాయం కొరకు భారత ప్రభుత్వం నేవీని వినియోగిస్తుంది. 2004లో దక్షిణ భారత దేశాన సునామి సంభవించి నపుడు కొద్ది గంటల్లోనే నేవి 27 నౌకలు, 19 హెలీకాప్టర్లు, 06 యుద్ధ విమానా నౌకలు, 5000 మంది సిబ్బందితో ముందుగా సహాయ చర్యలు చేపట్టింది. నేవి చరిత్రలో ఇంత పెద్ద ఎత్తున సహాయ చర్యలు చేపట్టడం ఇదే ప్రథమం.భారత నావికాదళం దేశం యొక్క సముద్ర సరిహద్దులను భద్ర పరచుటలో, ఓడరేవు సందర్శనల ద్వారా, భారతదేశం అంతర్జాతీయ సంబంధాలను విస్తరించుటంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఉమ్మడి వ్యాయా మాలు, మానవతావాద మిషన్లు, విపత్తు ఉపశమనం మొదలైనవి వారి కర్తవ్యాలు. ఆధునిక భారతీయ నౌకాదళం హిందూ మహాసముద్ర ప్రాంతంలో తన స్థానాన్ని మెరుగు పరిచేందుకు వేగవంతమైన పునర్నిర్మాణంలో భాగంగా ఉంది. ఈ నివేదిక ప్రకారం 58,000 మంది సిబ్బంది, విమాన వాహక నౌక, పెద్ద రవాణా ఓడ, 15 యుద్ధ నౌకలు, 8 గైడెడ్ మిస్సైల్ డిస్ట్రాయర్లు, 24 కొర్వెట్టెలు, 13 సంప్రదాయ జలాంతర్గాములు, 1 అణు దాడి జలాంతర్గామి, 30 పెట్రోల్ ఓడలు, వివిధ సహాయక నౌకలు మొదలైనవి భారత నావికాదళంలో భాగం.భారత నావికా దళంలో తూర్పు కమాండ్ - విశాఖపట్నం, పశ్చిమ కమాండ్ - ముంబాయి దక్షిణ కమాండ్ - కోచి, అండమాన్ నికోబార్ నావల్ - పోర్ట్ బ్లెయిర్ అనే 4 కమాండ్ లు ఉన్నాయి. 1985 నుండి అణు జలాంత ర్గాములను నిర్మించడానికి కల్పాక్కం వద్ద ఉన్న అణు కేంద్రంతో కలసి నేవి కృషి చేస్తోంది.

-రామ కిష్టయ్య సంగన భట్ల
9440595494

# దివంగత రాష్ట్రపతి ఆర్.వెంకట్రామన్ జయంతి

### డిసెంబర్ 4 వెంకట్రామన్ జయంతి



ఆర్. వెంకట్ రామన్ గా చిర పరిచితులయిన రామస్వామి వెంకట్రామన్, తమిళ నాడుకు చెందిన సీనియర్ రాజకీయ నాయకులు, న్యాయవాది, భారత మాజీ రాష్ట్రపతి (1987 నుండి 1992) 1910 డిసెంబర్ 4న తమిళనాడు లోని తంజావూరు సమీపంలోని పట్టుకొట్టైలో జన్మించారు. మద్రాసు విశ్వ విద్యాలయంలో న్యాయశాస్త్రం అభ్యసించి 1935లో న్యాయవాద వృత్తిని చేపట్టారు.1947-1950 మధ్య కాలంలో మద్రాసు ప్రొవిన్షియల్ బార్ ఫెడరేషన్ కార్యదర్శిగా పని చేశారు. అలాగే పలు వాణిజ్య సంఘాలకు ఆయన నాయకత్వం వహించారు. 1953-54 మధ్యకాలంలో కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యదర్శిగా పని చేశారు. రక్షణ రంగం పటిష్టతకు ఆయన విశేష కృషి చేశారు. మద్రాసు హైకోర్టులోను, 1951లో సుప్రీం కోర్టులోను తన పేరును నమోదు చేయించుకున్నారు. ఆయన క్విట్ ఇండియా ఉద్యమం, స్వాతంత్రోద్యమాల్లో కీలక పాత్ర పోషించారు. వెంకట్రామన్ 1950లో భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ సభ్యుడిగా తాత్కాలిక పార్లమెంటుకు ఎన్నికయ్యారు.వెంకట్రామన్ 1952 నుండి 1957 వరకు, తర్వాత 1977 నుండి లోక్ సభ సభ్యులుగా ఉన్నారు. 1957 నుండి 1967 వరకు తమిళనాడు రాష్ట్రానికి పారిశ్రామిక, కార్మిక శాఖ మంత్రిగా పనిచేశారు. వెంకట్రామన్ కేంద్ర ప్రభుత్వంలో చేరి ఆర్థిక, పరిశ్రమల శాఖ (1980%-%82) మరియు రక్షణ శాఖ మంత్రిగా (1982%-%84) పనిచేశారు. వెంకట్రామన్ ఆర్థిక మంత్రిగా పని చేస్తూ, 1980-81, 1981-82 ఆర్థిక సంవత్సరాలకు బడ్జెట్ ప్రవేశ పెట్టారు. 1984-87 లో భారత ఉప రాష్ట్రపతిగా పనిచేసిన తరువాత, 1987 జూలైలో రాష్ట్రపతి పదవికి ఎన్నిక కాబడ్డారు. జూలై 25, 1987 నుండి జూలై 25, 1992 వరకు దేశ ప్రథమ పౌరునిగా ఉన్నారు. 1987 - 92 మధ్య రాష్ట్రపతిగా పని చేసిన ఆర్ వెంకట్రామన్ హయాంలోనే సంకీర్ణ ప్రభుత్వాల పాలన మొదలైంది. రాజీవ్‌గాంధీ 1989 ఎన్నికల్లో పరాజయం పాలు కాగా వి.పి.సింగ్ ప్రధాని అయ్యారు. ఆయన ప్రభుత్వం పతనం కావడంతో చంద్రశేఖర్ ప్రభుత్వం ఏర్పాటు చేయడం విశేషం. దక్షిణాది రాష్ట్రాల నాయకులు ఈ అత్యున్నత రాజ్యాంగ పదవిని అందుకుని తమ తమ ముద్రలు వేశారు.

-రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్
ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్
9440595494

## లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా ఎంపిల ఆందోళన

**న్యూఢిల్లీ,డిసెంబర్3(నినాదం):** మోడీ ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా బుధవారం ప్రతిపక్ష ఎంపీలు పార్లమెంటు ఆవరణలో నిరసన చేపట్టారు. ఈ నిరసనలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీ, ఇండియా బ్లాక్ ఎంపీలు పాల్గొన్నారు. 'కార్పొరేట్ జంగిల్ రాజ్‌కి నో ? కార్మిక న్యాయానికి ఎస్' అని రాసిన బ్యానర్లు పట్టుకుని ప్రతిపక్ష ఎంపీలు నిరసన తెలిపారు.కాగా, పార్లమెంటు సమావేశాల రెండో రోజు కూడా ఎస్ఐఆర్‌పై చర్చించాలని ప్రతిపక్షాలు పట్టుబట్టడంతో.. కేంద్ర ప్రభుత్వం దీనిపై డిసెంబర్ 9న చర్చించేందుకు ఆమోదించింది. డిసెంబర్ 1 నుంచి 19 వరకు పార్లమెంటు శీతాకాల సమావేశాలు జరగనున్నాయి.

## ప్రతిభావంతుడైన దౌత్యవేత్త మాజీ ప్రధాని గుజ్రాల్

**హైదరాబాద్,డిసెంబర్3(నినాదం):** ఇందర్ కుమార్ గుజ్రాల్ భారతదేశ రాజకీయ రంగంలో తన శాంతియుత దృక్పథం, దౌత్య చాతుర్యం, పరిసర దేశాలతో సత్సంబంధాలను నెలకొల్పడంలో ప్రత్యేకమైన ఘనత సాధించిన నేత. 1997 నుండి 1998 వరకు భారతదేశ 12వ ప్రధాన మంత్రిగా పనిచేసిన ఆయన, తన సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో ఎన్నో కీలక బాధ్యతలు నిర్వహించారు. "గుజ్రాల్ సిద్ధాంతం" అనే తన ప్రత్యేక దౌత్య విధానంతో దక్షిణాసియా దేశాల మధ్య శాంతి, సౌభ్రాతృత్వం, మరియు సహకారం పెంపొందించే ప్రయత్నం చేశారు.ఇందర్ కుమార్ గుజ్రాల్ 1919 డిసెంబర్ 4న, అప్పటి అవిభజిత పంజాబ్ లోని జీలం (ప్రస్తుత పాకిస్తాన్)లో ఒక దేశభక్తుల కుటుంబంలో జన్మించారు. ఆయన తల్లిదండ్రులు స్వాతంత్ర్య ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు. చిన్ననాటి నుంచే గుజ్రాల్‌లో దేశభక్తి భావం కలిగింది.విద్యాభ్యాసం కోసం లాహోర్ ఫోర్మాన్ క్రిస్టియన్ కాలేజీలో చేరి, ఆ తర్వాత పంజాబ్ యూనివర్శిటీలో పట్టభద్రుడయ్యారు.

# మరింతగా క్షీణించిన రూపాయి

**ముంబై,డిసెంబర్3(నినాదం):** యుఎస్ డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ కనిష్ఠ స్థాయికి పడిపోయింది. ఉదయం ట్రేడింగ్‌లో 6 పైసలు తగ్గి చరిత్రలో తొలిసారిగా 90.02కి చేరుకుంది. గ్రీన్‌బ్యాక్‌తో పోలిస్తే 89.96 వద్ద ప్రారంభమైన రూపాయి, రికార్డు స్థాయిలో 90.15కి చేరుకుంది. తరువాత కొంత కోలుకుని 90.02 వద్ద ట్రేడవుతోంది. ఇది దాని మునుపటి ముగింపు కంటే 6 పైసలు తగ్గింది. బ్యాంకులు అధిక స్థాయిలో యుఎస్ డాలర్లను నిరంతరం కొనుగోలు చేయడం, ఎఫ్ఐఐ ఇన్‌ఫ్లోలు కొనసాగడం దీనికి కారణమని చెబుతున్నారు. దేశీయ స్టాక్ మార్కెట్లలో, సెన్సెక్స్ 165.35 పాయింట్లు తగ్గి 84,972.92కు, నిఫ్టీ 77.85 పాయింట్లు తగ్గి 25,954.35కు చేరుకుంది. రూపాయి క్షీణత అకస్మాత్తుగా సంభవించలేదు. ఇది 2025 అంతటా క్రమంగా తగ్గుతూ వచ్చింది. అప్పుడప్పుడు తిరిగి పుంజుకునే సంకేతాలు వచ్చినప్పటికీ కొనసాగలేకపోయింది. 2025 ప్రారంభంలో రూపాయి బలహీనపడటం ప్రారంభమైంది. 2025 జనవరి మధ్య నాటికి, రూ.86.70కి పడిపోయింది. మార్చి 10న 30 పైసలు తగ్గి సుమారు రూ.87.25కి చేరుకుంది.
సెప్టెంబర్‌లో ఇది ఆల్‌టైమ్ కనిష్ఠ స్థాయికి చేరుకుంది. దాదాపు రూ.88.79కి చేరుకుంది. నవంబర్ 21న రూ.89.49కి పడిపోయింది. నవంబర్ చివరిలో ఇది కోలుకునే సంకేతాలను చూపించింది. కొన్ని రోజుల్లో రూపాయి రూ.89.26- రూ.89.28 మధ్య ట్రేడవుతూ నిలిచింది. కానీ దీనిని నిలబెట్టుకోలేకపోయింది. డిసెంబర్ నాటికి ఇది 90 దాటి దిగువకు పడిపోయింది.

# 13 మంది కుటుం సభ్యులను కాల్చివేత

**-హంతకుడికి బహిరంగ మరణం**
**-బాలుడితో కాల్చి చంపించిన అఫ్ఘాన్ పోలీసులు**

**కాబూల్,డిసెంబర్3(నినాదం):** తాలిబాన్ పాలిత అఫ్ఘానిస్తాన్‌లోని కోస్ట్ ప్రాంతంలో ఒక సంచలన ఘటన చోటుచేసుకుంది. ఒక హంతకుడికి బహిరంగ శిక్ష అమలు చేయడంలో షాకింగ్ పనిచేశారు అఫ్ఘాన్ పోలీసులు. ఒకే ఫ్యామిలీకి చెందిన 13 మందిని దారుణంగా హత్య చేసిన నిందితుడు మంగల్‌ను, 13 ఏళ్ల బాలుడు చేత కాల్చి చంపించారు. శిక్షను స్థానిక స్పోర్ట్స్ స్టేడియంలో 80 వేల మంది ప్రజల ముందు అమలు చేశారు. అఫ్ఘాన్ సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు ఈ 'ఖిసాస్' అంటే ప్రతీకార శిక్ష జరిగింది. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం, మంగల్ 10 నెలల క్రితం అలీ షిర్ టెరెజియో జిల్లాల్లో నివశించే అబ్దుల్ రహ్మాన్.. అతని కుటుంబంలోని 12 మందిని తుపాకీతో కాల్చి చంపాడు.ఈ హత్యలకు అతనికి జీవిత ఖైదు శిక్ష పడింది. శిక్ష అమలు సమయంలో తాలిబాన్ అధికారులు కుటుంబంలో బతికున్న బాలుడు అబ్దుల్ రహ్మాన్ మంగల్‌కు క్షమాభిక్ష పెడతావా అని అడిగారు.. కానీ బాలుడు నిరాకరించడంతో, అతనికి తుపాకీ ఇచ్చి మంగల్‌పై మూడు రౌండ్ల కాల్పులు జరిపించారు. ఈ సందర్భంగా స్టేడియం భిద్దు 'అల్లాహు అక్బర్' నినాదాలతో దద్దరిల్లింది. కోస్ట్ పోలీస్ ప్రతినిధి ఈ ఘటనను ధృవీకరించారు. తాలిబాన్ పాలితంలో షరియా చట్టం కింద ఇలాంటి బహిరంగ శిక్షలు పెరుగుతున్నాయి. అయితే, అంతర్జాతీయ సమాజం ఈ శిక్షను 'అమానవీయమైనది, అత్యంత క్రూరమైనది' అని ఖండిస్తోంది.

# అడ్డూ అదుపులేని వెండి ధరలు


**వేలల్లో పెరుగుతూ బంగారానికి సవాల్**
**రూ.1,84,727 వద్ద ఆల్‌టైమ్ గరిష్ఠానికి చేరిక**

**న్యూఢిల్లీ,డిసెంబర్3(నినాదం):** వెండిధరలు అదరగొడుతున్నాయి. బంగారంతో నాకేంటి పోటీ అన్నట్లుగా అమాంతంగా పెరుగుతు న్నా యి. పెరగడమే తప్ప తగ్గడం లేదు. సరిగ్గా ఏడా ది క్రితం వెండి ధర కిలో తొలిసారి లక్ష రూపాయలు దాటితే అంతా అబ్బో అనుకు న్నారు. కానీ, ఇప్పుడు అదే వెండి పసిడికి ఏమాత్రం తక్కువ కానంటోంది. పట్టపగ్గాల్లే కుండా దూసుకెళుతోంది. దేశీయంగా కిలో వెండి రూ.1.84 లక్షల వద్ద సరికొత్త రికార్డు గరిష్ఠాలను నమోదు చేసింది. అటు పసిడి సైతం రూ.1.30 లక్షల పైనే పలుకుతోంది. అంతర్జాతీయ మార్కెట్‌లో ధర పెరగడానికి తోడు, రూపాయి విలువ పత నం కావడమూ ఈ లోహాల ధరల పెరుగుదలకు కారణమని అనలిస్టులు విశ్లేషిస్తున్నారు. వెండి అత్యధి కంగా రూ.3,126 పెరిగి రూ.1,84,727 వద్ద ఆల్‌టైమ్ గరిష్ఠానికి చేరింది. బుధవారం డాలరుతో రూపాయి మారకం విలువ 90 మార్కు దాటింది. దీంతో దేశీయంగా వీటి ధరలు పెరిగాయి. దీనికితోడు యూఎస్ ఫెడ్ వడ్డీరేట్లు తగ్గిస్తుందన్న అంచనాలు కూడా అంతర్జాతీయ మార్కెట్‌లో ఫ్యూచర్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు పెరుగుదలకు కారణ మని అనలి స్టులు విశ్లేషిస్తున్నారు. అంతర్జా తీయ విపణిలో స్పాట్ గోల్డ్ ఔన్సు 4,204 వద్ద ట్రేడవుతోంది. వెండి ఔన్సు 57.90 డాలర్ల వద్ద కొనసాగు తోంది. మధ్యాహ్నం ఒంటి గంట సమయానికి హైదరాబాద్ బులియన్ మార్కెట్ లో 10 గ్రాముల స్వచ్ఛమైన పసిడి రూ.1.32 లక్షలు పలుకు తుండగా.. కిలో వెండి రూ.1.83 లక్షలుగా ఉంది. గతంలో దేవుళ్ల బొమ్మలు, పూజా సామగ్రి, సంపన్నుల ఇళ్లల్లో పళ్లాలు, గ్లాసులకు వెండిని దేశీయంగా వినియోగించేవారు.
కొవిడ్ తర్వాత పరిస్థితులు మారాయి. పారిశ్రామికంగా వెండి వినియోగం పెరిగింది. సౌర విద్యుత్ రంగం, విద్యుత్ కార్లు, మొబైల్స్ తదితర రంగాల నుంచి దీనికి డిమాండ్ పెరిగింది. దీనికితోడు చిన్న మదుప రులు పెట్టుబడి కోసం వెండిని కొనడం ప్రారం భించారు. ద్రవ్యోల్బణాన్ని తట్టు కునే శక్తి బం గారంతో పాటు వెండికి ఉందని చెబుతుం డటంతో, మదుపరుల్లో ఆసక్తి పెరుగుతోంది. దీంతో ఈటీఎఫ్‌లలో పెట్టుబడులు పెడుతున్నారు.

### గంటకి ఓసారి 5 నిమిషాలు నడిస్తే..

# అనారోగ్యం ఇక ఖతం..

ప్రతి గంటకు 5 నిమిషాలు ఎందుకు నడవాలి? మనం రోజంతా ఒకే చోట కూర్చుని పని చేస్తాము. అలా జరిగినప్పుడు, కాళ్ళ కండరాలు బిగుతుగా మారుతాయి. వాటికి వశ్యత ఉండదు.




ఇది ఇన్సులిన్ నిరోధకత ఉన్నవారికి పరిస్థితిని మరింత దిగజారుస్తుంది. ఈ ఐదు నిమిషాల నడక మీకు సరళంగా, ఆరోగ్యంగా ఉండటానికి సహాయపడుతుంది. ఉద్యోగాల మధ్య గంటకు ఒకసారి ఐదు నిమిషాల నడకకు సమయం లేదని చెప్పే వారు ఎవరూ లేరు.

రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది: మీరు గంటల తరబడి లేదా రోజంతా ఒకే చోట కూర్చున్నప్పుడు, మీ నడుము దిగువ భాగంలో, ముఖ్యంగా మీ మోకాళ్ల క్రింద రక్తం పేరుకుపోతుంది, దీని వలన మీ రక్త ప్రవాహం నెమ్మదిస్తుంది. ప్రతి గంటకు 5 నిమిషాలు లేచి నడవడం వల్ల మీ నడుము దిగువ భాగంలో రక్త ప్రవాహం పెరుగుతుంది , ఇది మీ గుండెకు తీసుకెళ్లే ఆక్సిజన్ మొత్తాన్ని పెంచుతుంది.

శరీరానికి శక్తి అందుతుంది: ఒకే చోట ఎక్కువసేపు కూర్చునే వ్యక్తులు కొంచెం బద్ధకంగా ఉంటారు. వారు శారీరకంగా అలసిపోతారు. ఏదో ఒక సమయంలో, వారు తమ పనిపై దృష్టి పెట్టలేరు. పరధ్యానంలో మరియు నీరసంగా ఉంటారు. దీనికి ప్రధాన కారణం శరీర శక్తి తగ్గుతుంది. కానీ మధ్యలో ఐదు నిమిషాలు లేచి నడవడం ద్వారా, మీ మనస్సు కూడా ఉల్లాసంగా ఉంటుంది. శారీరక కదలిక, శక్తి స్థాయిలు ఉత్తేజితమవుతాయి. మీరు తక్షణ శక్తిని పొందుతారు.

నడక ఇన్సులిన్ నిరోధకతను సరిచేస్తుంది: మధుమేహ వ్యాధిగ్రస్తులకు, కాళ్ళ కండరాల కదలిక ఇన్సులిన్ స్రావాన్ని, దాని వ్యయాన్ని నియంత్రిస్తుంది. మీరు రోజంతా ఒకే చోట కూర్చున్నప్పుడు, మీ రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి. మీ బరువు కూడా పెరుగుతుంది. ఇటీవల, వైద్యులు అటువంటి సమస్యలను కొంతవరకు నియంత్రించడానికి తిన్న తర్వాత పది నిమిషాలు నడవాలని మీకు సలహా ఇస్తున్నారు. ఇది మీ రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచడానికి సహాయపడుతుంది. ఇది ఇన్సులిన్ సున్నితత్వాన్ని పెంచుతుంది. ఇది మధుమేహ వ్యాధిగ్రస్తులకు మాత్రమే కాకుండా ప్రీ-డయాబెటిక్స్‌కు కూడా చాలా ఉపయోగకరంగా ఉంటుంది.

మీ బొద్దు కుంగిపోకుండా ఉండటానికి ఐదు నిమిషాల నడక: ముఖ్యంగా పొత్తి కడుపులో ఊబకాయం, మద్యం సేవించేవారిలో, కొలెస్ట్రాల్ సమస్యలు ఉన్నవారిలో, రోజంతా ఒకే చోట పనిచేసేవారిలో ఎక్కువగా కనిపిస్తుంది. దీనికి ప్రధాన కారణం జీవక్రియ చాలా నెమ్మదిగా ఉంటుంది మీరు జీవక్రియను ప్రేరేపించాలనుకుంటే, కేలరీలను బర్న్ చేయాలనుకుంటే, శారీరక శ్రమ చాలా ముఖ్యం.మీరు ఉదయం, సాయంత్రం ఎంత నడిచినా, ప్రతి గంట తర్వాత లేదా భోజనం తర్వాత ఒక చిన్న నడక తీసుకోవడం వల్ల మీ శరీరంలో పెద్ద తేడా ఉంటుంది. మీరు తిన్న తర్వాత మీ సీటులో కూర్చుంటే, అది బొద్దు నొప్పికి కారణమవుతుంది. మీరు దానిని నివారించాలనుకుంటే, మీరు అప్పుడప్పుడు లేచి ఐదు నిమిషాలు చిన్న నడకకు వెళ్ళవచ్చు.



### ఇవి నీళ్లు కాదు.. అమృత జలం!

### రోజూ ఉదయాన్నే

# గ్లాసుడు తాగితే..

ఆరోగ్యంగా ఉండాలంటే కొన్ని విషయాలను ఎల్లప్పుడూ పాటించడం చాలా ముఖ్యం. ముఖ్యంగా శీతాకాలంలో ఆరోగ్యానికి మేలు చేయడంలో పసుపు పాత్ర ఎంతో కీలకం. పసుపు అనేక ఆరోగ్య సమస్యలను నయం చేస్తుందన్న సంగతి తెలిసిందే.







దాదాపు ప్రతి ఇంటి వంటగదిలో పసుపును ఉపయోగిస్తారు. పసుపు లేకుండా ఏ వంటకం పూర్తి కాదు. ముఖ్యంగా పసుపు మన మొత్తం ఆరోగ్యానికి మేలు చేస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచడంలో పసుపు సహాయపడుతుంది. పసుపు అనేక ఆరోగ్య సమస్యలకు పరిష్కారం చూపుతుంది. చాలా మంది రోగనిరోధక శక్తిని పెంచడానికి పసుపు నీటిని తీసుకుంటారు. పచ్చి పసుపు అన్ని కడుపు సమస్యలకు పరిష్కారం చూపుతుంది. మీరు పచ్చి పసుపు కలిపిన నీటిని తీసుకుంటే అది అనేక కడుపు సమస్యలను వదిలించు కోవడంలో సహాయపడుతుంది.

పచ్చి పసుపులో లభించే కుర్కుమిన్, కడుపు మంటను తగ్గించడంలో సహాయపడే శక్తివంతమైన శోథ నిరోధక సమ్మేళనం. పచ్చి పసుపు శరీరంలోని హానికరమైన బ్యాక్టీరియాను తగ్గించడంలో సహాయపడే సహజ యాంటీ బాక్టీరియల్ లక్షణాలను కలిగి ఉంటుంది. అందువల్ల పచ్చి పసుపు కడుపుకు చాలా

# శీతాకాలంలో ఆరోగ్యంగా ఉండాలా?..

### ఐతే రోజూ ఓ గ్లాసుడు ఈ జ్యూస్ తాగండి



శీతాకాలంలో మీ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం చాలా ముఖ్యం. ఎందుకంటే శీతాకాలంలో అనారోగ్యానికి గురయ్యే అవకాశం చాలా ఎక్కువగా ఉంటుంది. ముఖ్యంగా ఈ కాలంలో ఆహారంపై అధిక శ్రద్ధ తీసుకోవడం చాలా అవసరం.

శీతాకాలంలో ఆరోగ్యంగా ఉండటానికి ప్రతి ఉదయం ఖాళీ కడుపుతో దానిమ్మ రసం తాగాలని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. దానిమ్మ రసం తాగడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు నయం అవుతాయట.

ఖాళీ కడుపుతో దానిమ్మ రసం తాగితే మీ రోగనిరోధక శక్తి బలపడుతుంది. మీకు ఏవైనా జీర్ణ సమస్యలు ఉంటే, అవి కూడా పరిష్కరించబడతాయి.

బరువు తగ్గడానికి ప్రయత్నిస్తున్నట్లయితే దానిమ్మ జ్యూస్ తాగడం మంచిది. ఎందుకంటే దానిమ్మ రసం బరువు తగ్గడానికి ప్రయోజనకరంగా ఉంటుంది.

దానిమ్మ జ్యూస్ ఆరోగ్యానికి మంచిది. అయితే కొన్ని ఆరోగ్య సమస్యలు ఉన్నవారు ఈ జ్యూస్ తాగకుండా ఉండాలి. బీపీ, డయాబెటిస్ వంటి దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారు దానిమ్మ జ్యూస్ తీసుకునే ముందు వైద్యుడిని సంప్రదించడం మంచిది.



### కొత్త వాహనం కొనుగోలు

# చేయాలనుకుంటున్నారా..

### 2026 జనవరి, ఫిబ్రవరిలో శుభ తేదీలు ఇవే!

కొత్త సంవత్సరంలో చాలా మంది కొత్త వాహనాలు కొనుగోలు చేయడానికి ఎక్కువ ఇంట్రస్ట్ చూపుతారు. అయితే హిందూ మతంలో ఏ పని ప్రారంభించినా, లేదా ఏదైనా వాహనం కొనుగోలు చేసినా శుభ ముహూర్తం చూడటం అనేది తప్పనిసరి.

ఒక వేళ కొత్త వాహనం కొనుగోలు చేసినట్లు అయితే, ఆ రోజు తిథి, ఘడియ, మంచి సమయం, మంచి రోజు చూసి కొనుగోలు చేస్తారు. కాగా, కొత్త సంవత్సరంలో జనవరి ఫిబ్రవరి నెలలో కొత్త వాహనాలు కొనుగోలు చేయడానికి మంచి ముహూర్తాలు ఏ రోజుల్లో ఉన్నాయో చూద్దాం.

ఇక ఇలా నూతన వాహనం కొనుగోలు చేసినా, కొత్త ఇంటికి మారడం, లేదా కొత్త ఇంటిలోకి అడుగు పెట్టినప్పుడు శుభ ముహూర్తం చూడడం అనేది అనాది కాలం నుంచి వస్తున్న సాంప్రదాయం.




అయితే వాహనం కొనుగోలు చేయడం అనేది కూడా కుటుంబానికి ఒక పెద్ద అడుగు లాంటిది. అందువలన దీనికి సరైన ముహూర్తం చూసుకోవడం ద్వారా, అదృష్టం వరించడమే కాకుండా, సురక్షితమైన ప్రయాణాలకు కారణం అవుతుంది.

అయితే గ్రహ స్థానాలను బట్టి ఫలితాలు ఉంటాయని, మంచి సమయం, శుభ గడియలు చూస్తుంటారు. దీని వలన ప్రయాణాల్లో ఆటంకాలు రాకుండా, ఇంటా బయట అంత సానుకూల వాతావరణం ఉంటుందని నమ్మకం. అలాగే ఇలా శుభ ముహూర్తాలు చూసి చేసిన ఏ పని అయినా చాలా త్వరగా విజయవంత అవుతుందంట. కాగా, ఇప్పుడు మనం జనవరి, ఫిబ్రవరిలో నూతన వాహనాలు కొనుగోలు చేయడానికి శుభ ముహూర్తాలు ఏవో చూద్దాం.

2026 సంవత్సరం జనవరిలో జనవరి 1, గురువారం, ఉదయం 7.14 నిమిషాల నుంచి 10 :22 నిమిషాల వరకు ఉంది. జనవరి 2 శుక్రవారం ఉదయం 4 :50 ని, నుంచి సాయంత్రం 6 వరకు శుభ సమయం. జనవరి 4 ఆదివారం, ఉదయం 7 :15ని, నుంచి మధ్యాహ్నం 12 :29 నిమిషాల వరకు శుభ ముహూర్తం ఉంది. జనవరి 5 సోమవారం, జనవరి 12 సోమవారం, జనవరి 14 బుధ వారం, జనవరి 22 , జనవరి 28, జనవరి 29 వరకు నూతన వాహనం కొనుగోలు చేయడానికి శుభ ముహూర్తాలు ఉన్నాయంట.

ఇక ఫిబ్రవరి నెలలో, పంచాంగం ప్రకారం, ఫిబ్రవరి 1 ఆదివారం ఉదయం 7 :10 నిమిషాల నుంచి 11:50%జూఎ% వరకు, అలాగే, ఫిబ్రవరి 6 శుక్రవారం, ఉదయం 6 గంటల నుంచి ఆ రోజు మొత్తం శుభ సమయమే, అలాగే ఫిబ్రవరి 11 బుధవారం ఉదయం 9:58 నుంచి 10: 58 వరకు శుభ సమయం. అలాగే ఫిబ్రవరి 26, ఫిబ్రవరి 27 వరకు నూతన వాహనాలు కొనుగోలు చేయడానికి శుభ ముహూర్తాలు ఉన్నాయి.




# పసిడితో వెండి పోటీ.. రికార్డు గరిష్ఠాలకు సిల్వర్!

సరిగ్గా ఏడాది క్రితం వెండి ధర కిలో తొలిసారి లక్ష రూపాయలు దాటితే వామ్మో! అనుకున్నారంతా. కానీ, ఇప్పుడు అదే వెండి పసిడికి ఏమాత్రం తక్కువ కానంటోంది. పట్టపగ్గాల్లేకుండా దూసుకెళుతోంది. దేశీయంగా కిలో వెండి రూ.1.84 లక్షల వద్ద సరికొత్త రికార్డు గరిష్ఠాలను నమోదు చేసింది. అటు పసిడి సైతం రూ.1.30 లక్షల పైనే పలుకుతోంది. అంతర్జాతీయ మార్కెట్‌లో ధర పెరగడానికి తోడు, రూపాయి విలువ పతనం కావడమూ ఈ లోహాల ధరల పెరుగుదలకు కారణమని అనలిస్టులు విశ్లేషిస్తున్నారు.

మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్‌లో గోల్డ్ ఫ్యూచర్స్‌లో 2026 ఫిబ్రవరి కాంట్రాక్ట్ 10 గ్రాముల ధర రూ.1.30 లక్షలు పలుకుతోంది. అదే సమయంలో ఎంసీఎక్స్‌లో మార్చి డెలివరీ వెండి అత్యధికంగా రూ.3,126 పెరిగి రూ.1,84,727 వద్ద ఆల్‌టైమ్ గరిష్ఠానికి చేరింది. బుధవారం డాలరుతో రూపాయి మారకం విలువ 90 మార్కు దాటింది. దీంతో దేశీయంగా వీటి ధరలు పెరిగాయి. దీనికితోడు యూఎస్ ఫెడ్ వడ్డీరేట్లు





తగ్గిస్తుందన్న అంచనాలు కూడా అంతర్జాతీయ మార్కెట్‌లో ఫ్యూచర్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు పెరుగుదలకు కారణమని అనలిస్టులు విశ్లేషిస్తున్నారు. అంతర్జాతీయ విపణిలో స్పాట్ గోల్డ్ ఔన్సు 4,204 వద్ద ట్రేడవుతోంది. వెండి ఔన్సు 57.90 డాలర్ల వద్ద కొనసాగుతోంది. మధ్యాహ్నం ఒంటి గంట సమయానికి హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 10 గ్రాముల స్వచ్ఛమైన పసిడి రూ.1.32 లక్షలు పలుకుతుండగా.. కిలో వెండి రూ.1.83 లక్షలుగా ఉంది.

**రూపాయి ధమాల్.. తొలిసారి 90 మార్క్ దాటి..**
**వెండికీ అందుకే అంత డిమాండ్**

గతంలో దేవుళ్ల బొమ్మలు, పూజా సామగ్రి, సంపన్నుల ఇళ్లల్లో పళ్లాలు, గ్లాసులకు వెండిని దేశీయంగా వినియోగించేవారు. కొవిడ్ తర్వాత పరిస్థితులు మారాయి. పారిశ్రామికంగా వెండి వినియోగం పెరిగింది. సౌర విద్యుత్ రంగం, విద్యుత్ కార్లు, మొబైల్స్ తదితర రంగాల నుంచి దీనికి డిమాండ్ పెరిగింది. దీనికితోడు చిన్న మదుపరులు పెట్టుబడి కోసం వెండిని కొనడం ప్రారంభించారు. ద్రవ్యోల్బణాన్ని తట్టుకునే శక్తి బంగారంతో పాటు వెండికీ ఉందని చెబుతుండటంతో, మదుపరుల్లో ఆసక్తి పెరుగుతోంది. దీంతో ఈటీఎఫ్‌లలో పెట్టుబడులు పెడుతున్నారు.

# శత వసంతాల మాలపల్లి నవల

### నేడు ఉన్నవ లక్ష్మీనారాయణ జయంతి సందర్భంగా...

గాంధేయ వాదిగా, న్యాయ వాదిగా, సంఘ సంస్కర్తగా, స్వాతంత్ర్య యోధుడుగా, ఉద్యమ నాయకునిగా, స్త్రీ విద్య ప్రోత్సాహికునిగా, కాంగ్రెస్ నేతగా, దళిత జనోద్ధారకునిగా, ప్రధానంగా తెలుగు నవలా సాహిత్య వైతాళికుడుగా ఉన్నవ లక్ష్మి నారాయణ తెలుగు వారికి సుపరిచితుడే. ముఖ్యంగా నాటి సాంఘిక దురాచారాలను ప్రతిబింబించే, మాలపల్లి నవల నాడు ఒక సంచలనమే.



సాంఘిక, ఆర్థిక అసమానతలను తొలగించి, కుల వ్యవస్థను నిరసించి, అందరూ సమానులే అన్న భావనతో, అగ్రవర్ణాలు, హరిజనులు అందరూ కలసి మెలసి ఉండాలని కోరుకుంటూ, "మాలపల్లి" అనే విప్లవాత్మకమైన నవలను రవించడం, తన దృక్పథానికి మద్దతుగా, "సహ పంక్తి భోజనాలు" నిర్వహించడం ఆ రోజులలో సాహసమే. మాలపల్లి తెలుగు సాహితీ చరిత్రలోనూ, సామాజిక దృక్పథంలోనూ ఒక నూతన ఒరవడిని సృష్టికి, చర్చోప చర్చలకు కారణభూతమైంది. ఒక దళిత కుటుంబం సమా జంలో కలిసి మెలసి ఉండడానికి చేసే ప్రయత్నం, సదరు ప్రయత్నంలో ఎదురైన చేదు అనుభవాలు, ఆ అనుభవాలతో రాటుదేలిన వ్యక్తులు చైతన్యమై సంఘటి తమై సమాజంలో నిర్లక్షం చేయబడ్డ తమ ఉనికి కోసం, మెరుగైన స్థానం కోసం చేసే పోరాటాలు వంటి అంశాలతో మాలపల్లి నవలలోని పాత్రలు ఉదాత్తంగా చిత్రీకరించ బడ్డాయి. సామాజిక మార్పు కోసం బలహీన దళిత, పీడిత వర్గాలు చైతన్యంతో సుసంఘ టితం కావాలని, పోరాటా లకు సిద్ధపడాలని మాలపల్లి ప్రబోధించింది.

1922లో పల్నాడు పుల్లరి సత్యాగ్రహంలో పాల్గొని అరెస్టయి రాయ వెల్లురు జైలుకు ఉన్నవ లక్ష్మీనారాయణ తరలించ బడిన సమయం లోనే అక్కడే తన లక్ష్య సాధనకై విప్లవాత్మకమైన తెలుగు నవలా సాహిత్యంలో చిరస్మరణీయమైన 'మాలపల్లి' నవలను ఆయన రచించారు. మాలపల్లి నవల దళిత కుటుంబాన్ని ప్రధాన కథాశంగా రచించిన తొలి రాజకీయ నవల.

1922 లో మాలపల్లి నవలను బెల్లంకొండ రాఘవరావు ముద్రించగా, మద్రాసు ప్రభుత్వం మాలపల్లి నవలపై నిషేధం విధించింది. రాజకీయ వాతావర ణాన్ని, గాంధీ మహాత్ముని ఆశయాల్ని, తెలుగువారి జీవన విధానాన్ని ప్రతిబింబించిన నవల మాల పల్లి. ఆ నవలలో సాంఘిక దురాచారాలు, జాతీయ సత్యాగ్రహ ఉద్యమాలు, వర్ణ , వర్గ వ్యత్యాసాలు తదితర ఆ నాటి పరిస్థితులను కల గలిపి, కళ్ళకు కట్టినట్లు ఉన్నవ చిత్రించడం విశేషం. ఆనాడు హరిజనుల కుటుంబ గాథను ఇతివృత్తంగా ఎన్నుకొని నవల వ్రాయడమే సాహసం. 1926 లో మద్రాసు శాసన మండలిలో మాలపల్లి నిషేధంపై చర్చలు జరగడం, 1928 లో కొన్ని మార్పులతో మాలపల్లి ప్రచురణకు తిరిగి అనుమతి లభించడం, మద్రాసు ప్రభుత్వం ఆంధ్ర విశ్వ విద్యాలయం మాలపల్లిని ప్రచురించి, ఆ నవలను పాఠ్య గ్రంథంగా ఎంపిక చేయడం, 1936 లో మద్రాసు ప్రభుత్వం మాలపల్లి నవలపై రెండోసారి నిషేధం తెలిపి ఆ నవలను పాఠ్య గ్రంథంగా తొలగించడం, 1937లో చక్రవర్తుల రాజగోపాలాచారి మద్రాసు ప్రధానిగా ఎన్నికైనప్పుడు తొలి కాంగ్రెసు మంత్రి వర్గంచే మాలపల్లి నవలపై నిషేధపు ఉత్తర్వులను రద్దు చేయించడం క్రమానుగతంగా జరిగి పోయాయి. సామాన్య ప్రజల సంక్షేమం, అభ్యుదయాన్ని కోరే కవిత్వం ప్రజలకు సులభంగా అర్థమయ్యే వాడుక భాషలో ఉండాలన్న లక్ష్యంతో మాలపల్లి నవలలో చరమ గీతం, సమతా ధర్మం అనే రెండు గేయ కవితల్ని సామాన్య ప్రజలకు అర్థమయ్యే నిత్య వాడుక భాషలో జానపద గేయ రీతుల్లో రచించాడు. ఆ నవలకు కాశీనాథుని నాగేశ్వర రావు పీఠిక వ్రాస్తూ, "ఆంధ్ర సాహిత్య హృదయ పరిణామా న్ని గ్రహించడానికి మాలపల్లి ఉత్తమ కావ్యం అని, తెనుగు మాటలు, తెనుగు దేశము, తెనుగు హృదయము, తెనుగు సంకల్పము, మాలపల్లి నవలకు అనిర్వచనీయ ప్రతిభను సమ కూర్చాయి" అని కొనియాడాడు. అందుకే తెలుగు సాహిత్యంలో వచ్చిన తొలి విప్లవ నవలగా గుర్తింపు పొందింది.

ఆయన సాహిత్యం ద్వారా హరి జనోద్ధరణకు కృషి చేశాడు. గుంటూరులో శ్రీ శారదా నికేతన్ ను స్థాపించి, స్త్రీ విద్యను ప్రోత్సహించాడు. కందుకూరి వీరేశలింగం పంతులు అధ్యక్షతలో తొలి వితంతు వివాహం జరిపించిన సంస్కర్తగా నిలిచాడు. రష్యాలో 1917లో జరిగిన బోల్షవిక్ విప్లవం వల్ల స్ఫూర్తి పొందిన మొదటి తెలుగు కవి ఉన్నవ. కూలీల పక్షం వహించి కవులు రచనలు చేయడానికి ప్రేరణ నిచ్చింది సదరు రష్యా విప్లవ ప్రభావమే. ఉన్నవ... మాల పల్లి, నాయకురాలు, బుడ బుక్కల జోస్యం, స్వరాజ్య సోది, భావ తరంగాలు తదితర రచనలు చేశాడు. గాంధేయ వాదిగా, సంఘ సంస్కర్తగా, స్వాతంత్ర్య యోధు నిగా తెలుగు నవలా సాహిత్య వైతాళికుడుగా కీర్తి పొందిన ఉన్నవ లక్ష్మీనారాయణ గుంటూరు జిల్లా అప్పటి సత్తెనపల్లి తాలూకా వేములూ రు పాడు గ్రామంలో 1877 డిసెంబరు 4న జన్మించి, 1958 సెప్టెంబరు 25 న మరణించాడు.

**రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...**
**9440595494**

## అభివృద్ధి చేస్తా.. అవకాశం ఇవ్వండి

### నాగర్ గూడ సర్పంచ్ అభ్యర్థి బండ స్వరూప మహేందర్ గౌడ్



**చేవెళ్ల డిసెంబర్ 03 (నినాదం):** ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ గ్రామాన్ని అభివృద్ధి చేస్తా అవకాశం ఇవ్వండి అని కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి బండ స్వరూప మహేందర్ గౌడ్ అన్నారు. బుధవారం చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండల పరిధిలోని నాగర్ గూడ గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని యువత మహిళలు స్వచ్ఛందంగా పాల్గొని ప్రచారం జోరుగా సాగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బండ స్వరూప మహేందర్ గౌడ్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, ప్రజలకు ఎలాంటి ఆపద వచ్చినా ఆ కుటుంబంలో తాను ఒకడినై సమస్యలను పరిష్కరిస్తానని, అన్నారు. గ్రామంలోని యువతకు చిన్నారులకు ప్రతిభావంతులుగా, అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దడానికి ముందుంటానని గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి అవకాశం ఇవ్వాలని, గ్రామంలోని మహిళలకు యువతకు పెద్దలకు విన్నవించారు. గ్రామాన్ని అభివృద్ధి చేసే నాయకున్ని ఎంచుకునే అవకాశం వచ్చిందని, ప్రజలు ఆలోచించి గ్రామాన్ని అభివృద్ధి చేసే నాయకుడిని ఎన్నుకొని గ్రామ అభివృద్ధి లో భాగస్వాములు అవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ అభ్యర్థులు గ్రామంలోని యువత మహిళలు తదితరులు స్వచ్ఛందంగా పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా రథోత్సవం



**అల్వాల్, డిసెంబర్ 3 (నినాదం):** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అల్వాల్ శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయం దక్షిణ తిరుపతిగా పిలువబడే ఇక్కడ స్వామి వారు కొంగుబంగారంగా శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు జరుగుతున్న మంగళవారం రాత్రి అంగరంగ వైభవంగా శ్రీ స్వామివారి రథోత్సవ కార్యక్రమం నిర్వహించిన ఆలయ నిర్వాహకులు మొదటగా రథ హోమం నిర్వహించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రథోత్సవం పై ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆలయ వంశపారంపర్య చైర్మన్ రాజా సంజయ్ గోపాల్ సైదర్ సభ్యులు అనంతరం రథోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహణాధికారి మకం వీరేశం, అర్చకులు మరియు సిబ్బంది విజయ సారథి రఘు పంతులు, వంశీ పంతులు, శ్రీనివాస్ పంతులు, రమణ పంతులు, ఆలయ పునరుద్ధరణకమిటీ సభ్యులు వెంకటరామిరెడ్డి, బాలకృష్ణ ,రామచందర్, చెట్ల రవి, వెంకట్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, నిమ్మ సుమతి, శారద, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

### ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**అల్వాల్, డిసెంబర్ 3 (నినాదం):** అల్వాల్ జిహెచ్ఎంసి పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులు త్వరగతిన పూర్తిచేయాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు.మచ్చ బొల్లారం డివిజన్లోని సాయి నగర్ కాలనీ లో 25 లక్షల వ్యయంతో భూగర్భ డ్రైనేజీ పనులు ,హనుమాన్ టెక్రి లో 8 లక్షల వ్యయంతో భూగర్భ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జలమండలి డీజీఎం సాంబయ్య , జలమండలి సిబ్బంది బిఆర్ఎస్ నాయకులు దోలి రమేష్, శోభన్ బాబు, లక్ష్మణ్ యాదవ్,పవన్, ప్రశాంత్ రెడ్డి, సురేష్ ,శరణగిరి అరుణ్, తిరుపతిరావు రాజేష్, స్థానిక కాలనీవాసులు రాజు ఉమా, శ్రీనివాస్ జ్యోతి స్వరూప, సులోచన తదితరులు పాల్గొన్నారు.

# సీఎం వాఖ్యలపై బీజేపీ కన్నెర్ర

## బిజెపి ఆధ్వర్యంలో నిరసనలు, సీఎం దిష్టిబొమ్మ దహనం





**చేవెళ్ల డిసెంబర్ 03(నినాదం):** హిందూ దేవి దేవతలను అవహేళన చేసి మాట్లాడితే హిందూ సమాజం ఊరుకోదని మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు అత్తెల్లి అనంత్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. హిందూ దేవీదేవతలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవహేళన వ్యాఖ్యలను బిజెపి తీవ్రంగా ఖండించింది.. బుధవారం చేవెళ్ల మున్సిపల్ పట్టణ కేంద్రంలో బీజేపీ చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు అనంత్ రెడ్డి ఆధ్వర్యంలో చేవెళ్ల ప్రధాన రహదారిలో ర్యాలీ నిర్వహించి సీఎం దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా అత్తెల్లి అనంత్ రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్ర పగ్గాలు చేపట్టిన బాధ్యతా స్థానంలో ఉన్న వ్యక్తి ప్రజల మత మనోభావాలను దెబ్బతీయడం దౌర్భాగ్యకరమని పేర్కొన్నారు. ప్రజల విశ్వాసానికి ప్రతీకగా నిలవాల్సిన ముఖ్యమంత్రి పదవిని రేవంత్ రెడ్డి తేలికపాటుగా తీసుకున్నారని, హిందువుల మనోభావాలను గాయపరిచే ప్రసంగాలు ఆపుకోవాలని, నోరు అదుపులో పెట్టుకోవాలని హెచ్చరించారు. తెలంగాణ సాంస్కృతిక గౌరవం, ఆధ్యాత్మిక విలువలను దెబ్బతీసే వ్యాఖ్యలు చేస్తే ప్రజలు ప్రశ్నించకుండా ఉండరని స్పష్టం చేశారు. వెంటనే హిందూ సమాజానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కాషాయ దళం రుచి చూపించవలసి హెచ్చరించారు. అనంతరం నిరసనకారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కార్యక్రమంలో బీజేపీ, నాయకులు కుంచం శ్రీనివాస్ దేవుని శేర్లలింగం జయశంకర్ గౌడ్ అల్లాడ శ్రీనివాస్, చిర శ్రీనివాస్, శ్రీకాంత్ రెడ్డి,, బందారి చంద్రశేఖర్ రెడ్డి, చేరి బాల్ రెడ్డి,మహేశ్వరరెడ్డి, డి మధుకర్ రెడ్డి, భార్గవ్ రెడ్డి, వడ్డే గణేష్, రాఘవేందర్ దయాకర్ వగ వెంకటేష్, ప్రకాష్, సందీప్, ధనుష్ రెడ్డి సాయి శివ, తెలుగు కుమార్ రఘునాథ్ రెడ్డి రాజు రవి , జయసింహారెడ్డి, , కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం భవన నిర్మాణానికి కృషి చేస్తా..

### ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 3 (నినాదం):** కుత్బుల్లాపూర్ జీడిమెట్ల డివిజన్ పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో చింతల్ కుత్బుల్లాపూర్ ఆర్యవైశ్య సంఘం కమిటీ సభ్యులు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను మర్యాదపూర్వకంగా కలిసి చింతల్ ఆర్యవైశ్య సంఘం భవన నిర్మాణానికి ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ గత పన్నండేళ్ల కాలంలో కులసంఘాల అభివృద్ధికి పెద్దపీట వేస్తూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఆర్యవైశ్య సంఘ భవనాలను నిర్మించి అభివృద్ధి పరిచామని, చింతల్ ఆర్యవైశ్య సంఘం భవన నిర్మాణానికి కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జూలూరి విజయకుమార్ గుప్తా, గౌరవ సలహాదారులు ఇడుకుల్ల కృష్ణమూర్తి గుప్తా, నేటి జగన్నాథం గుప్తా, ప్రధాన కార్యదర్శి మహంకాళి ప్రభు రాజు గుప్తా , కోశాధికారి ఇల్లందుల కృష్ణ కుమార్ గుప్తా, అదనపు కోశాధికారి వడుగురి రాజు గుప్తా, ఉపాధ్యక్షులు సిహెచ్. శ్రీనివాస్ గుప్తా, జూలూరి వీరేందర్ గుప్తా, గోపాలపు శ్రీనివాస్ గుప్తా, బెజగం రాజు గుప్తా, వొజ్జల సురేష్ బాబు గుప్తా, నారాయణ ప్రసాద్ గుప్తా, అదనపు కార్యదర్శి సత్య ప్రసాద్ గుప్తా, కార్యవర్గ సభ్యులు భద్రయ్య గుప్తా, సంఘ సభ్యులు, కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల కొరకు నిరంతరం శ్రమించే నాయకుడు వజ్రేష్‌యాదవ్

### మాజీ కార్పొరేటర్ నిహారిక గౌడ్



**జవహర్ నగర్, డిసెంబర్ 3 (నినాదం):** ప్రజల కొరకు నిరంతరం శ్రమించే నాయకుడు మేడ్చల్ ప్రజల ముద్దుబిడ్డ మన వజ్రేష్ యాదవేనని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ 28వ డివిజన్ మాజీ కార్పొరేటర్ కారింగుల నిహారిక గౌడ్ దంపతులు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ జిల్లా అధ్యక్షులుగా (డిసిసి) ఇటీవల ఎన్నికైన తోటకూర వజ్రేష్ యాదవ్ ని బుధవారం ఆయన నివాసంలో 28వ డివిజన్ అధ్యక్షుడు బూడిద వెంకటేష్ తో కలిసి గజమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నిహారిక గౌడ్ మాట్లాడుతూ పేదల పెన్నిధి మేడ్చల్ జిల్లా ముద్దుబిడ్డ వజ్రేష్ యాదవ్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎన్నిక అవడం ఆనందదాయకమన్నారు. ఆయన ఆధ్వర్యంలో జిల్లా సర్వతో ముఖా అభివృద్ధిని సాధిస్తుందని జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ 28వ డివిజన్ అధ్యక్షుడు బూడిద వెంకటేష్, మేడ్చల్ జిల్లా విశ్వకర్మ సంఘం అధ్యక్షులు బాషపల్లి రమేష్ చారి, భాస్కర్ గౌడ్, మామిడి రవి, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మరకత లక్ష్మీ గణపతి ఆలయంలో ప్రత్యేక హెూమాలు



**అల్వాల్, డిసెంబర్ 3 (నినాదం):** అల్వాల్ పట్టణ పరిధిలోని కానాజిగూడ డైరీ ఫామ్ రోడ్డులో వెలిసిన ప్రపంచ ప్రసిద్ధ మరకత శ్రీ లక్ష్మీ గణపతి ఆలయంలో నిత్య పూజలను అత్యంత పత్తిష్టాత్మకంగా నిర్వహించుకోవడం జరుగుతుందని ఆలయ వ్యవస్థాపకులు కార్యనిర్వాహణాధికారి డాక్టర్ మోత్కూరి సత్యనారాయణ శాస్త్రి వెల్లడించారు.బుధవారం స్వామి వారికి సుప్రభాత సేవ ప్రత్యేక హెూమాలు నిర్వహించిన ఆలయ వ్యవస్థాపకులు కార్య నిర్వాహకులు మోత్కూరు సత్యనారాయణ శాస్త్రి ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి భక్తులు దాతలు ధన రూపేనా సహాయ సహకారాలు అందించాలని భక్తులను కోరారు. ఆలయ విస్తరణ లో భాగంగా స్థల సేకరణ జరుగుతున్నదని దాతలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అరంజ్యోతి, భక్తులు పాల్గొన్నారు.

## వైకల్యం ఒక స్థితి మాత్రమే.. అడ్డంకి కాదు



### అంబేద్కర్ నగర్లో ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

### దివ్యాంగులకు దుప్పట్లు అందించిన అయ్యప్ప సేవ ట్రస్ట్ చైర్మన్ సతీష్ రెడ్డి

**జవహర్‌నగర్, డిసెంబర్ 3 (నినాదం):** వైకల్యం ఒక స్థితి మాత్రమేనని... అవి అడ్డంకి కాదని అయ్యప్ప సేవ ట్రస్ట్ చైర్మన్ రేగళ్ల సతీష్ రెడ్డి పేర్కొన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా బుధవారం కార్పొరేషన్ పరిధిలోని అంబేద్కర్ నగర్లో తెలంగాణ రాష్ట్ర దివ్యాంగుల సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోనార్ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సాయి అయ్యప్ప సేవ ట్రస్ట్ చైర్మన్ రేగళ్ల సతీష్ రెడ్డి హాజరై మాట్లాడుతూ, అంగవైకల్యం అనేది శరీరానికి మాత్రమేనని అది మనసుకు కాదని అంగవైకల్యంతో బాధపడకుండా ఆత్మవిశ్వాసంతో బ్రతకాలని సూచించారు. దివ్యాంగులు నేడు అన్ని ముందుకెళుతున్నారని, వారి ప్రతిభ దేశానికే గీటురాయని, వారి సేవలు దేశానికి ఎంతో అవసరమన్నారు. వారి సేవలు అమోఘమన్నారు దివ్యాంగులకు ఎల్లవేళలా తమ ట్రస్టు సహకారం ఉంటుందని వారి అభ్యున్నతి కొరకు ఎనలేని సేవ చేస్తామని తెలిపారు. అనంతరం ట్రస్ట్ జనరల్ సెక్రెటరీ మాదిరెడ్డి హరినాథ్ రెడ్డి, శేఖర్ చారి దివ్యాంగులకు దుప్పట్లు, చంక కర్రలు తదితర పరికరాలు అందించి అనంతరం వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు వంగ శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు నేతి శ్రీధర్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు బత్తిని బిక్షపతి గౌడ్, పిఓడబ్ల్యు విముక్తి కన్వీనర్ పెరిక సునీత, తెలంగాణ ఐక్యవేదిక వ్యవస్థాపకులు మబ్బు బాలు, జవహర్ నగర్ దివ్యాంగుల నాయకులు రాము, డప్పు శీను, రమేష్ ,సమ్మయ్య, గణేష్, సోను, శ్రీ సాయి అయ్యప్ప సేవ ట్రస్ట్ స్వాములు వెంకట్ రెడ్డి, మహేష్ చారి ,మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం





### వైకల్యం శరీరానికే మనసుకు కాదు

### సామాజిక సేవకుడు బూడిద వెంకటేష్

**జవహర్‌నగర్, డిసెంబర్ 3 (నినాదం):** వైకల్యం శరీరానికే కానీ మనసుకు కాదని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ 28వ డివిజన్ అధ్యక్షుడు సామాజిక సేవకుడు బూడిద వెంకటేష్ తెలిపారు. అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని కార్పొరేషన్ పరిధిలోని 28వ డివిజన్ మదర్ తెరిస్సా కాలనీలో అంతర్జాతీయ దివ్యాంగుల వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ అంగవైకల్యం మనోస్థైర్యానికి అడ్డు కాదని ఎంతో గొప్ప గొప్ప విజయాలు సాధించి ప్రపంచస్థాయిలో పేరు సంపాదించుకొని ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించిన వారిలో దివ్యాంగులది ప్రత్యేక విశిష్టమైన స్థానమన్నారు. శరీరంలో లోపాన్ని చూసి జాలి పడడం కాదు వారి ఆత్మవిశ్వాసం చూసి స్ఫూర్తి పొందాలని వైకల్యం ఒక స్థితి మాత్రమే... అడ్డంకి కాదన్నారు. మనిషి అనుకుంటే ఏదైనా సాధించగలనని పట్టుదల మనోస్థైర్యం ఆత్మవిశ్వాసం దివ్యాంగులకు ఉంటుందని ఆత్మవిశ్వాసం సాధారణ మనసులమైన మనకు ఎంతో ఆదర్శప్రాయమని తెలిపారు. ప్రపంచ ప్రఖ్యాత విశిష్టమైన శాస్త్రవేత్త స్టీఫెన్ హాకింగ్ కు మనోవైకల్యం అడ్డు రాలేదని అతని కృషి వల్లనే విశ్వంలో ఎన్నో ప్రయోగాలు జరిగి ప్రపంచ మానవాళికి ఉపయోగకరమైన విజ్ఞాన దీపికలు వెలువడ్డాయని తెలిపారు. అనంతరము స్థానిక దివ్యాంగులను సమావేశపరచి వారి సమక్షంలో కేక్ కట్ చేసి దివ్యాంగుల దినోత్సవాన్ని వైభవంగా జరిపించారు. ఈ కార్యక్రమంలో నరసింహ, ఎర్ర యాదగిరి, టీవీ శ్రీను, నరసింహ, సుమలత ,ధనరాజు ,రమేష్ గౌడ్, సమ్మయ్య, నాగరాజు, శ్రీనివాస్, అప్పారావు, జనార్ధన్ ,లింగం, స్థానిక దివ్యాంగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అంగవైకల్యం మనోస్థైర్యానికి అడ్డు కాదు

### ఎంతో మంది ఉన్నత శిఖరాలను అధిరోహించారు

### ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**కాప్రా, డిసెంబర్ 3 (నినాదం):** కాప్రా తహసీల్దార్ కార్యాలయం వద్ద అశోక చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ వికలాంగుల దినోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచ వికలాంగుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ అంగవైకల్యం మనోస్థైర్యానికి అడ్డు కాదని ఎంతో గొప్ప గొప్ప విజయాలు సాధించి ప్రపంచ స్థాయిలో పేరు సంపాదించుకుని ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించిన వారిలో దివ్యాంగులది ప్రత్యేక మరియు విశిష్టమైన స్థానం అని తెలిపారు. మనిషి అనుకోవాలి గాని ఏదైనా సాధించగలను అనే పట్టుదల మనస్త్యైర్యం ఆత్మవిశ్వాసం వికలాంగులకు ఉంటుందని ఆ యొక్క ఆత్మవిశ్వాసం




సాధారణ మనుషులమైన మనకు ఎంతో ఆదర్శప్రాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కాప్రా డివిజన్ అధ్యక్షుడు బైరి నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా సీఎంఆర్ఎఫ్

### పీఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారిని ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని, అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు , అభాగ్యులకు అండగా సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. మియాపూర్ డివిజన్ పరిధిలోని నాగార్జున ఎనక్లేవ్ కాలనికి చెందిన భాగ్యమ్మ దమనికి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకొనగా ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 2,50,000 రెండు లక్షల యాభై వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబందించిన మంజూరి పత్రాన్ని బుధవారం పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం అని అన్నారు. ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని పునరుద్ఘాటించారు. అనంతరం వైద్య చికిత్సకి సహకారం అందించిన ఆరెకపూడి గాంధీకి బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవ రెడ్డి, నాయినేని చంద్రకాంత్ రావు, చంద్రమోహన్ సాగర్, ఆనంద్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.


## ఘనంగామార్గశిర శుద్ధి త్రయోదశి హనుమాన్ రథం



**అల్వాల్, నవంబర్3 (నినాదం):** మార్గశిర శుద్ధ త్రయోదశి హనుమత్ వ్రతమును పురస్కరించుకొని బుధవారం ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయం లో శ్రీ సంకట విమోచన ఆంజనేయ స్వామి వారికి విశేష అభిషేకం ఫల పుష్ప వస్త్రాలంకరణలు అప్పాలమాల వడమాల సేవల ను ఆలయ అర్చకులు ఘనంగా నిర్వహించారని ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎబి రవీంద్ర రెడ్డి తెలిపారు. అర్చకులు డా. తులసి వెంకట రమణా చార్యులు ఆధ్వర్యంలో హనుమాన్ సహస్రనామార్చన సింధూర పూజ వ్రతము నిర్వహించారు, అనంతరం స్వామి వారికి మహా నివేదన హారతి మంత్ర పుష్పము తీర్థ ప్రసాదాలు స్వామివారి రక్షలు వితరణ చేసారు. ఈకార్యక్రమంలో ఆలయ జూనియర్ అసిస్టెంట్ సంద్ర సుధాకర్ అభివృద్ధి కమిటీ సభ్యులు సానాధి శంకర్ హేమంత్ కుమార్, భక్తులు సూర్యనారాయణ మూర్తి, మదన్ మోహన్ రెడ్డి, శ్రీనివాసాచారి , వరద రాజు సత్యం, రవీంద్ర రెడ్డి, సంతోష్ కుమార్, రాధ, దేవి ,సునీత ,రేఖ ,జయశ్రీ,రాజ్యలక్ష్మి, పద్మజ, మాధవి, దుర్గాభవాని, బాలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాంత్ చారి త్యాగం మరువలేనిది

### బాలాజీ నగర్ బిసి జేపీసీ అధ్యక్షులు సోమాచారి



**జవహర్‌నగర్, డిసెంబర్ 3 (నినాదం):** తెలంగాణ కోసం ఆత్మ బలిదానం చేసుకున్న అమరుడు శ్రీకాంత్ చారి త్యాగం మరువలేమని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాజీ నగర్ బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు మారోజు సోమాచారి అన్నారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అమరుడు శ్రీకాంత్ చారి వర్ధంతిని పురస్కరించుకొని జవహర్ నగర్ బీసీల ఐక్యవేదిక అధ్యక్షులు సోమాచారీ అధ్యక్షతన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, తాటికొండ శ్రీరాములు లింగాలసూరిబాబు, సోమనరసింగారావు,మాజీ కార్పొరేటర్ బింగి లావణ్య , ప్రధాన కార్యదర్శిశనిగరం నరసింహా రజక, కోశాధికారిగా రేగోటి సురేష్ నేత ,ఉపాధ్యక్షులుగా గొడుగు వేణు, పల్లె కృష్ణ గౌడ్,కె, రాజు యాదవ్ ,కార్యదర్శులు, పాక దేవేందర్, వడ్డెర మల్లేష్, అశోక్ యాదవ్, గాలయ చారి, కర్ణ కంటి పుల్లయ్య చారి, కాసోజుఆంజనేయులు చారి, కాసోజు,యాక చారి కాసోజు రమేష్ చారి, ప్రచార కార్యదర్శి వజ్రోజు వెంకటాచారి, రాంహ్మం చారి , ముఖ్య సలహాదారులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, తాటికొండ శ్రీరాములు, లింగాల సూరిబాబు, శ్రీరామదాసు వెంకటరమణాచారి, విశ్వబ్రాహ్మణ సంఘం ప్రధాన కార్యదర్శి దిగోజు బ్రహ్మాచారి, ముత్తుస్వామి కాలనీ వీరబ్రహ్మేంద్రస్వామి గుడిఅధ్యక్షులు ఆకునూరి నగేష్, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై బిజెపి నేతల ఫైర్



**అల్వాల్, డిసెంబర్ 3( నినాదం) :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిహిందూ దేవుళ్లను కించపరిచే విధంగా మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి పై అల్వాల్ బిజెపి శ్రేణులు మండిపడ్డారు. కానాజీ గూడ లో ఆయన దిష్టిబొమ్మను దగ్ధం చేసే ప్రయత్నంలో బిజెపి నేతలను పోలీసులు అడ్డుకున్నారు అందుకు నిరసన తెలియపరిచారు ఒక హిందువుగా ఉండి హిందూ జాతిని కించపరిచినందుకు బహిరంగంగా క్షమాపణ చేయాలని వారు నిరసన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మల్లికార్జున గౌడ్, మహేందర్ రెడ్డి, మురళి, బన్సల్, గోపి, మోయి సుజాత, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**కాప్రా, డిసెంబర్ 3 (నినాదం):** నాచారం డివిజన్ లో సుమారు రెండు కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ తో కలిసి శంకుస్థాపన చేశారు. అన్నపూర్ణ కాలనీ రోడ్ నెంరోడ్ సీసీ రోడ్డు (30 లక్షలు), ఇందిరానగర్ సీసీ రోడ్డు (30 లక్షలు), హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ పక్క లేన్ సీసీ రోడ్డు (37 లక్షలు), స్నేహపురి కాలనీ పార్కు ఫెన్సింగ్ (20 లక్షలు), శ్రీనగర్ కాలనీ పార్కు ఫెన్సింగ్ పనులు (10 లక్షలు), బాబానగర్ లోని రెడ్డి స్మశాన వాటిక అభివృద్ధి పనులు (58.5 లక్షలు). ఈ కార్యక్రమంలో డిఈ బాలకృష్ణ, ఏఈ వినీత్, రాగిరి మోహన్ రెడ్డి, ఎర్ర శ్రీనివాసరెడ్డి, పోగుల వెంకటరమణారెడ్డి, మేకల ముత్యం రెడ్డి, భూపాల్ రెడ్డి, మామిడాల సంతోష్ రెడ్డి, నెమలికొండ మధుసూదన్ రెడ్డి, చెంచారం కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపిక

**అల్ఫోర్స్ విద్యార్థులను అభినందించిన జిల్లా విద్యాశాఖ అధికారి, విద్యా సంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి**



**కరీంనగర్, డిసెంబర్ 3(నినాదం):** విద్యార్థులకు వైజ్ఞానిక శాస్త్రం పట్ల అవగాహన కలిగించాలని వారిలోని విషయాల పట్ల సంపూర్ణంగా సమాచారం ఇవ్వాలని తద్వారా విద్యార్థులు నూతన ఆవిష్కరణలు చేయడానికి ఆసక్తిని ప్రదర్శిస్తారని విషయాలలో పట్టు సాధించడం ద్వారా విజయాలను సైతం సులభంగా సమీపం చేయగలుగుతారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి, స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో అల్ఫోర్స్ (గార్డ్ ఆఫ్ స్కూల్) కు చెందినటువంటి విద్యార్థులు ఇటీవల జరిగినటువంటి జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో జిల్లా స్థాయి ప్రథమ స్థానం, రాష్ట్రస్థాయికి ఎంపికైన సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, వైజ్ఞానిక శాస్త్రం చదవడం ద్వారా విద్యార్థులకు అవగాహన వస్తుందని పలు విషయాలలో పట్టు సాధిస్తారని ప్రత్యేకంగా విద్యార్థుల్లో నూతన ఉత్సాహాన్ని నింపుతుందని తెలిపారు. విద్యార్థులకు నిపుణులైన ఉపాధ్యాయులచే శిక్షణ ఇప్పిస్తున్నామని, వైజ్ఞానిక శాస్త్రంలోని విషయాల పట్ల పరిశోధనాత్మకంగా ప్రత్యక్షంగా బోధించడం ద్వారా వారిలో దాగిన ప్రతిభను వెలికితీస్తున్నామని చెప్పారు. విద్యార్థుల్లో దాగివున్న ప్రతిభను వెలికితీయడానికి ప్రాథమికంగా పరీక్ష నిర్వహించి ప్రత్యేక ప్రతిభ దాగిన వారికి వివిధ దశలో నిర్వహిస్తున్నటువంటి పోటీ పరీక్షలకు ఎంపిక చేయడం జరుగుతుందని చెప్పారు. ఈ క్రమంలో ఈ పాఠశాలలో ఏర్పాటు నిర్వహించినటువంటి జిల్లా స్థాయి ప్రదర్శనలో పాఠశాలలకు చెందినటువంటి విద్యార్థులు ఎంపికైనారని చెప్పారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ రాములు, జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి, డిసిఇబి కార్యదర్శి భగవంత రావు అభినందించారు. విద్యార్థులతో నూతన ఉత్సాహం నింపే అత్యుత్తమ సమానంతో ప్రదర్శనకు కృషి చేస్తున్న ఉపాధ్యాయులను అభినందిస్తూ జాతీయస్థాయిలోనూ అత్యుత్తమ ప్రతిభ చాటి విధంగా ప్రోత్సాహం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో పనులను వేగవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు చేపట్టిన పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు. బుధవారం ఐడీఓసీ కార్యాలయంలో ప్రభుత్వ పాఠశాలల్లో కొనసాగుతున్న సివిల్ పనులు, భవిత కేంద్రాల నిర్వహణ, మరుగుదొడ్లు, డిజిటల్ లేబ్ స్పెషల్ నీడ్స్ సదుపాయాలు, కేజీబీవీలు, మోడల్ పాఠశాలల అభివృద్ధి పనుల తదితర అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలల అభివృద్ధి పనుల్లో ఎటువంటి ఆలస్యం జరుగకుండా వేగంగా పూర్తి చేయాలన్నారు. నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, ముఖ్యంగా తాగునీరు, మరుగుదొడ్లు మరియు భవిత కేంద్రాల నిర్వహణలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. సివిల్ పనులపూర్తిని రోజువారీగా మానిటర్ చేసి, పూర్తి వివరాలను సేకరించుకోవాలని ఆదేశించారు. విద్యార్థుల కోసం మౌలిక సదుపాయాలు వారి చదువు వాతావరణాన్ని మెరుగుపరచేలా ఉండాలని పేర్కొన్నారు. అధికారులంతా సమన్వయంతో పనిచేసి, నిర్ణీత గడువులో పనులను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్, సిపిఓ బాబురావు, టీజీఇడబ్ల్యూ ఐడిసి ఈఈ అరుణ్ కుమార్, పిఆర్ ఈఈ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో మూడోవ విడత నామినేషన్లు ప్రారంభం



**వెల్దుర్తి,డిసెంబర్03(నినాదం న్యూస్):** మండలంలో మూడవ విడత సర్పంచ్,వార్డు సభ్యుల ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ ల ప్రక్రియ బుధవారం ప్రారంభం అయింది.మండల వ్యాప్తంగా 19 సర్పంచ్,168 వార్డు సభ్యుల స్థానాలకు మూడవ విడతలో 17 వ తేదీన ఎన్నికలు జర గనున్నాయి.దీనికి సంబంధించిన నామినేషన్ లు బుధవారం నుండి శుక్రవారం వరకు అధికారులు స్వీకరించనున్నారు.మొదటి రోజు బుధవారం మండల వ్యాప్తంగా 31 వార్డు స్థానాలకు,అలాగే 15 సర్పంచ్ స్థానాలకు అభ్యర్థుల దరఖాస్తులు సమర్పించారు.మొదటి రోజు నామినేషన్ లు నామ మాత్రంగానే వచ్చాయి.నేడు,రేపు నామినేషన్ ల ప్రక్రియ ఊపందుకుంటుంది.నామినేషన్ ల ప్రక్రియ మొదలు కావడంతో గ్రామాల్లో ఎన్నికల వాతావరణం వేడెక్కింది.ఆశావహులు వారి అదృష్టాన్ని పరీక్షించుకోవడానికి బరిలో దిగి పోటీకి సిద్ధమయ్యారు.అభ్యర్థుల ఇప్పటికే వారి ప్రచారాన్ని ముమ్మరం చేసే పనిలో నిమగ్నమయ్యారు.మండలంలోని పాశాపూర్,నీలంపల్లి గ్రామాల్లో నామినేషన్ ల ప్రక్రియను జిల్లాస్థాయి జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి గోతం రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా ఎన్నికల ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని సిబ్బందికి తగు సూచనలు చేశారు.

### నామినేషన్లు స్వీకరణ

**మల్హర్ డిసెంబర్ 03 (నినాదం):** బుధవారం నామినేషన్ల స్వీకరణ సందర్భంగా తాడిచర్ల క్లస్టర్ మూడు గ్రామపంచాయతీలకు గాను సర్పంచ్ పదవికి 6 నామినేషన్లు వార్డ్ మెంబర్లకు 20 స్వీకరించడం జరిగింది. పెద్దతండ క్లస్టర్ సర్పంచ్ పదవి 2 నామినేషన్లు వార్ మెంబర్ పదవికి 4 నామినేషన్లు స్వీకరించడం జరిగింది. కొయ్యూర్ క్లస్టర్ సర్పంచ్ పదవి 7 నామినేషన్లు వార్డ్ మెంబర్ పదవికి 8 నామినేషన్లు స్వీకరించడం జరిగింది వల్లెకుంట క్లస్టర్ సర్పంచ్ పదవికి 7 నామినేషన్లు వార్డు మెంబర్ పదవికి 6 నామినేషన్లు స్వీకరించడం జరిగింది దుబ్బపేట క్లస్టర్ సర్పంచ్ పదవికి 8 నామినేషన్లు వార్డ్ మెంబర్ పదవికి 9 నామినేషన్లు స్వీకరించడం జరిగింది. మొత్తంగా మండల లోని 15 గ్రామ పంచాయతీలకు కలిపి సర్పంచ్ పదవికి 30 నామినేషన్లు వార్డ్ మెంబర్ల పదవులకు 47 నామినేషన్లు స్వీకరించడం జరిగింది.

## బేతిగల్ గ్రామ సర్పంచ్ బరిలో విజయ్ హరిచందన

**బీసీ బిడ్డను ఆశీర్వదించండి.. అభివృద్ధి చేసి చూపిస్తా**



**జమ్మికుంట, డిసెంబర్ 3 (నినాదం) :** వీణవంక మండలం బేతిగల్ గ్రామ సర్పంచి పదవి బిసి మహిళకు కేటాయించగా ఇదే గ్రామానికి చెందిన విద్యావేత్త హరిచందన విజయ్ సర్పంచ్ అభ్యర్థిగా బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా హరిచందన మాట్లాడుతూ, యువత రాజకీయాలకు రావాలని అందరు పిలుపునిస్తారు విద్యావేత్తలు రాజకీయాల్లోకి వస్తే గ్రామ అభివృద్ధి బాగుంటుందని ఎలాంటి రాజకీయ అనుభవం లేకున్నా ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో రాజకీయాల్లోకి రావడం జరిగిందని ఆమె పేర్కొన్నారు. నేటి యువతకు సమాజం పై అవగాహన ఉందని విద్యావేత్తలు రాజకీయాల్లోకి వస్తే గ్రామ ఒక చిత్రం మారుతుందని ఆమె ఈ సందర్భంగా తెలిపారు. బేతిగల్ గ్రామ ప్రజలు ఒక్క అవకాశం ఇచ్చి సర్పంచిగా గెలిపిస్తే గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ ప్రజా సేవ చేసుకుంటామని ఆమె తెలిపారు. సర్పంచిగా గెలిచిన తర్వాత రాజకీయ నేతగా కాకుండా మీ సేవకురాలు గా పనిచేస్తానని గ్రామ అభివృద్ధి లక్ష్యంగా మీ అందరి సహకారంతో ముందుకు వెళ్తానని ఆమె తెలిపారు. మహిళలు రాజకీయాల్లో కూడా రాణిస్తారని మరోసారి రుజువు చేస్తానని ఆమె ఈ సందర్భంగా పేర్కొన్నారు. బేతిగల్ గ్రామ ప్రజల ఆశీర్వాదంతో రాజకీయాల్లోకి అడుగు పెడుతున్నానని ఒక్క అవకాశం ఇచ్చి గెలిపించండి అని ఆమె వేడుకున్నారు. పార్టీలకు అతీతంగా యువతీ యువకులు మహిళలు పెద్దలుఒక్కఅవకాశంఇచ్చి ఆశీర్వదించాలని ఆమె కోరారు.

## నల్లబెల్లి ఎంఆర్సీలో దివ్యాంగుల దినోత్సవ వేడుకలు

**ప్రత్యేక అవసరాల పిల్లలకు ఆటపోటీలు, బహుమతుల ప్రదానం**

**నల్లబెల్లి, డిసెంబర్ 3(నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలో మండల విద్యా వనరుల కేంద్రం (ఎంఆర్సీ) లో బుధవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి ఎం. అనురాధ అధ్యక్షత వహించారు.వివిధ పాఠశాలలకు చెందిన ప్రత్యేక అవసరాల పిల్లలు, వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ప్రత్యేక అవసరాల పిల్లలువెనుకబడిన వారిగా కాకుండా, తగిన అవకాశాలు కల్పిస్తే ఏ రంగంలోనైనా ముందంజలో నిలుస్తారని ఎం. అనురాధ పేర్కొన్నారు. పిల్లలు తమ ప్రతిభను నిరూపించుకునేలా కృషి చేయాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా పిల్లల కోసం వివిధ రకాల ఆటపోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్. రవీందర్, స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ మంజుల, ఐ ఈ ఆర్ పి ఎస్ సంధ్యారాణి, ఎంఆర్సీ సిబ్బంది ఎం.రాజేశ్వరి, ఎస్. ఆనందం తదితరులు పాల్గొన్నారు.

## భవిత కేంద్రాలతో దివ్యాంగుల మానసిక అభివృద్ధి

**మండల విద్యాధికారి మంతెన హేమలత**

**నేడు ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం**



**జమ్మికుంట, డిసెంబర్ 3 (నినాదం) :** ప్రపంచ దివ్యంగుల దినోత్సవం పురస్కరించుకొని పట్టణంలోని భవిత కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల విద్యాధికారి మంతెన హేమలత మాట్లాడుతూ, భవిత కేంద్రాల్లో ప్రత్యేక విద్యా విధానం ద్వారా దివ్యాంగ పిల్లలు మానసికంగా అభివృద్ధి చెందుతారని తెలిపారు. భవిత కేంద్రాల్లో ప్రత్యేక పద్ధతిలో విద్యాబోధన ద్వారా దివ్యాంగ విద్యార్థుల్లో ఎంతో మార్పు కనిపిస్తుందని తెలిపారు. చిన్న వయసులోనే భవిత కేంద్రంలో చేర్పిస్తే ప్రత్యేక అవసరాలు గల పిల్లలు తల్లిదండ్రుల అవసరం లేకుండానే సొంతంగా వారి పనులు చేసుకునే స్థాయికి చేరుకోగలరని ఆమె పేర్కొన్నారు. దివ్య దృష్టి కార్యక్రమం ద్వారా ప్రభుత్వం అందుల బదిరుల పాఠశాల భవిత కేంద్రాలను ఎంతగానో అభివృద్ధి చేస్తుందని తెలిపారు. ఇక్కడ చదివే పిల్లల అభివృద్ధికి కృషి చేస్తున్నామని అన్నారు. అధికారులకు పాఠశాలలు ఆసుపత్రుల సిబ్బందికి సైగల భాషను ఏర్పడం ద్వారా బదిరుల భావాలను వారు అర్థం చేసుకుంటున్నారని తెలిపారు. భవిత కేంద్రాల్లో పనిచేస్తున్న ప్రత్యేక విద్యా బోధించే ఉపాధ్యాయుల సేవలు అభినందనీయమని ఆమె కొనియాడారు.

**వికలాంగులు బలహీనులు కాదు....**
**ప్రముఖ వైద్యులు డాక్టర్ ఊడుగుల సురేష్..**

మన సమాజంలో వికలాంగులు బలహీనులు కాదు అని నిజంగా వారి బలాన్ని గుర్తించే సమాజం కావాలి అని ప్రముఖ వైద్య నిపుణులు సంజీవని ఆసుపత్రి డాక్టర్ ఉడుగుల సురేష్ తెలిపారు. అంతర్జాతీయ దివ్యంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ సురేష్ మాట్లాడుతూ, అద్వితీయ ప్రతిపాద కలిగిన వ్యక్తులు శరీరం కొన్ని పరిమితులు పెట్టిన పుటికీ సంకల్పానికి హద్దులు ఎప్పుడు ఉండవని వికలాంగత అంటే అసమర్ధత కాదు అని అవకాశం ఇస్తే వారు అసాధ్యాన్ని జయిస్తారని తెలిపారు. సమానత్వం అందుబాటు ప్రోత్సాహం ఇవి సమాజం ఇచ్చే గౌరవాలు అని వికలాంగుల పట్ల ప్రేమ సహాయం ఆత్మవిశ్వాసం కల్పించడం ఇదే మనం ఇవ్వగలిగిన గొప్ప కానుక అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ చిట్టి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, భగవంతుడు ఒక వ్యక్తికి ఒక లోపం పెడితే అంతకన్నా రెట్టింపు అయిన శక్తిని ఇస్తారని దివ్యాంగులకు దివ్య దృష్టి ఉంటుందని వారిని మనం ప్రోత్సహిస్తే వారు దేనినైనా సాధిస్తారని తెలిపారు. దివ్యాంగుల పట్ల ప్రేమతో వ్యవహరించాలని అప్పుడే వారిలో ఆత్మస్థైర్యం పెరుగుతుందని తెలిపారు.

## పవన్ కల్యాణ్ తెలంగాణ ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలి

**ఆర్.పి.ఐ రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్**



**కరీంనగర్, డిసెంబర్ 3(నినాదం):** అంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్. తెలంగాణ ప్రజలకు వెంటనే బేషరతుగా క్షమాపణ చెప్పకపోతే,తెలంగాణకు ప్రజలు రానివ్వరని రిపబ్లికన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు కుతాడి శివరాజ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర యువత. ప్రజలు. విద్యార్థులు. ఉద్యోగులు నిరుద్యోగులు. అందరు కలిసి తెలంగాణను సాధించుకొని తెలంగాణను ఇప్పుడు ఆంధ్ర పెత్తందారుల నుండి విడిపించుకొని ఇప్పుడు మేము డెవలప్ అవుతుంటే నీవు రాష్ట్రాన్ని రాష్ట్ర అభివృద్ధిని ఓర్వడం లేదు. ఎక్కడో ఆంధ్రప్రదేశ్లో కొబ్బరి చెట్లు ఎండిపోతే. తెలంగాణ ప్రజల వల్లనే. ఎపిలో కొబ్బరి చెట్లు ఎండిపోతున్నాయని అనడం మీ అమాయకత్వం. వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలి. లేకుంటే తెలంగాణ రాష్ట్రంలో అడుగు పెట్టనివ్వమని కుతాడి శివరాజ్ హెచ్చరించారు. నువ్వు పిచ్చి, పిచ్చి మాట్లాడితే ఆంధ్రప్రదేశ్ లో నమ్ముతారేమో కానీ. తెలంగాణ రాష్ట్రంలో ఎవరు నమ్మరు ఎందుకంటే తెలంగాణ ప్రజలు నిన్ను ఎప్పుడో మరిచిపోయారు. తెలంగాణ ఉద్యమం ప్రజలు, విద్యార్థులు, నిరుద్యోగులు, మేధావులు. కుల సంఘాలు అందరూ కలిసి రాష్ట్రం కోసం శాంతియుతంగా ఎన్నో సంవత్సరాలు పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న మేధావులం మేము. ఆంధ్రప్రదేశ్లో సానుభూతితో అక్కడ కొంత గెలిచి మా తెలంగాణ ప్రాంతాన్ని కించపరచడం కరెక్ట్ కాదు నీకు రాజకీయం తెలియకపోతే తెలుసుకోవాలి. తెలంగాణ రాష్ట్ర ఉద్యమాన్ని కించపరిచి మాట్లాడడం కరెక్ట్ కాదు ఇంకోసారి ఇలా మాట్లాడితే తెలంగాణ రాష్ట్ర ప్రజలు క్షమించరు. తరిమి తరిమి కొడుతాం హెచ్చరించారు వెంటనే ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని,రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ డిమాండ్ చేశారు.

## సీఎం వాఖ్యలు వెనక్కి తీసుకొని హిందువులకు క్షమాపణ చెప్పాలి

**మాజీ మేయర్ బిజెపి నాయకులు యాదగిరి సునీల్ రావు**



**కరీంనగర్, డిసెంబర్ 3(నినాదం):** సీఎం రేవంత్ రెడ్డి హిందు దేవతలను కించ పరుస్తూ, వాఖ్యలు చేయడం బావ్యంకాదని,చేసిన వాఖ్యలను వెన్నక్కి తీస్కోని బేషరతుగా క్షేమాపణ చెప్పాలని బీజేపీ నాయకులు, మాజీ మేయర్ యాదగిరి సునీల్ డిమాండ్ చేశారు. కరీంనగర్ లో బుధవారం రోజు ఓ పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ, సీఎం రేవంత్ రెడ్డి హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా చేసిన అనుచిత వాఖ్యలను తీవ్రంగా ఖండించారు. తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ అధి నాయకత్వం అంతా ముస్లిం అంటే కాంగ్రెస్... కాంగ్రెస్ అంటే ముస్లిం అనే భావాజాలంతోనే పని చేస్తున్నారని మండి పడ్డారు. మీ కాంగ్రెస్ పార్టీ ముస్లింలకు అండగా ఉన్నా టోపిలు పెట్టుకొని మజీదుల్లో నమాజ్ లు చేసిన మాకు ఎలాంటి అభ్యంతరం లేదు కానీ హిందువులను కించ పరిచేలా హిందు దేవతల పై వాఖ్యలు చేయడం చాలా దుర్మార్గం అని నిప్పులు చెరిగారు. దేశంలో మానవ సమాజం మంచి, చెడు, సంక్షేమం కోరే వారు హిందు దేవుళ్ళని రాష్ట్ర ముఖ్యమంత్రి పదవిలో ఉండి హిందువు దేవతల మీద రేవంత్ రెడ్డి మాట్లాడటం సిగ్గు చేటని ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి చేసిన వాఖ్యలను, హిందు సమాజం అంతా గమనిస్తుందని,కాంగ్రెస్ పార్టీకి రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం చెప్పక తప్పదని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి దేవుళ్ళ మీద ఏకాభిప్రాయం లేదన్న మాట నిజమే కానీ ఎంఐఎం పార్టీ పైన మాత్రం ఒక అభిప్రాయం మాత్రం ఉందని ఎద్దేవ చేశారు. మొన్నటికి మొన్న జరిగిన జూబ్లీ హిల్స్ ఎన్నికల్లో కూడ ఎంఐఎం పార్టీ తోనే కుమ్మక్కై మీ పార్టీ నుండి ఎంఐఎం అభ్యర్థిని పోటిలో దింపారని మండి పడ్డారు. ఎంఐఎం పార్టీ తో కుమ్మక్కైనా ఎలాంటి అభ్యంతరం లేదు కానీ హిందు సమాజాన్ని మాత్రం కించపరుస్తూ,సహించేది లేదని నిప్పులు చెరిగారు. ఎంఐఎం అంటే కాంగ్రెస్ అంటే ఎంఐఎం అని ప్రజలందరికి అర్థమైందన్నారు. హిందు దేవతల మీద అనుచిత వాఖ్యలు చేస్తూ, హిందువుల మనోభావాలను దెబ్బతీసే అధికారం మీకెవరిచ్చారని ధ్వజమెతారు. కాంగ్రెస్ పార్టీ నైజం ఏంటనేది బహిర్గతమైందని కాంగ్రెస్ పార్టీ అంటేనే ముస్లింల పార్టీ ముద్ర వేస్కున్నారని నిప్పులు చెరిగారు. సీఎం రేవంత్ రెడ్డి మాటలతోనే కాంగ్రెస్ పార్టీ తీరు ఏందో ప్రజలకు పూర్తి స్థాయిలో అర్థమైందన్నారు. రాబోయే రోజుల్లో హిందు సమాజం అంతా ఏకమై కాంగ్రెస్ పార్టీకి తగిన రీతిలో బుద్ధి చెప్పడం ఖాయం అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి హిందు దేవతల పై చేసిన వాఖ్యలను వెంటనే వెనక్కి తీస్కోని హిందువులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## జీయర్ స్వామి ఆశీస్సులతో విద్యార్థుల్లో సమానత్వ భావనలు



**కరీంనగర్, డిసెంబర్ 3(నినాదం):** కరీంనగర్, విద్యార్థుల్లో కృతజ్ఞత, సమానత్వ భావనలు పెంపొందించాలనే ఉద్దేశంతో శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామివారి మంగళాశాసనాలతోలి రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన ప్రత్యేక ప్రతిభా పోటీలో భాగంగా కరీంనగర్ జిల్లాలో విజయవంతంగా నిర్వహించబడ్డాయి ట్రస్మా ప్రైవేట్ పాఠశాలలు, ప్రభుత్వ పాఠశాలల నుంచి ఆరవ తరగతి నుండి పదో తరగతి వరకు విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. కోట రెసొనెన్స్ జూనియర్ కళాశాలలో జరిగిన వ్యాసరచన వక్తృత్వ విభాగాల్లో గణనీయ సంఖ్యలో విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. పూర్తయిన పరీక్షల ఫలితాలను నేడు జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో విడుదల చేశారు.వ్యాసరచన విభాగంలో శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల, కు చెందిన బి. సాయి శ్రేష్ఠ ప్రథమ స్థానం,మరియు సరస్వతి పాఠశాల, వెలిచాలకు చెందినటువంటి నెట్టు సంజన ద్వితీయ స్థానం సాధించారు.వక్తృత్వ విభాగంలో పారామిత హెరిటేజ్ స్కూల్ విద్యార్థి ఎ. సినితిక ప్రథమ స్థానం, జెడ్పీహెచ్ఎస్ ఆసిఫ్నగర్ విద్యార్థి డి. లక్ష్మి శ్లోక ద్వితీయ స్థానం గెలుచుకున్నారు.జిల్లా స్థాయిలో ప్రథమ, ద్వితీయ ర్యాంకులు సాధించిన ఈ నలుగురు విద్యార్థులు హైదరాబాద్లోని జీయర్ స్వామి వారి ఆశ్రమంలో జరగనున్న రాష్ట్రస్థాయి ఫైనల్ పోటీల్లో పాల్గొననున్నారు.రాష్ట్రస్థాయి విజేతలకు బహుమతులు స్వయంగా చిన్నజీయర్ స్వామివారి చేతుల మీదుగా ప్రదానం చేయబడనున్నాయి.ఫలితాలను ప్రజ్ఞ వికాస్ రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి శేఖర్రావు, కోట జూనియర్ కళాశాలల చైర్మన్ డాక్టర్ డి. అంజిరెడ్డి సంయుక్తంగా విడుదల చేశారు, వికాస్ తరంగిణి అధ్యక్షులు గౌతమ్ రావు అధ్యక్షతన జరిగింది.విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని రాష్ట్రస్థాయిలో మరిన్ని విజయాలు సాధించాలని వారు అభిలషించారు.

# మీ బీసీ బిడ్డను ఆశీర్వదించండి

- గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తా
- అవకాశం ఇవ్వండి... అభివృద్ధి చేసి చూపిస్తా
- విలాసాగర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి గరిగంటి శ్రీధర్



**జమ్మికుంట, డిసెంబర్ 3 (నినాదం):** జమ్మికుంట మండలంలోని విలాసాగర్ గ్రామానికి చెందిన గరిగంటి శ్రీధర్ బీజేపీ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ, విలాసాగర్ గ్రామం రిజర్వేషన్లలో భాగంగా జనరల్ రావడం జరిగిందని ఒక బీసీ బిడ్డగా ప్రజల ఆశీస్సులతో ఈటల రాజేందర్ ఆదేశాల మేరకు నామినేషన్ వేయడం జరిగిందని తెలిపారు. గతంలో వార్డు సభ్యుడిగా గ్రామానికి సేవలు అందించానని భవిష్యత్తులో కూడా గ్రామ సర్పంచిగా సేవలందించే అవకాశం గ్రామస్తులు కల్పించాలని కోరారు. ఒక అవకాశం కల్పిస్తే మీ ఇంటి బిడ్డగా మీకు సేవలు అందిస్తానని నిష్పక్షపాతంగా పార్టీలకు అతీతంగా గ్రామ అభివృద్ధికి సహకరిస్తానని మీ అందరి సహకారంతో గ్రామాన్ని ఆదర్శంగా గ్రామంగా తీర్చిదిద్దుతానని శ్రీధర్ పేర్కొన్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన నేను కేవలం ప్రజా సేవ చేయడానికి మీ ఆశీస్సులతో మీ ముందుకు వస్తున్నానని మీ కాళ్లకు ముల్లు గుచ్చితే నా పంటితో తీస్తానని మీకు ఏ కష్టం వచ్చినా ముందుండి ఆ సమస్యను తీరుస్తానని నాపై నమ్మకంతో ఒక అవకాశాన్ని కల్పించాలని ఆయన గ్రామస్తులను వేడుకున్నారు. నేను పుట్టి పెరిగిన పరిస్థితి నా నేపథ్యం గ్రామస్తులందరూ చూశారని నేనేంటో నేను ఎలాంటి వాడినో మీ అందరికి తెలుసునని ఒక అవకాశం ఇచ్చి గెలిపించాలని ఆయన కోరారు. గ్రామ అభివృద్ధి తో పాటు ఆలయాల అభివృద్ధికి కూడా ఎంపీ ఈటెల రాజేందర్ సహకారంతో కేంద్రం నుండి నిధులు తీసుకొచ్చే విధంగా కృషి చేస్తానని అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు.

**గ్రామ సేవకుడిగా పని చేస్తా... గరిగంటి శ్రీధర్**

అన్ని వర్గాల ప్రజల ఆశీస్సులు యువత సపోర్టుతో నామినేషన్ వేయడం జరుగుతుందని మీరు వేసే ప్రతి ఓటు అమూల్యమైనదని కచ్చితంగా ఈసారి అవకాశం కల్పించిభారీమెజార్టీతో గెలిపించాలని కోరారు .గెలిచిన రోజు నుండి నాయకుడిగాకాకుండామీసేవకుడిగా పని చేస్తానని నాకు జన్మనిచ్చిన తల్లి దండ్రుల మీద నన్నుకన్న భూమిమీద ప్రమాణం చేస్తున్నానని శ్రీధర్ తెలిపారు.

## ప్రజల స్థితిగతులపై పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే



**జమ్మికుంట, డిసెంబర్ 3 (నినాదం) :** హుజురాబాద్ పట్టణ ప్రజల జీవన స్థితి గతులపై గణాంక శాఖ ఆధ్వర్యంలో సర్వే నిర్వహిస్తున్నట్లు గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్ తెలిపారు .మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య నితన కార్యాలయంలో శ్రీనివాస్ గౌడ్ కలిసి సర్వే కరపత్రాలు అందించి సర్వే ప్రాముఖ్యతను వివరించారు .ఈ సందర్భంగా గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఎంపిక చేసిన పట్టణాల్లో హుజురాబాద్ ఉందని పట్టణాలు గ్రామాల్లో ఉపాధి స్థితిగతులపై సర్వే చేసినట్లు తెలిపారు .ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ భూపాల్ రెడ్డి టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ అశ్విని గాంధీ తహసిల్దార్ నరేందర్ ఎంపీ ఎస్ఓ జ్యోతి మున్సిపల్ మెప్మా సెక్షన్ సిబ్బంది ఆర్పి చాంద్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పొన్నం అనిల్ కుమార్కు ఎమ్మెల్యే గంగుల పరామర్శ



**కరీంనగర్, డిసెంబర్ 3(నినాదం):** కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్ సోదరుడు పొన్నం శ్రీకాంత్ గౌడ్ సోమవారం రోజున రోడ్డు ప్రమాదంలో మరణించారు.ఈ సందర్భంగా బుధవారం రోజున పొన్నం అనిల్ కుమార్ ఇంటికి వెళ్లి శ్రీకాంత్ చిత్రపటం వద్ద, పూలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చిన మాజీ మంత్రి ఎమ్మెల్యే గంగుల కమలాకర్. వీరి వెంట నగర బిఆర్ఎస్ అధ్యక్షులు చల్ల హరిశంకర్, మాజీ కార్పొరేటర్లు సుధగోని కృష్ణ గౌడ్, గుగ్గిళ్ల శ్రీనివాస్, నాయకులు కర్ర సూర్య శేఖర్, నేతి రవివర్మ, బిఆర్ఎస్ వి నాయకులు చుక్క శ్రీనివాస్, ఓద్నాల రాజు ,మిడిదొడ్డి నవీన్, నందెల్లి సన్నీ, ప్రణయ్ గౌడ్, తదితరులు ఉన్నారు.

## కమలం గూటికి చేరుకుంటున్న కాంగ్రెస్, బిఆర్ఎస్ నేతలు

**సుదీర్ఘ రాజకీయ అనుభవంతో చక్రం తిప్పుతున్న ఈటల**



**జమ్మికుంట, డిసెంబర్ 3(నినాదం):** హుజురాబాద్ నియోజకవర్గం లో 20 సంవత్సరాల పాటు ఎదురులేని మచ్చలేని నాయకుడిగా పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్న ఈటల రాజేందర్ స్థానిక సంస్థల ఎన్నికల్లో తనదైన శైలిలో అపర చానిక్యుడిలా పద్మవ్యూహాలు పన్నుతూ కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీ చెందిన నాయకులను కమలం గూటికి చేర్చుకుంటూ తన బలం బలగాన్ని పెంచుకుంటూ తిరుగులేని నాయకుడిగా గుర్తింపు తెచ్చుకుంటున్నారు ఈటల రాజేందర్.హుజురాబాద్ నియోజకవర్గం లోని వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో ఈటల రాజేంద్ర సమక్షంలో కమలం గూటికి చేరుకుంటున్నారు. ఉప్పల్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ దంపతులు అరుణ క్రాంతి కుమార్, వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి మాజీ ఉపసర్పంచ్ సభ్యులు మాజీ వార్డు సభ్యులు టిఆర్ఎస్ కాంగ్రెస్ ముఖ్య నాయకులు ఈటెల రాజేందర్ సమక్షంలో బిజెపిలో చేరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈటెల రాజేందర్ గతంలో చెప్పిన విధంగా మెజార్టీ స్థానాలు తాను గెలిపించు కుంటానని చెప్పిన మాట నిజమవుతుంది. స్థానిక సంస్థల ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్దీ వివిధ పార్టీలకు చెందిన నాయకులు భారీ ఎత్తున ఈటల సమక్షంలో బిజెపిలో చేరుతున్నారు. స్థానికంగా మేము గెలవాలంటే బలమైన నాయకుడు మాకు కావాలని ఆ నాయకుడు ఈటల రాజేందర్ అని నమ్మి నియోజకవర్గంలోని అన్ని మండలాల నుండి భారీ ఎత్తున నాయకులు కార్యకర్తలు కమలాపూర్ లోని తన నివాసంలో ఈటల రాజేందర్ ను కలిసి బిజెపి కండువాను కప్పుకుంటున్నారు. ఎవరు ఊహించని విధంగా భారీ ఎత్తున చేరికలు బిజెపిలోకి రావడం ఇటు టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలలో కలకలం రేపుతుంది. ఒకవైపు అధికార కాంగ్రెస్ పార్టీ టిఆర్ఎస్ పార్టీలకు కొన్ని చోట్ల అభ్యర్థులు లేక ఆందోళన పడుతున్నారు. కానీ బిజెపిలో మాత్రం మేం పోటీ చేస్తామంటూ క్యూ కట్టడంతో స్థానికంగా జోరుగా చర్చ జరుగుతుంది.

**మేం గెలవాలంటే ఈటెల వెంట నడవాలి...**

స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు మేము గెలవాలంటే మాకు ఈటెల మద్దతు కావాలని ఈటల రాజేందర్ మా వెంట ఉంటే మా గెలుపు సునాయాసం అని వాళ్ళు నమ్ముతున్నారు. ఈటల రాజేందర్ సహకరిస్తే గెలుపు నల్లేరు మీద నడక లాంటిదని స్థానిక నేతలు విశ్వసిస్తున్నారు. మంగళవారం సాయంత్రం నుండి రెండు రోజులుగా కమలాపూర్ లోని ఈటల నివాసం జనంతో కిక్కిరిసిపోతుంది. అధికార కాంగ్రెస్ పార్టీ టిఆర్ఎస్ పార్టీ నుండి తాజా మాజీ ప్రజా ప్రతినిధులు బిజెపికండువా కప్పుకొని ఎన్నికల రంగంలోకి దిగుతున్నారు.

## వసతిగృహ అధికారుల సమస్యలు పరిష్కరిస్తాం

**టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్**



**నిజామాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 3 (నినాదం) :** టీఎన్జీవో జిల్లా కార్యాలయం స్వర్గీయ బి.స్వామినాథం సమావేశ మందిరంలో వసతిగృహ అధికారుల సంక్షేమ సంఘం జిల్లా ఫోరం ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ హాజరై వసతి గృహ శాఖ ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం టీఎన్జీవో కేంద్ర సంఘ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మారం జగదీశ్వర్, ఎస్.ఎం.హుస్సేని (ముజీబ్) సమన్వయంతో వసతిగృహ అధికారుల సమస్యలను పరిష్కరించుటకు ముందుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో వసతి గృహ అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు భాస్కర్, మచ్చందర్, టీఎన్జీవో రాష్ట్ర కార్యదర్శి పోల శ్రీనివాస్, వసతిగృహ అధికారుల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నర్సింలు, సునీల్, రామప్ప, శ్రీనివాస్, నరేష్ టీఎన్జీవో అర్బన్ యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు జాకీర్ హుస్సేన్, మారుతి, టీఎన్జీవో జిల్లా సంయుక్త కార్యదర్శులు జాఫర్ హుస్సేన్, పద్మ జిల్లా కార్యవర్గ సభ్యులు స్వామి, టీఎన్జీవో సలహాదారులు వనమాల సుధాకర్, డబ్ల్యూహెచ్ వో ఫోరం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సురేష్, శేఖర్, వసతి గృహ అధికారులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అరుణ్ గురుస్వామి కరకమలములచే ఘనంగా 18వ మహా పడిపూజ మహోత్సవం

**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** మియాపూర్, ఎం.ఏ నగర్, హనుమాన్ టెంపుల్ వద్ద బచ్చలి శ్రీనివాస్ (టిప్పర్ శ్రీను) ఆధ్వర్యంలో అరుణ్ గురు స్వామి కరకమలములచే బుధవారం శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి వారి 18వ మహా పడిపూజ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అరుణ్ గురు స్వామి మాట్లాడుతూ మండల దీక్ష అనేది ఒక ఆధ్యాత్మిక సాధన అని, దీనిలో భక్తులు 41 రోజులు కఠినమైన నియమ నిష్టలతో పాటించడం ద్వారా మనసును పునీతం చేసుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో కబ్బీర్ కౌశల్ గురుస్వామి, ప్రవీణ్ గురుస్వామి, ఆంజనేయులు గురుస్వామి, ప్రకాష్ స్వామి, రాకేష్ స్వామి, ప్రవీణ్ స్వామి, రాజు స్వామి, దత్తు స్వామి, సీనియర్ విలేకరులు శ్రీనివాస్, వినయ్ గౌడ్, బీజేపీ లీడర్ రాజేష్ గౌడ్, బీఆర్ఎస్ డివిజన్ ప్రెసిడెంట్ కిరణ్ యాదవ్, శ్రీధర్ ముదిరాజ్, భజన మండలి గంగపుత్ర నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# అభ్యర్థుల ధ్రువపత్రాలు సక్రమంగా చూసుకోండి

## కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం

**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 3(నినాదం):** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా నామినేషన్ వేయడానికి వచ్చిన అభ్యర్థులు కావలసిన ధ్రువపత్రాలు అన్ని ఇచ్చారో లేదో సక్రమంగా చూసుకోవాలని రిటర్నింగ్ అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు.బుధవారం మూడో దశ గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా పెబ్బేరు, శ్రీరంగాపూర్, వీపన గండ్ల, చిన్నంబావి, పానగల్ మండలాల్లో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభం అయింది. ఈ నేపథ్యంలో కలెక్టర్ పెబ్బేరు మండలం కంచిరావుపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో, శ్రీరంగాపూర్ మండలం కంబాలపురం గ్రామపంచాయతీ కార్యాలయం, శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాలను సందర్శించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్పంచ్ గాని, వార్డు మెంబర్ గాని పోటీ చేయు అభ్యర్థికి ప్రతిపాదించే వ్యక్తి ఏ కులం వారైనా అయ్యుండొచ్చని అందులో సందేహం అవసరం లేదని సూచించారు.దాఖలైన నామినేషన్లకు సంబంధించి జిల్లా కేంద్రానికి సకాలంలో రిపోర్టులు పంపించాలని అన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని అన్నారు. నామినేషన్ స్వీకరణ కేంద్రాల్లో ఓటర్ జాబితాను ప్రదర్శించాలని సూచించారు.అన్ని నామినేషన్ స్వీకరణ కేంద్రాల్లో ఫారం 1 ప్రచురణ చేశారా లేదా అని కలెక్టర్ తనిఖీ చేశారు. ప్రతిరోజు నామినేషన్లను స్వీకరించిన అనంతరం సాయంత్రం టీ పోల్ యాప్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థితో పాటు ఒక ప్రపోజర్, మరొకరు లేదా ఇద్దరు మాత్రమే రిటర్నింగ్ అధికారి గదిలోకి అనుమతించాలని సూచించారు.ఆయా మండలాల తహసిల్దార్లు, ఎంపీడీవోలు, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.





# ఒకే తాటిపై గిరిజనులు..

## సర్పంచ్ ఏకగ్రీవం



**నూతనకల్,డిసెంబర్ 3 (నినాదం):** సాధారణంగా పంచాయతీ ఎన్నికల సగానే తీవ్ర పోటీ ఉంటుంది.అలాంటిది గ్రామస్తుల అభిమానం చూరగొంటూ ఏకగ్రీవంగా సాంతంత్ర అభ్యర్థి సర్పంచ్,వార్డులు ఏకగ్రీవం కావడం విశేషం...మద్దిరాల మండల పరిధిలోని గుట్టకిందితండా గ్రామంలో బానోత్ రమేష్ నాయక్ సర్పంచ్ తో పాటు వార్డు సభ్యులను గ్రామస్తులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.రమేష్ అయితే తమ తండా బాగుపడుతుందని భావించి ఆయనను సర్పంచ్ గా ఎన్నుకున్నామని గ్రామస్తులు తెలిపారు.పోటీ లేకుండానే ఏకగ్రీవంగా సర్పంచ్ నీ ఎన్నుకోవడం కాదు..గెలుపు సంబరాలు కూడా చేసుకున్నారు. ఈ ఘటన గుట్టకిందితండా గ్రామంలో సుమారు 275 ఓట్లు,8 వార్డులు ఉన్నాయి.అయితే ఈ తండాను అభివృద్ధి చేసి చూపిస్తానని రమేష్ నాయక్ అన్నారు.దీంతో ఏ పార్టీతో సంబంధం లేకుండా పార్టీలకతీతంగా రమేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.తండా లో కొలువైన శివుడు సురేష్ మహారాజ్ గుడి చైర్మెన్ రమేష్,శైలజ కావడంతో గిరిజన తండా ప్రజల సమస్యలు తెలిసిన వ్యక్తిగా ఉన్నందున ఆయనను సర్పంచిగా ఎన్నుకున్నట్లు గ్రామ పెద్దలు, ప్రజలు పేర్కొన్నారు.మండలంలో మొదటి ఏకగ్రీవం నూతన పంచాయతీగా తండా నిలిచిందని సర్పంచిగా ఎన్నికైన రమేష్ ను తండా ప్రజలు అభినందన తెలిపారు.పంచాయతీ పరిధిలోని అభివృద్ధికి ప్రజలు సమస్యల పరిష్కారంలో తన వంతుగా కృషి చేస్తానని ముక్తకంఠంతో చెప్పారు. గ్రామస్థులంతా ఏకాభిప్రాయంతో ఒకే అభ్యర్థిని ఎంచుకోవడంతో ఎన్నికల అవసరం లేకుండా పోయిందనీ గిరిజన తండాలో ఈ ఐక్యత మరింత అభివృద్ధి దిశగా నిలుస్తుందనీ ఆశాభావం వ్యక్తం చేశారు.

## నేటినుంచి హెూరాహెూరీగా పల్లె ప్రచార పోరు



**నూతనకల్,డిసెంబర్ 3(నినాదం):** ఎట్టకేలకు మొదటి విడత నామినేషన్ ఘట్టం బుధవారంతో పూర్తి కాగా.. సర్పంచ్,వార్డు సభ్యులు అభ్యర్థుల గుర్తులు కేటాయించడంతో పల్లెలో ఎన్నికల ప్రచార సందడి కనిపించనుంది. ఈనెల 11వ తేదీన పంచాయతీ ఎన్నికలు మండలంలో 17 గ్రామాల్లో పల్లెపోరు జరగనున్నాయి.ఎక్కువ మంది రంగంలో ఉన్నచోట పోరు రసవత్తరంగా మారనుంది.అయితే అన్ని గ్రామాల్లో ప్రధాన పార్టీల మద్దతుదారులు మాత్రం ఖచ్చితంగా పోటీలో ఉండే వీలుంది.

**వారమే గడువు....**

ఈనెల 4వ తేదీ నుంచి పోలింగ్ కు ముందు రోజు వరకు కేవలం వారం రోజుల వ్యవధి మాత్రమే ఉంది.దీంతో అభ్యర్థులు వారికి కేటాయించిన గుర్తులతో కరపత్రాలు,గోడపత్రాలను ముద్రించుకుని ఓటర్ల వద్దకు వెళ్లేందుకు అవసరమైన ఏర్పాట్లను చేసుకున్నారు.ప్రతిరోజు ఎక్కడ సమయాన్ని వృధా చేయకుండా ప్రచారంలో దూసుకెళ్లాలని చూస్తున్నారు.కొందరు అభ్యర్థులు తమ ప్రచారంలో భాగంగా గ్రామ అభివృద్ధికి తమ ఎజెండాను వివరించడానికి సిద్ధమవుతున్నారు.మరోవైపు ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు బిర్యానీలు,మద్యం సీసల పంపిణీకి ఇంకొందరు ఏర్పాట్లు చేసుకుంటున్నారు.మొత్తంగా అసలు సిసలు ఎన్నికల వాతావరణం పల్లెలో ఇక మొదలవనుంది.

## శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే కఠినచర్యలు

### ఎస్పీ సునీతా రెడ్డి



**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 3 (నినాదం):** శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ సునీతా రెడ్డి అన్నారు. బుధవారం వనపర్తి జిల్లా వీపనగండ్ల మండలం గోవర్ధనగిరి గ్రామంలో సర్పంచ్ మూడో విడత నామినేషన్ కేంద్రాలను జిల్లా ఎస్పీ సునీతా రెడ్డి ఆకస్మికంగా పరిశీలించారు. నామినేషన్ నిర్వహణ, భద్రతా ఏర్పాట్లు, సిబ్బంది చర్యలను సమీక్షించిన ఎస్పీ ఎన్నికల విధుల్లో శాశ్వత అప్రమత్తత, శూన్య, సహనం విధానాన్ని పాటించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. నామినేషన్ కేంద్రాలు ప్రజాస్వామ్య ప్రక్రియకు హృదయ భాగాలని, ఇక్కడ నిర్లక్ష్యం అంటే ప్రజాస్వామ్యాన్ని ప్రమాదంలో పడేయడమేనని, ప్రతి అధికారి, ప్రతి కానిస్టేబుల్ తమ బాధ్యతను అత్యంత క్రమశిక్షణతో నిర్వహించాలని పేర్కొన్నారు.కేంద్ర పరిసరాల్లో అనుమానాస్పద కదలికలపై వెంటనే చర్యలు తీసుకోవాలని, క్యూ లైన్‌లలో క్రమశిక్షణ, అభ్యర్థులకు సమాన అవకాశం కల్పించాలని కోరారు. ఎన్నికలు స్వచ్ఛంగా జరగాలని ప్రజలు కోరుకుంటారని, అదే మా సంకల్పమని, ఎవరైనా చట్టవిరుద్ధంగా ఎన్నికల ప్రక్రియను ప్రభావితం చేసే ప్రయత్నం చేస్తే వారు ఎంతటి వారైనా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు, వీపనగండ్ల ఎస్సై రాణి, పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు

## పోలీసుల చిత్రహింసలతోనే..

# రాజేష్ మృతి

### మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు తల్లమల్ల హుస్సేన్



**కోదాడ, డిసెంబర్ 03(నినాదం):** పోలీసుల చిత్రహింసలతోనే రాజేష్ మృతి చెందారని,దళిత యువకుడు రాజేష్ మృతి కేసులో కారకులపై 306, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేయాలని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు, సీనియర్ న్యాయవాది తల్లమల్ల హుస్సేన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కోదాడ పట్టణంలో రాజేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి మాట్లాడారు. సీఎం రిలీఫ్ ఫండ్ లో అక్రమాలు జరిగాయి అంటూ నాలుగు రోజులపాటు పోలీసులు చిలుకూరు, కోదాడ రూరల్ స్టేషన్లకు తిప్పి చిత్రహింసలు పెట్టడం మూలంగానే రాజేష్ మరణించాడని ఆయన ఆరోపించారు. దీనికి బాధ్యులైన పోలీసులపై కేసు నమోదు చేయాలన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న రాజేష్ కు మెరుగైన వైద్యం అందించకుండా తన తల్లి ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స అందిస్తాన్న వినకుండా పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని అన్నారు. రాజేష్ పై ఎఫ్ ఐ ఆర్ చేయకుండా నాలుగు రోజులపాటు రాత్రి పగలు ఎలా విచారణ చేస్తారని పోలీసులను ప్రశ్నించారు. జిల్లా కలెక్టర్ ఎస్సీ సేటీ వరకు కూడా వారి కుటుంబాన్ని పరామర్శించకపోవడం బాధాకరమన్నారు. వెంటనే ప్రభుత్వం బాధిత కుటుంబానికి ఐదు ఎకరాల భూమితో పాటు ప్రభుత్వ ఉద్యోగం ఇందిరమ్మ ఇల్లు కోటి రూపాయలు పరిహారం అందించాలన్నారు. లేనిపక్షంలో దళితుల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. వెంటనే రిటైర్డ్ హైకోర్టు జడ్జి పర్యవేక్షణలో సమగ్ర విచారణ జరిపించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జాతీయ ఉపాధ్యక్షులు పిడమల శ్రీనివాస్ మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి దాసరి దేవయ్య, మాల మహానాడు సూర్యాపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లచ్చి మల్ల రామ్మోహన్ రావు, సూర్యాపేట జిల్లా నాయకులు గాదరి మధు, కామిపల్లి వెంకట నరసయ్య, బిజెపి జిల్లా నాయకులు పిడమల శంకర్, ఎంఎస్పి, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి, ఏపూరి రాజు మాదిగ,ఎంఎస్పి రాష్ట్ర నాయకులు కొండపల్లి ఆంజనేయులు, యలమర్తి రాము, వడ్డేపల్లి కోటేష్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి సత్యరాజు, ఎమ్మార్పీఎస్ పట్టణ ఉపాధ్యక్షులు సోమపంగు సురేష్, ఎమ్మార్పీఎస్ పట్టణ నాయకులు పాముల శ్రావణ్, రాయల గోపి లు పాల్గొన్నారు.

# సూర్యచంద్రులు ఉన్నంతవరకు తెలంగాణలో శ్రీకాంత చారి పేరు ఉంటుంది

## మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 3 (నినాదం) :** సూర్యచంద్రులు ఉన్నంతవరకు తెలంగాణలో శ్రీకాంత్ చారి పేరు ఉంటుందని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన కాసోజు శ్రీకాంత చారి వర్ధంతి సందర్భంగా మాజీ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి స్వగృహంలో బుధవారం బీఆర్ఎస్ శ్రేణులతో కలసి ఆయన చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ కెసిఆర్ దీక్షను భగ్నం చేస్తూ తెలంగాణ ఉద్యమాన్ని నీరుగార్చడానికి అనాటి ప్రభుత్వం కుట్రలను నిరసిస్తూ కెసిఆర్ కు మద్దతుగా ఆత్మార్పణ చేసుకున్న మొట్ట మొదటి తెలంగాణ ఉద్యమకారుడు శ్రీకాంత చారి అని కొనియాడారు. శ్రీకాంత చారి మరణంతో తెలంగాణ ఉద్యమం కెసిఆర్ నాయకత్వంలో విద్యార్థి లోకం ఉవెత్తున ఎగిసిపడి తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డదని అన్నారు. శ్రీకాంత చారికి నివాళులు అర్పించిన వారిలో బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, మార్క్ ఫెడ్ డైరెక్టర్ విజయ్ కుమార్, జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, మండల పార్టీ అధ్యక్షులు కే.మాణిక్యం, న్యాయవాదులు వెంకట్ రామ్ రెడ్డి, అనంత రెడ్డి,మాజీ కౌన్సిలర్లు ఆవుల రమేష్, నాగన్న యాదవ్, కంచ రవి, ప్రేమ్ నాథ్ రెడ్డి, స్టార్ రహీమ్, ఇమ్రాన్, జోహెబ్ హుస్సేన్, చిట్యాల రాము, మంద రాము, హరీఫ్ పాషా, ఎ.కే.పాషా, అనపటి రాము, మునికుమార్, ముద్దుసార్, వెంకటేశ్వరమ్మ, అరుణ, భగవంత్ గౌడ్, వెంకటేష్ సాగర్ తదితరులు ఉన్నారు



# రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలి

## అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ ఆదేశం



**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 3 (నినాదం):** జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు ముమ్మరంగా కొనసాగించాలని, రైతుల నుండి వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలని వనపర్తి అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ఆదేశించారు. బుధవారం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వనపర్తి, పెబ్బేరు మండలాల్లో విస్తృతంగా పర్యటించి ధాన్యం కొనుగోలు కేంద్రాలు, గోదాములను తనిఖీ చేశారు.ముందుగా వనపర్తి మండలంలోని నాచహళ్లి ఐకేపీ కేంద్రాన్ని అదనపు కలెక్టర్ సందర్శించారు. అక్కడ జరుగుతున్న ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడి రైతులతో ఆయన మాట్లాడారు. ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చే ముందు తాలు, పొల్లు లేకుండా శుభ్రం చేసుకుని తీసుకురావాలని రైతులకు సూచించారు. అనంతరం సెంటర్ ఇన్చార్జితో మాట్లాడుతూ కొనుగోలు కేంద్రంలో అన్ని రకాల రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని, తేమ శాతాన్ని ఖచ్చితంగా సరిచూసిన తర్వాతే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆదేశించారు.అనంతరం పెబ్బేరు మండలం రంగాపూర్ గ్రామానికి వెళ్ళిన అదనపు కలెక్టర్, అక్కడ ఏఈఓ జారీ చేస్తున్న టోకెన్లను పరిశీలించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, సీరియల్ పద్ధతిలో వరుస క్రమంలో టోకెన్లు జారీ చేయాలని ఏఈఓను ఆదేశించారు.

ఆ తరువాత పెబ్బేరు మండలంలోని సూగూరు గ్రామంలోని ఎస్.డబ్ల్యూ.సి గోదామును సందర్శించి అక్కడ డెలివరీ అవుతున్న సీఎంఆర్ బియ్యం నాణ్యతను పరిశీలించారు. నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా లేని బియ్యం వస్తే వెంటనే తిరస్కరించాలని, వాటిని సంబంధిత మిల్లుకు వెనక్కి పంపాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. చివరగా పెబ్బేరు మండలంలోని సత్యసాయి ఇండస్ట్రీస్ రైస్ మిల్లును అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. మిల్లు యజమానితో మాట్లాడి, యాసంగి 2024-25 సీజన్ కు సంబంధించిన సీఎంఆర్ డెలివరీలను ఎటువంటి జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని, మిల్లర్లు కూడా ప్రభుత్వ నిబంధనల ప్రకారం వ్యవహరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ జగన్, పెబ్బేరు తహసీల్దార్ మురళీ పాల్గొన్నారు.

# గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తాం

## బిజెపి సర్పంచ్ అభ్యర్థి గాదె ఉషాలతా రాంబాబు

**డోర్నకల్/మరిపెడ డిసెంబర్ 03(నినాదం):** మహబూబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గంలోని మరిపెడ మండలం చిల్లంచర్ల గ్రామంలో మహిళా కోలాటాలతో ర్యాలీగా వచ్చి బిజెపి పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా గాదె ఉషాలత నామినేషన్ దాఖలు చేశారు.బిజెపి మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు ముఖ్యఅతిథిగా పాల్గొని బిజెపి సర్పంచ్ అభ్యర్థి నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు.మాజీ ఎమ్మెల్యే ధర్మారావు మాట్లాడుతూ బిజెపి పార్టీ సర్పంచ్ అభ్యర్థి గాదె ఉషాలతను మహిళలందరూ కలిసి భారీ మెజార్టీతో గెలిపించాలని,దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు అందజేస్తున్నారన్నారు.కరోనా సమయంలో ఉచితంగా వ్యాక్సిన్ అందజేసి ప్రజల ప్రాణాలను కాపాడారన్నారు.రైతులకు ప్రతి ఏటా పీఎం కిసాన్ ద్వారా డబ్బులను పెట్టుబడి కోసం అందజేస్తున్నారన్నారు.సర్పంచ్ గా గెలిపించిన తర్వాత చిల్లంచర్ల గ్రామం కోసం రెండు వాటర్ ట్యాంకులు,సైడ్ డ్రైనేజీ కాలువలు,ప్రజల ఆరోగ్యం కాపాడడం కోసం అంబులెన్స్, చిల్లంచర్ల చెరువును మినీ ట్యాంక్ బండ్ గా అభివృద్ధి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు గాదె రాంబాబు,జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు,జిల్లా జనరల్ సెక్రెటరీ అశోక్,మరిపెడ మండల అధ్యక్షులు గంగాధర్, భాస్కర్, హరికృష్ణ, గంగాధర జనార్ధన్,గుగులోత్ దేవిక శంకర్ నాయక్, లింగన్న, సుధాకర్ నాయక్,మహిళలు ఇంకా తదితరులు పాల్గొన్నారు. గిరిపురం గ్రామ బిజెపి సర్పంచ్ అభ్యర్థిగా తప్పేట్ల రాములు,తాళ్ళఊకల్ బిజెపి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బానోత్ సాయి కుమార్ నామినేషన్ దాఖలు చేశారు.



# సమాన అవకాశాలు కల్పించాలి

## వికలాంగుల దినోత్సవంలో పిలుపు

**నల్లబెల్లి, డిసెంబర్ 3(నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయం ఆవరణలో ప్రపంచ వికలాంగుల దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విహెచ్పిఎస్ మండల అధ్యక్షుడు పులి రమేష్ అధ్యక్షత వహించారు.

కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పరికి రత్నం, మాదిగ తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య మాట్లాడుతూ,వికలాంగులు శారీరకంగా మాత్రమే కాదు, సామాజికంగా, ఆర్థికంగా కూడా సవాళ్లు ఎదుర్కొంటున్నారు. వారికి సమాజంలో సముచిత స్థానం కల్పించడం ప్రతి పౌరుడి బాధ్యత,వివక్షతలేని సమాజం నిర్మాణం కోసం అందరూ ముందుకు రావాలి అన్నారు.

విజ్ఞానం ఎవరి సొత్తు కాదు. విద్య, ఉపాధి, ఉద్యోగ అవకాశాల్లో కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగం ప్రకారం ఐదు శాతం రిజర్వేషన్‌ను తప్పనిసరిగా అమలు చేయాలి. వికలాంగులు కూడా సకలాంగుల్లాగే అన్ని రంగాల్లో సమాన అవకాశాలు పొందాలి. నిరాశకు లోను కాకుండా ఉన్నత విద్యను అభ్యసించి, పోటీ ప్రపంచంలో తమ ప్రతిభను నిరూపించుకోవాలి. అప్పుడు మాత్రమే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కలలుగన్న సమానత్వ సమాజం సాకారం అవుతుంది అని పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు వికలాంగులు పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.



# గాలివారిగూడెం బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిగా నారెడ్డి కవిత సుదర్శన్ రెడ్డి

**డోర్నకల్/మరిపెడ డిసెంబర్ 03(నినాదం):** మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం గాలివారిగూడెం గ్రామ బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా నా రెడ్డి కవితసుదర్శన్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు.గాలి వారిగూడెం గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశానని, సర్పంచిగా గెలిపిస్తే గ్రామ అభివృద్ధి కోసం కట్టుబడి పని చేస్తానన్నారు. గ్రామ ఓటర్ల అభీష్టం మీరకే అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామని ఓటర్లకు హామీ ఇచ్చారు.గాలివారి గూడెం గ్రామ ప్రజలు,ఓటర్లు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు భారీ ఎత్తున తరలివచ్చి సర్పంచ్ అభ్యర్థి నారెడ్డి కవిత సుదర్శన్ రెడ్డి నామినేషన్ లో పాల్గొన్నారు.కవితమ్మను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని గ్రామస్తులు తెలిపారు.



# ప్రజలు ధైర్యంగా ఓటు వేసేలా చేయడమే మా బాధ్యత

## ఓటు కేవలం హక్కు కాదు.. మన బాధ్యత

### వనపర్తి సిఐ కృష్ణయ్య పిలుపు


**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 3(నినాదం):** ప్రజలు ధైర్యంగా ఓటు వేసేలా చేయడమే మా బాధ్యత అని, ఓటు కేవలం హక్కు కాదని అది మన బాధ్యత అని వనపర్తి సీఐ కృష్ణయ్య పిలుపునిచ్చారు. గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో ప్రజాస్వామ్య ప్రక్రియను మరింత బలోపేతం చేయడానికి, జిల్లాలో శాంతిభద్రతలను పటిష్టంగా నియంత్రించడానికి వనపర్తి జిల్లా ఎస్పీ సునీతా రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం వనపర్తి సీఐ కృష్ణయ్య ఆధ్వర్యంలో గోపాల్ పేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని పొలికే పాడు, బుద్దారం, తాడిపర్తి, ఎదుట్ల, ఏదుల గ్రామాలలో, రేవల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని రేవల్లి, చెన్నారం, నాగపూరు, బండరావిపాకుల, తలుపునూర్ పోలింగ్ స్టేషన్ గ్రామాలలో భారీ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఫ్లాగ్ మార్చ్ ఎన్నికల వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం పెంపు, చట్టాన్ని చేతులెత్తి చూపే వ్యక్తులకు కఠిన హెచ్చరిక, ప్రతి పౌరుడు నిర్భయంగా తన ఓటు హక్కును వినియోగించుకునే వాతావరణం కల్పించేందుకు పోలీస్ ప్రత్యేక బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించామని సీఐ కృష్ణయ్య తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల పట్ల ప్రజలకు పూర్తి అవగాహన కల్పించడం, ఎవరి భయానికి లేదా ప్రలోభానికి లొంగకుండా ప్రజలు ధైర్యంగా ఓటు వేయాలన్నారు.ఎన్నికల సమయంలో శాంతిభద్రతల్లో ఎలాంటి విఘాతం చోటుచేసుకోకుండా పటిష్ఠమైన భద్రతా ఏర్పాట్లు సిద్ధంగా ఉన్నాయని సీఐ కృష్ణయ్య తెలిపారు. ప్రజలు ఎలాంటి బెంగ లేకుండా తమ దైనందిన కార్యకలాపాలు, అలాగే పోలింగ్‌లో పాల్గొనవచ్చని, ఎలాంటి చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడే వారిపై కఠినంగా అణచివేస్తామని అన్నారు. ప్రజలు, యువత, మహిళలు, వృద్ధులు అందరూ ఓటు వేసి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడేది ఆయుధాలు కాదని, పౌరుల బాధ్యత ఓటు వేయడం ద్వారా గ్రామాలు బలపడతాయని, అప్పుడే ప్రజాస్వామ్యం నిలబడుతుందని ఆయన అన్నారు.ఈ ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమంలో గోపాల్ పేట ఎస్సై నరేష్ కుమార్, రేవల్లి ఎస్సై రజిత, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ముగిసిన అన్నదాన కార్యక్రమం

### 58 రోజులపాటు కొనసాగిన అన్నదానం

### దాతల సహకారం అభినందనీయం : దేవాలయ ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు




**కోదాడ/అనంతగిరి (నినాదం):** 58 రోజులపాటు నిరంతరం ఎటువంటి ఆటంకాలు లేకుండా అన్నదాన కార్యక్రమం దాతల సహకారంతో కొనసాగిందని శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప దేవాలయ ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు పేర్కొన్నారు. బుధవారం 58 వ రోజు 450 మంది భక్తులు కు అన్నదాన కార్యక్రమం కొనసాగింది. ఈ అన్నదాన కార్యక్రమంలో దాతలుగా కోదాడ పట్టణానికి చెందిన సాయి స్వరూప్ - దివ్య, ఓరుగంటి రమేష్- లక్ష్మీ వ్యవహారించారు.. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ వాసు మాట్లాడుతూ... కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా అయ్యప్ప మాల ధరించిన స్వాములకు ఎటువంటి ఆటంకాలు లేకుండా ఉండాలని ఉద్దేశంతో దేవాలయ సన్నిధిలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తామన్నారు. ప్రతి ఏడాది చేస్తున్న అన్నదాన కార్యక్రమానికి దాతల నుండి అపూర్వ స్పందన లభిస్తుందని వారు గుర్తు చేశారు. 58 రోజుల పాటు దాతల సహకారంతో అన్నదానం నిర్విఘ్నంగా కొనసాగిందని, సహకారం అందించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ఆయన ధన్యవాదాలు తెలిపారు. దేవాలయ అభివృద్ధిలో భాగంగా భవిష్యత్తులో దాతల సహకారం తప్పనిసరిగా అవసరం ఉంటుందని, ప్రతి ఒక్కరూ దేవాలయ అభివృద్ధికి తోడ్పాటును అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో, యరసాని మన్మధ కుమార్,గాదం శ్రీను,పోలిశెట్టి నరసింహారావు, మాదాసి సుధాకర్, కొండపల్లి కిషన్ రావు, కొమెర వెంకన్న,పాలిక నరసింహారావు,బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులు ఈ సమాజానికి

# స్ఫూర్తి ప్రదాతలు

### అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో



**మహబూబాబాద్, డిసెంబర్ 03(నినాదం):** దివ్యాంగులు ఈ సమాజానికి స్ఫూర్తి ప్రదాతలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో అన్నారు. బుధవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రం లోని గిరిజన భవన్ లో జిల్లా సంక్షేమ అధికారి సభిత అధ్యక్షతన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో మాట్లాడుతూ దివ్యాంగుల హక్కులు, అవకాశాలు, సామాజిక బాధ్యతల పై ముఖ్య సందేశాన్ని అందించారు. దివ్యాంగుల జీవన విధానాన్ని మెరుగుపరిచే దిశగా మరిన్ని సంక్షేమ చర్యలను తీసుకెళ్లేందుకు అధికారి వర్గం కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు, దివ్యాంగుల అసోసియేషన్స్, సంఘాల నాయకులు, సభ్యులు, పెద్దఎత్తున దివ్యాంగులు, బి. రాజు, ఎం. హరీష్, బిక్షపతి, పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి హిందువులకు క్షమాపణ చెప్పాలి

**గోదావరిఖనిలో సీఎం రేవంత్ రెడ్డి ఫ్లెక్సీ దహనంకు యత్నం**

**ప్రధాన చౌరస్తాలో బీజేపీ నాయకుల నిరసన**

**గోదావరిఖని, డిసెంబర్ 3 (నినాదం):** సీఎం రేవంత్‌రెడ్డి హిందూ దేవుళ్లపై చేసిన వ్యాఖ్యలు హిందూ సమాజాన్ని అవమానించాల ఉన్నాయని బీజేపీ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గోదావరిఖనిలో బీజేపీ నాయకులు బుధవారం ప్రధాన చౌరస్తాలో ఫ్లెక్సీని రోడ్డు మధ్యలో పెట్టి దహనం చేసే ప్రయత్నం చేయగా సమాచారం అందుకున్న వన్ టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి వెంటనే అక్కడికి చేరుకుని దహనాన్ని అడ్డుకున్నారు. నిరసనకారులను అక్కడి నుంచి చెదరగొట్టి పరిస్థితిని నియంత్రించారు. పెద్దపెల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కోమల మహేష్, రామగుండం అసెంబ్లీ కో కన్వీనర్ కొండపర్తి సంజీవ్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి పదవిలో ఉన్న వ్యక్తి హిందూ దేవతలపై అవమానకరమైన వ్యాఖ్యలు చేయడం అత్యంత దౌర్భాగ్యకరం. రేవంత్‌రెడ్డి వెంటనే ప్రజలకు క్షమాపణ చెప్పాలనీ డిమాండ్ చేశారు. హిందువులందరూ ఐక్యమత్యంగా భవిష్యత్తులో కాంగ్రెస్సు తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రామగుండం అసెంబ్లీ కోఆర్డినేటర్ కొండపర్తి సంజీవ్ కుమార్, సీనియర్ నాయకులు సులువ లక్ష్మీ నరసయ్య, బిజెపి సోషల్ మీడియా కన్వీనర్ మాదర బోయిన రాకేష్, మడికొండ శ్రీనివాస్, మండల అధ్యక్షులు ఐత పవన్, జనగామ శివరామకృష్ణ, ఆకాష్ గౌడ్, చెన్నూరి రమేష్, పల్లె వంశీ, పూసాల కృష్ణ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.





## హిందూ సమాజానికి సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలి

**నిర్మల్ లో సీఎం దిష్టిబొమ్మ దహనం చేసిన బీజేపీ నాయకులు.**



**నిర్మల్ ప్రతినిధి, డిసెంబర్ 3(నినాదం):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హిందూ దేవుళ్ళను అవమాన పరుస్తూ, హిందూ సమాజాన్ని కించపరిచే విధంగా మాట్లాడడాన్ని నిరసిస్తూ బుధవారం నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఆర్టీఓ కార్యాలయం ఎదుట బీజేపీ నాయకులు ఆందోళన చేపట్టారు. సీఎం దిష్టిబొమ్మ దహనం చేశారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో ముస్లిం అంటే కాంగ్రెస్ కాంగ్రెస్ అంటే ముస్లిం" అని మాట్లాడిన రేవంత్ రెడ్డి హిందువులను, హిందూ దేవీదేవతలను ఇలా అవమానపరచడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇతర మతస్తుల దేవుళ్లపై వ్యాఖ్యలు చేసే దమ్ము ఉందా అని ప్రశ్నించారు. హిందూ దేవుళ్ళను తూలనాడిన సిఎం ముక్కు నేలకురాకి హిందూ సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, మేడిసెమ్మ రాజు, పట్టణ అధ్యక్షులు ఆకుల కార్తీక్, సుంకరి సాయి, జిల్లా అధ్యక్షులు ఒడిసెల అర్జున్, అల్లం భాస్కర్, శ్రీ రామోజీ నరేష్, పట్టణ ఉపాధ్యక్షులు ఓడ్నాల రాజు, నాయకులు పొన్నం నారాయణ గౌడ్, ఆడెపు సుధాకర్, తోట సత్యనారాయణ, అయ్యన్న గారి రాజేందర్, కొండాజి శ్రావణ్, విజయ్, జప ప్రసాద్, గంజి రాజు, రంజిత్, దిలీప్, సాత్విక్, రాము, మహేష్, రవి,లింగం, బంటి, పట్టణ బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న బకాయిలు విడుదల చేయాలని వినతి

**నిర్మల్ ప్రతినిధి, డిసెంబర్ 3(నినాదం):** నిర్మల్ జిల్లాలో పీఏసీఎస్, ఎఫ్ఏసీ ఎస్, మార్క్ఫెడ్ ఆధ్వర్యంలో కొనుగోలు చేసిన మొక్కజొన్న బకాయిలు విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వ సలహాదారులు, బోధన్ ఎమ్మెల్యే పి. సుదర్శన్ రెడ్డికి నిర్మల్ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కూచాడి శ్రీహరి రావుతో కలిసి బుధవారం జిల్లా కలెక్టరేట్ లో వినతి పత్రం అందజేశారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన మొక్కజొన్నకు సంబంధించి రూ. 20 కోట్లు బకాయి చెల్లింపులు పెండింగ్ లో ఉన్నాయని పేర్కొన్నారు. వెంటనే విడుదల చేయాలని కోరారు. స్పందించిన సుదర్శన్ రెడ్డి సీఎం పేషిలో మాట్లాడి రైతుల ఖాతాల్లో వారం రోజుల్లో డబ్బులు జమ అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు



## యేసుక్రీస్తు జన్మ పవిత్రమైనది

**టీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంకరి కుమార్**



**మంథని, డిసెంబర్ 3( నినాదం) :** యేసుక్రీస్తు జన్మ అత్యంత పవిత్రమైనదని తెలంగాణ క్రిస్టియన్ కౌన్సిల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంకరి కుమార్ అన్నారు. బుధవారం మంథని మండలం సిరిపురం గ్రామ సెనగోగు ప్రార్థన మందిరంలో మంథని మండల యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ (ఎంఎంయూపీఎఫ్) ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ సంతోషం అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా క్రిస్మస్ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి సహ పంక్తి భోజనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంథని డివిజన్ పాస్టర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కాంపెల్లి దాస్, జాన్ పాల్, ఎంఎంయుపిఎఫ్ అధ్యక్షులు కలువల సామెల్, ప్రధాన కార్యదర్శి సుందిళ్ల అబ్రహం, ఉపాధ్యక్షులు ఆరుమల్ల ఎలీషా, సహాయ కార్యదర్శి అక్కపాక జోసెఫ్, కోశాధికారి మంథని మార్కు, కార్యనిర్వాహక సభ్యులు దూడ మహేష్, అజ్మీరా దయరాజు, నిట్టూరి సత్మూర్తి, బడికెల సాత్విక్, కన్నూరి కృపావరం, వడ్ల డేవిడ్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## దివ్యాంగులను ఆదరించి ప్రోత్సహించాలి

**మండల విద్యాధికారి దాసరి లక్ష్మి**

**మంథని టౌన్, డిసెంబర్3 (నినాదం):** దివ్యాంగులను ఆదరించి ప్రోత్స హించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని మండల విద్యాధికారి దాసరి లక్ష్మి పేర్కొన్నారు. బుధవారం మంథని మండలం భవిత కేంద్రంలో అంత ర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ దివ్యాం గుల పట్ల ఎవరు చిన్నచూపు చూడకుండా సమాజంలో సమానంగా చూడాలని వారిలో ఉన్న ప్రతిభను ప్రోత్స హించి వారు వివిధ రంగాల్లో అభివృద్ధి చెందేందుకు సహాయం చేయాలని ఆమె కోరారు. దివ్యాంగులకు ఆటల పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారికి బహుమ తులు అందజేశారు. అలాగే దివ్యాంగ విద్యార్థుల పోషకుల కు వివిధ రకాల అంగవైకల్యాల పై అవగాహన కల్పించడంతో పాటు ఉన్నత స్థాయిలలో ఉన్న వివిధ దివ్యాంగ ప్రముఖుల గురించి వివరించారు. ఈకార్యక్రమంలో ఫిజి యో థెరపిస్ట్ శంకర్, విలీన విద్యబోధకులు శ్రీనివాస్, సురేష్ ,సౌజన్య, దివ్యాంగ విద్యార్థుల పోషకులు పాల్గొన్నారు.



## శ్రీ చైతన్య విద్యార్థులకు నాసా స్పేస్ కాంటెస్ట్ కిట్స్ అందచేసిన ఎస్ఐ వేణుగోపాల్

**సుల్తానాబాద్, డిసెంబర్ 03(నినాదం):** సుల్తానాబాద్ మండల కేంద్రంలోని శ్రీ చైతన్య వి ద్యార్థులకు నాసా కిట్స్ ఎస్సై వేణుగోపాల్ అంద జేశారు. విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అంత ర్జాతీయ స్థాయిలో నిర్వహించిన పోటీపరీక్షలల్లో శ్రీ చైతన్య విద్యార్థులు పాల్గొన్నడం చాలా ఆనం దంగా ఉంది ప్రాథమిక స్థాయిలోనే భవిష్యత్ కా లంలో జీవం లేని ప్రదేశంలో జీవించడం ఎలా అనే ఆసక్తికరమైన విషయాల పైన ప్రాజెక్టు చేయడం, వాటిపైన అంతర్జాతీయ స్థాయిలో చర్చలో పాల్గొ నడం చాలా ఆనందం. దీనికి సహకరించిన యాజ మాన్యాన్ని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులను అభి నందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మమత మాట్లాడుతూ విద్యార్థుల్లోనూ అంతర్జాతీయ ప్ర మాణాలతో విద్యను అందించడంలో శ్రీ చైతన్య ముందుంటుంది అని తెలుపుతూ ముఖ్య అతిథి గా విచ్చేసిన ఎస్.ఐ వేణుగోపాల్ కు ధన్యవాదా లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ శ్రీ చై తన్య విద్యా సంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, కరీంనగర్ జోన్ ఏ.జీ.ఎం రాజు, అకాడమిక్ కోఆర్డినేటర్ ప్రవీణ్, అకాడమిక్ డీన్ రాజ్ కుమార్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



## రామగుండంలో బీఆర్ఎస్ ఔట్‌డేటెడ్ నేతల అబద్ధపు ఆరోపణలు

**ప్రెస్ మీట్ లో కాంగ్రెస్ నాయకులు**

**బొంతల రాజేష్, మహంకాళి స్వామి**


**గోదావరిఖని, డిసెంబర్3 (నినాదం):** రామగుండంలో ప్రజాదరణ కోల్పోయిన బీఆర్ఎస్ పాత నేతలు అర్థం లేని ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించడానికి ప్రయత్నిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు మండిపడ్డారు. యూనిట్%-%మెగావాట్ తేడా కూడా తెలియని వారు ప్రెస్‌మీట్లు పెట్టడం విచారకరమని వారు ఎద్దేవా చేశారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ కార్పొరేషన్ అధ్యక్షుడు బొంతల రాజేష్, నాయకులు మహంకాళి స్వామి మాట్లాడుతూ..రామగుండం 800 మెగావాట్ల పవర్ ప్లాంట్ కోసం రాజ్ ఠాకూర్ ప్రతిపక్షంలో నుంచే పోరాటం చేశారని, ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆ ప్రాజెక్టు వాస్తవ రూపం దాల్చిందని పేర్కొన్నారు. ఇలాంటి భారీ ప్రాజెక్టును తెచ్చిన నేతను అభినందించాల్సింది పోయి బీఆర్ఎస్ నాయకులు అబద్ధ ప్రచారానికి దిగజారడం దారుణమన్నారు. ప్రజలకు ఉపాధి కల్పించడానికి, అభివృద్ధి పనులు వేగవంతం చేసేందుకు ఎమ్మెల్యే శ్రమిస్తున్నప్పుడు కమిషన్ల ఆరోపణలు చేయడం హాస్యాస్పదమన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తోంది. కమిషన్ల రాజకీయాలు బీఆర్ఎస్ పాలనలో జరిగేవి అది కూడా వాళ్లు మరిచారేమో?" అని చురకలంటించారు. ఇన్నేళ్లుగా బూడిద, ఇసుక వ్యాపారాలతో లాభాలు చూసిన కొందరు నేతలు ఇప్పుడు ఆ దారులు మూసుకుపోవడంతో నిరాధార ఆరోపణలతో ప్రజలను మోసగించడానికి ప్రయత్నిస్తున్నారని వారు ఆరోపించారు. ఆర్ ఎఫ్ సి ఎల్, ప్రభుత్వ ఆసుపత్రుల్లో లక్షలకి ఉద్యోగాలు అమ్ముకోవడం కమిషన్ల రాజకీయమని, ప్రజల కోసం పని చేయడమే తమ ఎమ్మెల్యే ధ్యేయమని తెలిపారు. అబద్ధప్రచారం మానుకుని రాజకీయ అనుభవాన్ని ప్రజల మంచికే వినియోగించాలని బీఆర్ఎస్ నేతలకు కాంగ్రెస్ నాయకులు హితవు పలికారు. ఈ విలేకరుల సమావేశంలో తిప్పారపు శ్రీనివాస్, గట్ల రమేష్, కాల్వ లింగస్వామి, ముస్తఫా, కందూరీ శ్రీనివాస్ రెడ్డి, గోపగాని మల్లయ్య పాల్గొన్నారు.



## గోదావరిఖనిలో జర్నలిస్టుల నిరసన

**జర్నలిస్టులపై ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఖండించిన ఐజేయూ నాయకులు**

**గోదావరిఖని, డిసెంబర్ 3 (నినాదం):** జర్నలిస్టుల సమస్య లను పరిష్కరించడంలో ప్రభుత్వం చేస్తున్న నిర్లక్ష్యాన్ని నిరసి స్తూ టీయూడబ్ల్యూజే,ఐజేయూ ఆధ్వర్యంలో జర్నలిస్టులు నల్ల బ్యాడ్జిలతో గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో నిరసన తెలి పారు. ఐజేయూ నాయకులు కోల లక్ష్మణ్, చంద్రశేఖర్, మాధవరావు, దయానంద్ గాంధీ, పూదరి కుమార్ మాటా డుతూ హైదరాబాద్ మాసబ్‌ట్యాంక్‌లో జరగనున్న మహా ధర్నాకు వెళుతున్న జర్నలిస్టులను పోలీసులు అడ్డుకోవడం హేయమైన చర్యయనీ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో జర్నలిస్టుల పాత్ర అమూల్యమని గుర్తు చేశారు. రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై రెండు సంవత్సరాలు గడుస్తున్నా జర్నలిస్టుల సంక్షేమం కోసం ఇళ్లస్థలాలు, గృహ నిర్మాణం, అర్హులకు అక్రిడేషన్ కార్డులు, హెల్త్‌కార్డులు, ప్రమాద బీమా వంటి సదుపాయాలు ఇస్తామని, ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే హెల్త్ కార్డులు, అక్రిడేషన్ కార్డులు, ఇళ్ల స్థలాలు జారీ చేయాలని నేతలు డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్య క్రమంలో జర్నలిస్టులు గడ్డం శ్యాం కుమార్, ఇజిగిరి సమ్మ య్య, మామిడి అశోక్, మిక్కినేని శ్రీనివాస్, కంది నాగరాజు, పర్వా శ్రీనివాస్, తిరుపతి రెడ్డి, రంగు తిరుపతి గౌడ్, బొల్లం మధుబాబు, కాశెట్టి శివ, పెనుగొండ సతీష్, కోదాది కుమార్, విజయ్, రామ్ దేని సదానందం, కొంకటి సిద్ధు,గూ డూరు శ్యాంసుందర్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు



# అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా విద్యాధికారి దీపక్ తివారి**



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 3(నినాదం) :** జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి పనులలో వేగం పెంచి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంలో పని చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా విద్యాధికారి దీపక్ తివారి అన్నారు. బుధవారం కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో పంచాయితీ రాజ్, రహదారులు భవనాల శాఖ, ఇ డబ్ల్యు ఐ డి సి, గిరిజన సంక్షేమ శాఖ, ఇంజనీరింగ్ అధికారులు, ఇతర అన్ని విభాగాల అధికారులతో జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో చేపట్టిన రహదారులు, వంతెనలు, కల్వర్టులు, పాఠశాల భవనాలు, అదనపు గదులు, అంగన్వాడి భవనాలు, గ్రామపంచాయతీ కార్యాలయ భవనాలు, ప్రధానమంత్రి జన్ మన్, జుగా పథకాల కింద చేపట్టిన పనులను వేగవంతం చేయాలన్నారు. వివిధ గ్రాంటుల కింద మంజూరైన అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని తెలిపారు. ప్రధానమంత్రి శ్రీ, సమగ్ర శిక్ష అభియాన్ క్రింద మంజూరైన పాఠశాల భవనాలు, అదనపు గదుల నిర్మాణాలు, మౌలిక వసతుల కల్పన పనులను త్వరగా పూర్తి చేసి విద్యార్థుల కొరకు వినియోగంలోకి తీసుకురావాలన్నారు. ప్రధానమంత్రి జన్ మన్, జుగా పథకాల కింద ఆదివాసి గిరిజనుల గ్రామాలలో మౌలిక వసతుల కల్పనలో భాగంగా రహదారుల నిర్మాణము, సామాజిక భవనాలు, అంగన్వాడి భవనాలు, ఉప కేంద్రాల నిర్మాణాలలో పూర్తి నాణ్యత పాటించాలన్నారు. పనుల నిర్వహణలో ఇంజనీరింగ్ విభాగం అధికారులు నిర్లక్ష్యం వహించకూడదన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, 15వ ఆర్థిక ప్రణాళిక క్రింద మంజూరైన నిధులను ఎంపిక చేయబడిన పనులకు మాత్రమే వినియోగించాలన్నారు. ఉపాధి హామీ పథకం లో లేబర్ కాంపోనెంట్ ను ఉపయోగించుకోవాలని, ఆకాంక్షిత తిర్యాణి బ్లాక్ లో చేపట్టిన అభివృద్ధి పనుల లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి లక్ష్మీనారాయణ, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, అన్ని విభాగాల ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారులు మత్స్య సంపదపై దృష్టి సారించాలి

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



**నిర్మల్ ప్రతినిధి, డిసెంబర్ 3.(నినాదం):** బుధవారం సాయం త్రం నిర్మల్ గ్రామీణ మండలం డ్యాంగాపూర్ గ్రామంలోని చెరువులో చేప పిల్లలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నా రు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ, మత్స్యకారులు మత్స్య సంపద వల్ల ఆర్థికంగా బలపడ వచ్చు అని అన్నారు. విడుదల చేసిన చేప పిల్లలు, సరైన సైజుకు రాగానే, చేపలను పట్టి విక్రయించి లాభాలు పొందాలని ఆశించారు. ఈ చేప పిల్లల విడుదల కార్యక్రమంలో ఏడీ ఫిషరీస్ రాజనర్సయ్య, తాసిల్దార్ ప్రభాకర్, మత్స్యకారులు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మూడు గ్రామపంచాయతీ సర్పంచ్ పదవులకు ఏకగ్రీవం

**మంథని డిసెంబర్ 3 (నినాదం)** : మండల పరిధిలోని నాగారం, తోటగోపయ్య పల్లి, మైదుపల్లి గ్రామాల్లో సర్పంచ్ పదవులు ఏకగ్రీవంగా ఖరారయ్యాయి. బుధవారం నిర్వహించిన ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి వ్యతిరేక నామినేషన్లు లేకపోవడంతో అభ్యర్థులను ఏకగ్రీవ సర్పంచ్‌లుగా ప్రకటించారు. నాగారం గ్రామ సర్పంచ్‌గా బెల్లంకొండ శ్రీదేవి, తోట గోపయ్య పల్లి నూతనంగా ఏర్పడిన గ్రామపంచాయతీకి మొట్టమొదటి సర్పంచ్‌గా దొబ్బల రమేష్, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు మైదుపల్లి గ్రామపంచాయతీకి సర్పంచ్‌గా పంతంగి లక్ష్మణ్ ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. గ్రామంలోని ప్రజాప్రతినిధులు, పెద్దలు, గ్రామస్థులు ఒకే అభిప్రా యం వ్యక్తం చేయడంతో అభ్యర్థుల ఎన్నికలు సాఫీగా ముగిశాయి. గ్రామ ప్రజల మద్దతుతో ఏకగ్రీ వంగా పదవులు దక్కించుకున్న సర్పంచ్‌లు త్వరలో బాధ్యతలు స్వీకరించి అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి సారించనున్నారు. గ్రామఅభివృద్ధి, మౌలిక వసతుల పురోగతి, శానిటేషన్, తాగునీటి సరఫరా వంటి అంశాలకు ప్రాధాన్యత ఇచ్చేలా నూతన సర్పంచ్‌లు హామీలిస్తున్నట్లు గ్రామస్థులు తెలిపారు.



## మహిళలకు అండగా షీటీమ్స్ మఫ్టీలో కఠిన పహారా

**మహిళల భద్రత కోసం మఫ్టీలో షీ టీమ్స్ నిఘా**

**సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తగా ఉండాలి : సీపీ అంబర్ కిషోర్ ఝా**

**గోదావరిఖని, డిసెంబర్ 3 (నినాదం):** మహిళల రక్షణ,భద్రతను దృష్టిలో పెట్టుకుని రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో షీ టీమ్స్ మఫ్టీ ప్రాంతాల్లో నిఘా కొనసాగిస్తున్నట్టు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. స్కూల్స్, కళాశాలలు, ఆఫీసులు ముగిసే సమయాల్లో బస్టాండ్లు, ప్రధాన కూడళ్ల వద్ద మహిళలపై వేధింపులు జరుగుతున్నాయా అన్నది ప్రత్యక్షంగా గమనిస్తున్నట్టు చెప్పారు. మహిళల రక్షణ పోలీసుల భాద్యతలో కీలక భాగమని, ర్యాగింగ్, ఈవ్‌టీజింగ్, పోక్సో, గుడ్ టచ్, బ్యాడ్‌టచ్, డ్రగ్స్, బాల్య వివాహాలపై యువతలో అవగాహన పెంచేందుకు షీ టీమ్స్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఏ సమస్య వచ్చినా డయల్ 100 ద్వారా సమాచారం ఇస్తే తక్షణమే స్పందన ఉంటుందని చెప్పారు. ఫిర్యాదులు ప్రత్యక్షంగా, వాట్సాప్ లేదా క్యూ ఆర్ కోడ్ ద్వారా కూడా స్వీకరిస్తున్నట్టు వెల్లడించారు. వేధింపులు ఎదురైతే భయపడకుండా పోలీసులకు వెంటనే సమాచారం ఇవ్వాలని సూచించారు. అత్యవసర నంబర్లు రామగుండం షీ టీమ్ 63039 23700,పెద్దపల్లి జోన్ 8712659386, మంచిర్యాల జోన్ 8712659386 సంప్రదించవ చ్చునని అన్నారు.



## అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా విద్యాధికారి దీపక్ తివారి**



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 3(నినాదం) :** జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి పనులలో వేగం పెంచి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంలో పని చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా విద్యాధికారి దీపక్ తివారి అన్నారు. బుధవారం కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో పంచాయితీ రాజ్, రహదారులు భవనాల శాఖ, ఇ డబ్ల్యు ఐ డి సి, గిరిజన సంక్షేమ శాఖ, ఇంజనీరింగ్ అధికారులు, ఇతర అన్ని విభాగాల అధికారులతో జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో చేపట్టిన రహదారులు, వంతెనలు, కల్వర్టులు, పాఠశాల భవనాలు, అదనపు గదులు, అంగన్వాడి భవనాలు, గ్రామపంచాయతీ కార్యాలయ భవనాలు, ప్రధానమంత్రి జన్ మన్, జుగా పథకాల కింద చేపట్టిన పనులను వేగవంతం చేయాలన్నారు. వివిధ గ్రాంటుల కింద మంజూరైన అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని తెలిపారు. ప్రధానమంత్రి శ్రీ, సమగ్ర శిక్ష అభియాన్ క్రింద మంజూరైన పాఠశాల భవనాలు, అదనపు గదుల నిర్మాణాలు, మౌలిక వసతుల కల్పన పనులను త్వరగా పూర్తి చేసి విద్యార్థుల కొరకు వినియోగంలోకి తీసుకురావాలన్నారు. ప్రధానమంత్రి జన్ మన్, జుగా పథకాల కింద ఆదివాసి గిరిజనుల గ్రామాలలో మౌలిక వసతుల కల్పనలో భాగంగా రహదారుల నిర్మాణము, సామాజిక భవనాలు, అంగన్వాడి భవనాలు, ఉప కేంద్రాల నిర్మాణాలలో పూర్తి నాణ్యత పాటించాలన్నారు. పనుల నిర్వహణలో ఇంజనీరింగ్ విభాగం అధికారులు నిర్లక్ష్యం వహించకూడదన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, 15వ ఆర్థిక ప్రణాళిక క్రింద మంజూరైన నిధులను ఎంపిక చేయబడిన పనులకు మాత్రమే వినియోగించాలన్నారు. ఉపాధి హామీ పథకం లో లేబర్ కాంపోనెంట్ ను ఉపయోగించు కోవాలని, ఆకాంక్షిత తిర్యాణి బ్లాక్ లో చేపట్టిన అభివృద్ధి పనుల లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి లక్ష్మీనారాయణ, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, అన్ని విభాగాల ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 'రైజింగ్ రామగుండం' భారీ బహిరంగ సభ విజయవంతం చేయండి

**రెండు ఏళ్ల ప్రజా పాలన వేడుకలు..**

**రైజింగ్ రామగుండం సభకు కాంగ్రెస్ పిలుపు**

**గోదావరిఖని, డిసెంబర్ 3 (నినాదం):** ప్రజా పాలన ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రైజింగ్ రామగుండం పేరుతో నేడు సాయంత్రం 5 గంటలకు గోదావరిఖని చౌరస్తాలో నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తిప్పారపు శ్రీనివాస్,గట్ల రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పాలన రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, 800 కోట్లతో రామగుండం నగరంలో రోడ్లు, డ్రైనేజీలు, స్ట్రీట్ లైట్స్ తో పాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలు పూర్తయిన సందర్భంగా, క్యాబినెట్ లో 800 మెగావాట్ల పవర్ ప్లాంట్ కు, ఓసిపి ఫోర్ లో హైడల్ పవర్ కు ఆమోదం పొందిన సందర్భంగా రామగుండం ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలుపుతూ జరిగే ఈ సభలో ఈ ప్రాంత వ్యాపారులు, కార్మికులు, అన్నివర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బొంతల రాజేష్, మహంకాళి స్వామి, కాల్వ లింగస్వామి, ముస్తఫా, కందూరీ శ్రీనివాస్ రెడ్డి, గోపగాని మల్లయ్య తదితరులు పాల్గొన్నారు




# సాయంలో వ్యాలి.. సేవా యాత్రలో మనాలి



## సమస్యేదైనా సత్వర పరిష్కారానికి చర్య

- సన్నిహిత పలకరింపు.. ఇంటింటికీ గుర్తింపు
- పెరుగుతున్న ఆదరణం.. ప్రజల మదిలో పదిలం
- మనాలీ ఠాకూర్ సేవాయాత్రకు విశేష ప్రజాదరణ



**గోదావరిఖని, డిసెంబర్ 03 (నినాదం):**

అవసరమున్న సాయం సాధ్యమైన మేర ప్రతి గడపకూ అందించాలన్నదే ఆమె లక్ష్యం. ఇచ్చిన మాట నిలబెట్టుకోవటంకోసం ఇంటింటి సందర్శణ. ఈ క్రమంలోతన దృష్టికొచ్చిన ప్రతీ సమస్యను క్షణాల్లో పరిష్కరించే దిశగా వేగవంతమైన చర్యలు,వైద్య,ఉద్యోగ,నివాస తదితర అంశాల్లో నిస్సహాయులకు చేయూతనిస్తున్న సహృదయకారిని, అక్కా,చెల్లీ,అమ్మా అన్నా,తమ్ముడా అన్న పిలుపులను శాశ్వత పలకరింపులుగా నిలుపుకోవాలన్నదే ఆమే ప్రధాన తపన. అలా తనను ఆదరించిన అందరికీ అందుబాటులో ఉండి వారి మదిలో సుస్థిర స్థానం కైవసం చేసుకుంటున్న రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సతీమణి మనాలీ ఠాకూర్ పై నినాదం ఓ ప్రోత్సాహక కథనం.....

### నమ్మకాన్ని నిలుపుకునేలా.....

రామగుండం నియోజకవర్గంలో సేవాభావానికి ప్రతీకగా నిలిచిన పేరు మనాలి ఠాకూర్.స్థానిక ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సతీమణిగా ఉన్నా, ప్రజాసేవలో ఆమె తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్నారు. సమస్యా సందర్భమేదైనా అట్టడుగు స్థాయికి వెళ్లి పరిష్కరించటం మనాలీ ఠాకూర్ ప్రత్యేకత.

హోదా గర్వం కాకుండా బాధ్యతగా భావించే మనాలి, ప్రతి ఇంటిని తన ఇంటిలా భావిస్తూ ప్రజల్లో ఆప్యాయతను పంచుతోంది. వెళ్లిన ప్రతి సందర్భనలో మన మనాలి అమ్మాయి వచ్చింది అని వినిపించడం ఆమె సాధించుకున్న స్థానానికి నిదర్శణం. ఎవరిని ఎక్కడ కలిసినా అక్కా--- అన్నా--- అమ్మా--- తమ్ముడా అని పిలుస్తూ సన్నిహితంగా పలకరించే తన వినయం ఆమెకు ప్రత్యేక గుర్తింపును తెచ్చింది.

సమస్యలతో వచ్చేవాళ్లకు చెప్పండి.. నేను ఉన్నాను అని ధైర్యం చెప్పడం మనాలి ఠాకూర్ సేవా ధోరణిని రుజువు చేస్తోంది.

ఏ సమస్యనైనా వెంటనే ఎమ్మెల్యే తో చర్చించి పరిష్కారం కోసం చర్యలు తీసుకోవడం ఆమె సాధారణ పద్ధతి అని స్థానికులు చెబుతున్నారు.అనారోగ్యంతో బాధపడుతున్నవారికి వైద్య సహాయం, చదువుతున్న విద్యార్థులకు అండ, కుటుంబ సమస్యల పరిష్కారంలో సహకారం, మహిళలకు ప్రోత్సాహం వంటి ఆమె సేవలు ప్రజల్లో విశేష ఆదరణను సంపాదించాయి. చిన్నా, పెద్దా కార్యక్రమం ఏదైనా ప్రజల్లో కలిసిపోయి పాల్గొనే మనాలి ఠాకూర్ ప్రస్తుతం రామగుండం ప్రజల హృదయాల్లో ఒక సొంతమనిషిగా నిలిచిందని స్థానికులు చెబుతున్నారు.సేవ, వినయం, నమ్మకం మొదలగు మూడు పదాలకు ప్రతిబింబంగా నిలుస్తున్న మనాలి ఠాకూర్ సేవా యాత్ర రామగుండం ప్రజల్లో సానుకూల సందేశంగా మారింది.

### సేవే నైజం ఇదే సాక్ష్యం...

ఇటీవల పాలకుర్తి మండలం లో రమేష్ అనే డయాలసిస్ పేషెంట్ పూరి గుడిసెలో నివసిస్తూ, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడని తెలిసి రూ 50 వేలు తక్షణ ఆర్థిక సాయం, ఇందిరమ్మ ఇల్లు ప్రొసిడింగ్ ఇప్పించారు. అదేవిధంగా పాలకుర్తి మండలం లో బీటెక్ చదివిన ఓ నిరుపేద అమ్మాయికి ఉద్యోగం కూడా లేక ఇబ్బంది పడుతుండడంతో హైదరాబాదులోని ఓ ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం అవకాశం ఇప్పించారు. అలాగే గోదావరిఖని ఎల్బీనగర్ లో ఒకరికి మోకాళ్ళ చికిత్స అవసరముండగా, ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో సదరు రోగికి ఉచిత చికిత్స అందించారు. ఇలా చెప్పుకుంటూ పోతే మనాలీ ఠాకూర్ రామగుండం ప్రాంత ప్రజల సమస్యలను ఓ వ్యాలీ వలె పరిశీలించి,వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నారని ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు.





# దివ్యాంగులకు రాష్ట్ర ప్రభుత్వం అండ

## ఉన్నత చదువులు చదివేలా సౌకర్యాలు కల్పించి ప్రోత్సహిస్తాం

- ఐదు శాతం ఇందిరమ్మ ఇళ్ళను కేటాయిస్తాం
- ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్




**కరీంనగర్, డిసెంబర్ 3(నినాదం)**

దివ్యాంగులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని.. వారు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించేలా సహాయ సహకారాలు అందిస్తామని ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, దివ్యాంగులు, వయోవృద్ధుల శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం శాతవాహన యూనివర్సిటీ సమీపంలో ఉన్న ప్రభుత్వ బధిరుల ఆశ్రమ పాఠశాలలో మహిళలు, పిల్లలు, వికలాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం నిర్వహించారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డితో పాటు మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ అనితా రామచంద్రన్, వయోవృద్ధుల దివ్యాంగుల సంక్షేమ శాఖ డైరెక్టర్ శైలజతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. దివ్యాంగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.50 కోట్లు కేటాయించినట్లు పేర్కొన్నారు. దివ్యాంగులైన ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. బధిరుల ఆశ్రమ పాఠశాలల్లో వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఇంటర్ తరగతులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. రాష్ట్రంలోని బదిరుల ఆశ్రమ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తామని.. నిపుణులైన అధ్యాపకులను నియమించి సైన్ లాంగ్వేజ్ ద్వారా తరగతులు బోధిస్తామని వివరించారు. దివ్యాంగులు తమలోని దివ్య దృష్టిని వృధా చేయవద్దని.. ఆసక్తి ఉన్న రంగాల్లో రాణించాలని సూచించారు. అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు ఇందిరమ్మ ఇళ్ళ మంజూరులో ఐదు శాతం దివ్యాంగులకు కేటాయించేలా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేస్తామన్నారు. ఆర్టీసీ బస్సు పాసుల సమస్య కూడా మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు.దివ్యాంగులు ఉంటున్న పాఠశాలల్లో ఏవైనా సమస్యలు ఉంటే తమను సంప్రదించాలని ప్రిన్సిపల్ సెక్రెటరీ కి సూచించారు. వచ్చే ఏడాది (దివ్యాంగుల దినోత్సవం) కల్లా దివ్యాంగుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా దివ్య దృష్టి యూట్యూబ్ ఛానల్ ను ఆవిష్కరించారు.కలెక్టర్ పమేలా సత్పతి ఆధ్వర్యంలో దివ్యాంగులు పాడిన పాటను సీఎం ఆవిష్కరించినట్లు అతిథులు వివరించారు. వయో వృద్ధుల దివ్యాంగుల సంక్షేమ శాఖ డైరెక్టర్ శైలజ మాట్లాడుతూ,మన రాష్ట్రంలో దివ్యాంగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. దివ్యాంగులు ఆత్మస్థైర్యం పెంచుకోవాలని సూచించారు. దివ్యాంగుల సంక్షేమం కోసం కలెక్టర్ చేపడుతున్న చర్యలను అభినందించారు.

### బాలుడి కుటుంబానికి అండగా ఉంటాం

హైదరాబాదులో వీధి కుక్కల దాడిలో గాయపడ్డ బాలుడి కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని మంత్రి లక్ష్మణ్ కుమార్ హామీ ఇచ్చారు. అతని కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు, మా శాఖ ద్వారా మెరుగైన వైద్య సేవలు, అది చదువు బాధ్యతలు చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, మెప్మా పీడీ స్వరూప రాణి, అధికారులు, వికలాంగుల సంక్షేమ సంఘం ప్రతినిధులు, దివ్యాంగులు పాల్గొన్నారు.

# ఐటమ్ సాంగ్‌లతో పూజ అదుర్స్

## అల్లు అర్జున్ అట్లీ సినిమాలో ఛాన్స్?

తెలుగు సినీ పరిశ్రమలో ఒకప్పుడు టాప్ హీరోలందరి సరసన వరుసగా నటించి తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న పూజా హెగ్డే, గత కొన్నేళ్లుగా ఇబ్బందులు ఎదుర్కొంటుంది. ఆమె నటించిన కొన్ని పెద్ద సినిమాలు ఆశించిన స్థాయిలో ఆడకపోయినా స్టార్ ఇమేజ్ ఏమాత్రం తగ్గలేదు. గ్లామర్, డాన్స్, స్క్రీన్ ప్రెజెన్స్ లాంటి అంశాల్లో పూజాతో సరితూగే వారు లేరని చెప్పాలి. అల్లు అర్జున్, మహేశ్ బాబు, జూనియర్ ఎన్టీఆర్, ప్రభాస్, రామ్ చరణ్ వంటి అగ్రనటులతో నటించటం ఆమె కెరీర్‌కే ప్రత్యేక గుర్తింపునిచ్చింది వరుస ప్లాప్‌ల వల్ల లీడ్ రోల్స్ తగ్గినా, పూజా మాత్రం వెనక్కి తగ్గలేదు. హీరోయిన్‌గా కాకపోయినా, స్పెషల్ సాంగ్స్, స్పెషల్ రోల్స్ చేసుకుంటూ తన స్టార్ ప్రెజెన్స్‌ను కొనసాగించాలని నిర్ణయించుకుంది. 'కూలీ' సినిమాలో 'మౌనిక' సాంగ్ విజయంతో పూజా మరోసారి హాట్ టాపిక్‌గా మారింది. ఆమె డాన్స్, లుక్స్, గ్లామర్ ఆ పాటను దక్షిణాది వ్యాప్తంగా వైరల్ చేశాయి. ఈ సాంగ్ హిట్ తర్వాత పూజాకు స్పెషల్ సాంగ్ ఆఫర్లు వరుసగా వస్తున్నాయి. ఇండస్ట్రీ టాక్ ప్రకారం, అల్లు అర్జున్, అట్లీ కాంబినేషన్‌లో రూపొందుతున్న భారీ ప్రాజెక్ట్‌లోని ప్రత్యేక గీతం కోసం పూజా హెగ్డేను ఫైనల్ చేసినట్లు సమాచారం. ఈ సాంగ్ కోసం ఆమెకు రూ.5 కోట్లు పారితోషికం ఆఫర్ చేసినట్లు టాలీవుడ్ సర్కిల్స్‌లో గుసగుసలు వినిపిస్తున్నాయి.. ఒక ఐటెమ్ సాంగ్‌కి ఇది అరుదైన భారీ రేమ్యునరేషన్. ఇది పూజా మార్కెట్ ఇంకా బలంగానే ఉందని మరోసారి నిరూపిస్తోంది. సినిమా అవకాశాలు తగ్గినా, సోషల్ మీడియాలో మాత్రం పూజా హాట్ ఫేవరెట్.



# ప్రియాంక చోప్రాకు కల్కి 2లో ఆఫర్?

NINADAM CINEMA

ప్రపంచవ్యాప్తంగా స్టార్‌డమ్ సంపాదించిన గ్లోబల్ ఐకాన్ ప్రియాంక చోప్రాకు తెలుగు ప్రేక్షకులలోను ప్రత్యేక గుర్తింపు ఉంది. మోడల్‌గా కెరీర్ ప్రారంభించి, ఆ తర్వాత బాలీవుడ్ నుంచి హాలీవుడ్ వరకు తనదైన ముద్ర వేసుకున్న ఆమె మహేష్ బాబు ఎస్.ఎస్.రాజమౌళి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ చిత్రం వారణాసిలో మందాకిని అనే కీలక పాత్రలో కనిపించనున్నారు. మహేష్ బాబు కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమాకు కీరవాణి సంగీతం అందిస్తున్నారు. ఈవెంట్‌లో ప్రియాంక తన లుక్‌తో ఆకట్టుకుంది. అయితే ఒకవైపు వారణాసి చిత్రం చేస్తున్న ప్రియాంక చోప్రా ఇప్పుడు మరో తెలుగు సినిమాకి సైన్ చేసిందని అంటున్నారు. నాగ్ అశ్విన్ దర్శకత్వంలో తెరకెక్కనున్న కల్కి 2 కోసం ఆమెని సంప్రదించగా దానికి ప్రియాంక గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని అంటున్నారు. కల్కి తొలి పార్ట్‌లో నటించిన దీపికా పదుకొణెళి పలు కారణాల వలన తప్పుకోవడంతో ఆ స్థానంలో ప్రియాంకని తీసుకుంటున్నట్టు టాక్.సీక్వెల్‌లో కమల్ హాసన్ విలన్‌గా కనిపించి తన నటనతో ప్రేక్షకుల మైండ్ బ్లాక్ చేయనున్నాడు. సినిమాపై అంచనాలు భారీగానే ఉన్నాయి. మరి ప్రియాంక ఇందులో నటించనుందని వస్తున్న వార్తలలో నిజం ఎంత ఉందనేది తెలియాల్సి ఉంది. 2000లో మిస్ వరల్డ్‌గా కిరీటాన్ని గెలుచుకున్న ప్రియాంక, తర్వాత హిందీ చిత్రాల్లో వరుస విజయాలు సాధించారు. ఫ్యాషన్ చిత్రంతో జాతీయ ఉత్తమ నటి అవార్డును గెలుచుకుని దేశవ్యాప్తంగా ప్రశంసలు పొందారు. ఆ తర్వాత హాలీవుడ్‌లో క్వాంటికో, బేవాచ్, సిటాడెల్ వంటి ప్రాజెక్టులతో అంతర్జాతీయ స్థాయిలో స్టార్‌డమ్ సంపాదించారు. రామ్ చరణ్‌తో కలిసి ఆమె నటించిన జంజీర్ రీమేక్‌తో టాలీవుడ్ ప్రేక్షకులకు సుపరిచితురాలయ్యారు. ఆ చిత్రం తెలుగులో తుఫాన్‌గా విడుదలైంది.




# వర్కింగ్ అవర్స్‌తో సినిమా నడవదు

## తాజాగా నటులు రానా, దుల్కర్ సల్మాన్ వ్యాఖ్యలు



బాలీవుడ్ స్టార్ నటి దీపికా పదుకొణెళి ఇటీవల వర్కింగ్ అవర్స్‌పై చేసిన వ్యాఖ్యలు దేశ వ్యాప్తంగా చర్చకు దారి తీశాయి. రోజుకు ఎనిమిది గంటల పని చాలు..అతిగా వర్క్ చేయడం ఆరోగ్యానికి మంచిది కాదు అని ఆమె చెప్పిన మాటలు హాట్ టాపిక్ అయ్యాయి. ఈ వ్యాఖ్యల కారణంగా ఆమెను 'స్పిరిట్', 'కల్కి 2' ప్రాజెక్టుల నుంచి తప్పించేశారని వచ్చిన వార్తలు మరింత వివాదాన్ని రేకెత్తించాయి. అయితే ఈ వివాదంపై నటుడు దగ్గుబాటి రానా తాజాగా స్పందించారు. సినిమా ఇండస్ట్రీ సాధారణ ఉద్యోగం కాదు. నటన ఒక లైఫ్‌స్టైల్. ఎనిమిది గంటలు కూర్చొని అద్భుతమైన అవుట్‌పుట్ ఇచ్చే ఫీల్డ్ ఇది కాదని రానా వెల్లడించారు. ఇక్కడ 8 గంటల రూల్ ప్రాక్టికల్‌గా చాలా కష్టం అని స్పష్టం చేశారు. నటుడు దుల్కర్ సల్మాన్ కూడా ఈ విషయంపై తన అభిప్రాయం వ్యక్తం చేశారు.

# కార్తీ...తెలుగులో అన్నగారు వస్తారు



స్టార్ నటుడు కార్తీ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం వా వాతియార్. తెలుగులో ఈ చిత్రం అన్నగారు వస్తారు అనే పేరుతో విడుదల కాబోతుంది. నలన్ కుమారస్వామి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో కృతి శెట్టి కథానాయికగా నటిస్తుండగా.. సత్యరాజ్, రాజ్‌కిరణ్, జిఎం సుందర్ తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. స్టూడియో గ్రీన్ పతాకంపై కెఇ జ్ఞానవేల్ రాజా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రం నుంచి తాజాగా విడుదల తేదీని ప్రకటించింది చిత్రబృందం. ఈ సినిమాను డిసెంబర్ 12న తమిళంతో పాటు తెలుగులో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సినిమాలో కార్తీ పోలీస్ పాత్రలో నటించబోతున్నట్లు తెలుస్తుంది. మరోవైపు కార్తీ సర్దార్ 2ని కూడా విడుదలకు సిద్ధం చేస్తున్నాడు.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787